# పల్లె వెలుగు

తెలుగు
జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499
GST No:-37ACDFM5465G1Z1





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 277 | గురువారం 02-10-2025 | పేజీలు : 12 | వెల-3




## వైద్యంలో వెయ్యి కోట్లు ఆదా!

ప్రజలకు రూ.716 కోట్ల లబ్ధి: సత్యకుమార్
ప్రభుత్వ కొనుగోళ్ల ఖర్చు 250 కోట్లు తగ్గుదల
2024-25లో 11,250 కోట్ల విలువైన మందులు కొన్న జనం
అందులో రూ.1,350 కోట్లు పన్నుల భారం
ఇప్పుడు 703 కోట్లకు తగ్గుతుందని అంచనా

## మిథున్ రెడ్డి కపట నాటకాలు ఇక సాగవు:



జైలు నుండి విడుదలయ్యాక నిస్సిగ్గుగా మాట్లాడుతున్నాడని విమర్శ
ప్రజల జీవితాలను మద్యం కుంభకోణం దెబ్బతీసిందని మండిపాటు
30 వేల మహిళల తాళిబొట్లు తెగిపోవడం విషాదకరమని వ్యాఖ్య

## జిల్లాకు భారీ వర్ష సూచన







# రాష్ట్ర రాబడి పైపైకి!

కేంద్రం, రాష్ట్రంలో పెరిగిన పన్ను వసూళ్లు
దేశంలో గత ఏడాదికంటే 9.1 శాతం అధికం
రాష్ట్రంలో 4 శాతం మేరకు పెరిగిన ఆదాయం
శ్లాబులు మారితే ఆదాయం తగ్గుతుందన్న మార్కెట్ నిపుణుల వాదన బుట్టదాఖలు

వస్తు, సేవల పన్ను(జీఎస్టీ-2.0) శ్లాబుల మార్పుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదాయం తగ్గుతుందన్న వాదన బుట్టదాఖలైంది. నిత్యావసరాలు సహా.. ఇతర వస్తుల పన్నులు తగ్గడంతో వాటి విక్రయాలు పెరిగాయి. దీంతో సెప్టెంబరు నెల ద్వితీయార్ధంలో దేశవ్యాప్తంగా పన్నుల వసూళ్లు జోరందుకున్నాయి. అయితే, కొన్ని కొన్ని రాష్ట్రాల్లో మాత్రం తగ్గుదల నమోదైంది. గత ఏడాది(2024) సెప్టెంబరులో దేశవ్యాప్తంగా జీఎస్టీ వసూళ్లు రూ.1.73 లక్షల కోట్లుగా నమోదుకాగా.. ఈ ఏడాది అదే నెలలో రూ.1.89 లక్షల కోట్లు వసూలయ్యాయి. అంటే 9.1 శాతం మేర పెరుగుదల కనిపించింది. అదేసమయంలో ఈ ఏడాది ఆగస్టులో వసూలైన రూ.1.86 లక్షల కోట్ల పన్నులతో పోల్చితే సెప్టెంబరు వసూళ్లు 1.5౹ అధికంగా ఉన్నాయి. దేశంలో జీఎస్టీ-2.0 సంస్కరణలు గత నెల 22 నుంచి అమలులోకి వచ్చాయి. ఫలితంగా 375 నిత్యావసర వస్తువులు సహా వస్తు సేవలు, ఆటోమొబైల్స్, గ ృహోపకరణాల వస్తువుల ధరలు దిగి వచ్చాయి. ఫలితంగా వాటికి డిమాండ్ పెరిగి విక్రయాలు పుంజుకున్నాయని మార్కెట్ నిపుణులు తెలిపారు.

**నికర జీఎస్టీ కూడా..** గత నెలలో స్థూల జాతీయాదాయం 6.8 శాతం మేరకు పెరిగి రూ.1.36 లక్షల కోట్లకు చేరింది. మరోవైపు దిగుమతుల ద్వారా పన్ను రాబడి కూడా 15.6౹ వ ృద్ధి చెంది.. రూ.52,492 కోట్లుగా నమోదైంది. ఇక, జీఎస్టీ రిఫండ్లు కూడా 40.1౹ మేరకు పెరిగి రూ.28,657 కోట్లుగా నమోదయ్యాయి. నికరంగా జీఎస్టీ వసూలు రూ.1.60 లక్షల కోట్లకు చేరుకుంది.




## పొగాకు ధరలు పతనం



వేలాన్ని పరిశీలిస్తున్న బోర్డు ఈడీ విశ్వశ్రీ
వారంలో కిలోకు రూ.15నుంచి 20తగ్గిన గరిష్ ధరలు
కొండపిలో రైతుల నిరసన.. ఆగిసాగిన వేలం
ఒంగోలు-2లో వేలాన్ని పరిశీలించి ఈడీ విశ్వశ్రీ
పలు సమస్యలను వివరించిన రైతుప్రతినిధులు
కంపెనీల ప్రతినిధులతో బోర్డు అధికారుల భేటీ



## కనకదుర్గమ్మ తల్లి ఆశీస్సులు అందరికీ ఉండాలి

### రాష్ట్ర ప్రజలకు సీఎం, డిప్యూటీ సీఎం విజయదశమి శుభాకాంక్షలు

'సకల చరాచర జీవరాశులను సంరక్షించే శక్తి స్వరూపిణి అయిన శ్రీ కనక దుర్గమ్మ తల్లి ఆశీస్సులు అందరికీ ఉండాలని మనసూర్తిగా కోరుకుంటున్నా' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. బుధవారం ఆయన ఎక్స్ వేదికగా తెలుగు ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. 'రాక్షస సంహారంతో లోకానికి శాంతి సౌభాగ్యాలు తెచ్చిన ఆ తల్లి చల్లని చూపు రాష్ట్రంపై ఇదే విధంగా కొనసాగాలి. సంక్షేమం, అభివ ృద్ధితో ఈ మహాయజ్ఞాన్ని కొనసాగించే నైతిక బలాన్ని అందివ్వాలి. ఈ దసరా పండుగ ఇంటింటా వెలుగులు నింపాలి' అని సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు. కాగా, తెలుగు ప్రజలకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దసరా శుభాకాంక్షలు తెలిపారు. కనకదుర్గమ్మ తల్లి ఆశీస్సులు అందరికీ ఉండాలని ఆకాంక్షించారు.



# పెన్షన్లలో ఏపీ టాప్

ప్రతి వంద మందిలో 13 మందికి పింఛన్లు: ముఖ్యమంత్రి
లబ్ధిదారుల్లో 59% మంది మహిళలే
సూపర్ సిక్స్.. సూపర్ హిట్ చేశాం
ఆడబిడ్డలు కష్టపడకూడదనే దీపం 1, 2
45 రోజుల్లోనే బస్సుల్లో 10 కోట్ల మంది మహిళల ఉచిత ప్రయాణం
4న 'ఆటో డ్రైవర్ల సేవలో' నిధులు విడుదల
తల్లికి వందనం పథకం కాదు.. పిల్లలపై ప్రభుత్వం పెడుతున్న పెట్టుబడి
15 నెలల్లో 4.7 లక్షల మందికి ఉద్యోగాలు
10 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయ్
వీటితో 9 లక్షల ఉద్యోగాలు వస్తాయ్
2 వేల కోట్లతో ఉత్తరాంధ్ర ప్రాజెక్టులు పూర్తి
ఇకపై ఆకస్మిక తనిఖీలు చేస్తాం
దత్తి సభలో సీఎం చంద్రబాబు ప్రకటన

సామాజిక పెన్షన్ల పంపిణీలో మన రాష్ట్రమే అగ్రస్థానంలో ఉందని సీఎం చంద్రబాబు చెప్పారు. దేశంలో మరే ప్రభుత్వమూ ఈ స్థాయిలో పింఛన్లు ఇవ్వడం లేదన్నారు. ప్రతి 100 మందిలో 13 మందికి పింఛన్లు అందిస్తున్నట్లు తెలిపారు. లబ్ధిదారుల్లో 59 శాతం మంది మహిళలేనని చెప్పారు. సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేసిన ఘనత టీడీపీ కూటమి ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. విజయనగరం జిల్లా గజపతినగరం నియోజకవర్గం దత్తి గ్రామంలో బుధవారం సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. లబ్ధిదారులకు పింఛన్లు అందించిన తర్వాత ప్రజావేదికలో మాట్లాడారు. అతిపెద్ద రాష్ట్రం ఉత్తరప్రదేశ్‌లో రూ.500 మాత్రమే అందిస్తున్నారన్నారు. మానవత్వంతో ఆలోచించి పింఛన్ మొత్తాన్ని రూ.4 వేలకు పెంచి

# ఎన్నికల కాలం!

నవంబరు 11 వరకు పరిషత్,పంచాయితీ ఎన్నికలు
డిసెంబరులో మునిసిపల్.. ఆ వెంటనే జీహెచ్ఎంసీ ఎన్నికలు
నవంబరులో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక !
బీసీ రిజర్వేషన్లపై 8న కోర్టు విచారణపైనే ఉత్కంఠ
50 శాతం మించొద్దని కోర్టు చెబితే.. కాంగ్రెస్ పార్టీ పరంగా ఇచ్చే యోచన
సంక్రాంతి తర్వాతే 'విస్తరణ'..
నామినేటెడ్ పదవుల భర్తీ
క్షేత్ర స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పదవుల పండుగ



# పెన్షన్లలో ఏపీ టాప్

అందిస్తున్నామని తెలిపారు. ప్రతినెలా ఒక గ్రామానికి వచ్చి నేరుగా పర్యవేక్షిస్తున్నానని, ఇందులో భాగంగా ఈ రోజు మీ గ్రామానికి వచ్చానని సీఎం చెప్పడంతో గ్రామస్థులు హర్షధ్వానాలు వ్యక్తం చేశారు. ఒక్క పింఛన్ పెంపుతోనే సరిపెట్టలేదని.. సూపర్ సిక్స్ హామీలను అమలుచేసి సూపర్ హిట్ చేశామన్నారు. 'ఆడబిడ్డలు కష్టపడకూడదన్న కోణంలో ఆలోచించి నాడు దీపం పథకం ద్వారా గ్యాస్ సిలిండర్లు ఇచ్చాం. ఇప్పుడు దీపం-2 కింద ఏటా మూడు సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నాం. స్త్రీశక్తి పథకం ద్వారా ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ పథకం కల్పిస్తున్నాం. రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ప్రయాణించేలా సాహసోపేత నిర?యం తీసుకున్నాం. పథకం ప్రారంభించిన 45 రోజుల్లోనే రాష్ట్ర వ్యాప్తంగా 10 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని వినియోగించుకున్నారు' అని వివరించారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలని నాడు డ్వాక్రా సంఘాలను తీసుకొచ్చామని.. వాటికి మరింత చేయూతనందించేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ఈనెల 4న 'ఆటో డ్రైవర్ల సేవలో' పథకం కింద ఒక్కొక్కరికి రూ.15 వేలు జమ చేస్తామన్నారు. విజయనగరం జిల్లా పేదరికంలో ఉందని.. దాన్ని మార్చే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని చెప్పారు. వ్యవసాయం ప్రధాన ఆధారం కావడంతో ఆ రంగంలో మౌలిక వసతుల కల్పన, సాగునీటిపై ద ృష్టిపెడతామన్నారు. అన్నదాత సుఖీభవ కింద రైతులకు రూ.20 వేలు అందిస్తున్న విషయాన్ని ప్రస్తావించారు. ఏడాదిలోనే మెగా డీఎస్సీని పూర్తిచేసి 16,347 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసిన విషయాన్ని కూడా గుర్తుచేశారు. యువతకు అండగా ఉండి ఉద్యోగాలు కల్పించే బాధ్యత తనదేనన్నారు. అధికారంలోకి వచ్చిన ఈ 15 నెలల కాలంలో 4,71,574 మందికి ఉద్యోగాలు వచ్చాయని చెప్పారు. రాష్ట్రానికి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయని.. 9 లక్షల ఉద్యోగాలు వస్తాయని ప్రకటించారు. సీఎం ఇంకా ఏం చెప్పారంటే..

**ప్రతి కుటుంబానికి 25 లక్షల ఆరోగ్య బీమా** ప్రజల అరోగ్య సంరక్షణ బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ప్రస్తుతం 2.50 లక్షల ఆరోగ్య బీమా అందజేస్తున్నాం. రానున్న రోజుల్లో కుటుంబానికి రూ.25 లక్షల బీమా ఇస్తాం. 2029నాటికి అందరికీ ఇళ్లు కట్టించి అందజేస్తాం. గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్ల చొప్పున ఇళ్ల స్థలాలిస్తాం. జీఎసటీ వల్ల రాష్ట్రానికి రూ.8 వేల కోట్ల ఆదాయం తగ్గింది. అయినా భయపడలేదు.

**చివరి ఊపిరి ఉన్నంతవరకు పేదల కోసమే** నా చివరి ఊపిరి ఉన్నంత వరకు పేదల కోసమే పనిచేసి సంక్షేమ పథకాలు అమలు చేస్తా. కష్టంలేని సుపరి పాలన అందించడమే నా లక్ష్యం. మని, ఒక్క రూపాయి లంచం లేకుండా ప్రజలకు సుపరి పాలన అందించేందుకు బాధ్యత తీసుకున్నాం. వాట్సాప్ ద్వారా పౌర సేవలు అందిస్తున్నాం. ఎక్కడ ఏది జరిగినా ఫోన్‌లో సమాచారం తెలుసుకుంటున్నాం. ప్రతి ఇంటి నుంచీ ఒక పారిశ్రామికవేత్త తయారుకావాలి.

**ప్రజలకు సేవలు ప్రభుత్వ ఉద్యోగుల బాధ్యత** ప్రభుత్వ యంత్రాంగం తప్పు చేస్తే ప్రజల ముందు నిలబెడతాం. యంత్రాంగం పనితీరుపై రానున్న రోజుల్లో ఆకస్మిక తనిఖీలు చేపడతాం. గతంలో అధికారులు తప్పుచేస్తే చర్యలు తీసుకునేవాళ్లం. ఇక నుంచి అలా ఉండదు. ప్రజలకు సేవలు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వ ఉద్యోగులపై ఉంది. వారు బాగా పని చేయకపోతే గతంలో తిట్టేవాడినని, ఇప్పుడు ప్రజల ముందు నిలబెడతున్నాం. హార్డ్‌వర్క్ కాదు.. స్మార్ట్‌గా వర్క్ చేయాలి. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటలవరకు పనిచే స్తే ప్రజలకు చక్కటి సేవలు అందుతాయి.

**భోగాపురం ఎప్పుడో పూర్తికావాలి..** వెనుక బడిన ఉత్తరాంధ్ర జిల్లాల్లో రానున్న రెండేళ్లలో రూ.2 వేల కోట్లతో ప్రాజెక్టులు పూర్తిచేస్తాం. విజయనగ రం జిల్లాలోని తోటపల్లి, తారక రామతీర్థసాగర్, గజపతినగరం బ్రాంచ్ కెనాల్ వంటి ప్రాజెక్టులు పూర్తి చేస్తాం. నదులు అనుసంధాన ప్రక్రియ కూడా చేపడతాం. విశాఖకు టీసీఎస్, కాగ్నిజెంట్, గూగుల్, యాక్సెంచర్ వంటి కంపెనీలు వస్తున్నాయి. లక్షలాది మందికి ఉద్యోగావకాశాలు కల్పిస్తాయి. ఉత్తరాంధ్రకు న్యాయం జరగాలన్న ఉద్దేశంతో భోగాపురం అంతర్జాతీయ ఎయిర్‌పోర్టు చేపట్టాం. ఎప్పుడో పూర్తికావల్సిన ఈ ప్రాజెక్టును గత పాలకులు నిర్లక్ష్యం చేశారు. కూటమి అదికారం లోకి వచ్చిన తక్షణమే పనులు వేగవంతం చేశాం. వచ్చే ఏడాది ఆగస్టులో ఈ విమానాశ్రయాన్ని ప్రారంభిస్తాం. దీనివల్ల ఈ ప్రాంతం పారిశ్రామికంగా ఎంతో అభివ ృద్ధి చెందుతుంది.

**పీ-4 ద్వారా లక్ష మంది మార్గదర్శకులు** సమాజంలో అట్టడుగులో ఉన్నవారిని ఆదుకోవాలి. ఆర్థిక అసమానతలు తగ్గించి మెరుగైన జీవన ప్రమాణాలు అందించడానికి పీ-4 కార్యక్రమాన్ని అమలు చేస్తున్నాం. రాష్ట్రంలో లక్ష మంది మార్గదర్శకులు పది లక్షల మంది బంగారు కుటుంబాలను వ ృద్ధిలోకి తీసుకురానున్నారు (దత్తి గ్రామంలోని రెండు బంగారు కుటుంబాలను దత్తత తీసుకున్న వారిని ముఖ్యమంత్రి అభినందించారు). రాష్ట్రంలో శాంతి భద్రతల సమస్యలు స ృష్టించే ప్రయత్నం చేస్తే ఖబడ్దార్. ఆడబిడ్డలకు స్వేఛ?, రక్షణ కల్పించే దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

**ఇప్పుడు స్వాతంత్ర్యం వచ్చింది**

గత ప్రభుత్వంలో రహదారులకు ఇరువైపులా ఉన్న పచ్చనిచెట్లను నరికి పరదాలు కట్టుకుని పర్యటించేవారు. ఇప్పుడా విధానానికి స్వస్తి పలకడంతో ప్రజలకు స్వాతంత్ర్యం వచ్చింది. నాకు కక్షగట్టడం తెలియదు.

**కిడ్నీ రోగి ఇంటికి సీఎం** ముఖ్యమంత్రి చంద్రబాబు దత్తి గ్రామంలో కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న పొట్నూరు అప్పలరాజు ఇంటికి వెళ్లి స్వయంగా పింఛన్ అందజేశారు. ఆయన తల్లికి వ ృద్ధాప్య పింఛను ఇచ్చారు. వారితో కాసేపు కూర్చుని ముచ్చటించారు. గతంలో అప్పలరాజుకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ.1.65 లక్షలు వచ్చిందని, ఆయన తల్లి కిడ్నీ దానం చేసిందని కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రస్తుతం ప్రతి నెలా ఆయనకు రూ.10 వేలు, ఆయన తల్లికి రూ.6 వేల పింఛన్ అందుతోంది. కార్యక్రమంలో మంత్రులు వంగలపూడి అనిత, కొండపల్లి శ్రీనివాస్, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, సెర్ప్ సీఈవో కరుణ్, జిల్లా కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర రాబడి పైపైకి!

గత ఏడాది సెప్టెంబరుతో పోల్చితే ఇది 5% అధికమని మార్కెట్ వర్గాలు తెలిపాయి. తాజా పరిణామాలపై డెలాయిట్ పార్టనర్ ఎం.ఎస్. మణి స్పందిస్తూ.. జీఎస్టీ శ్లాబుల్లో మార్పుల కారణంగా ఆర్థిక కార్యకలాపాలు మందగించలేదనడానికి ఈ వసూళ్లు నిదర్శనమని తెలిపారు. సెప్టెంబరు వసూళ్లతో ఈ ఏడాది ఇప్పటివరకు సగటు పన్నుల రాబడి రూ.2 లక్షల కోట్లకు చేరువలో ఉన్నట్టు చెప్పారు.

**ఏపీలో ఇలా పెరిగింది!**రాష్ట్రాల వారీగా చూస్తే.. ఏపీలో జీఎస్టీ వసూళ్లు గత ఏడాది సెప్టెంబరుతో పోలిస్తే 4 శాతం మేరకు పెరిగాయి. గత ఏడాది సెప్టెంబరులో రూ.3,506 కోట్ల జీఎస్టీ వసూలు కాగా, ప్రస్తుతం రూ.3,653 కోట్లకు చేరింది. తెలంగాణలో మాత్రం జీఎస్టీ వసూళ్లు 5 శాతం తగ్గాయి. గత ఏడాది సెప్టెంబరులో తెలంగాణలో రూ.5,267 కోట్లు వసూలు కాగా, ఈ ఏడాది రూ.4,998 కోట్లు మాత్రమే వచ్చాయి.

# ఎన్నికల కాలం!

రాష్ట్రంలో ఈనెల 9వ తేదీ నుంచి నాలుగు నెలల పాటు ఎన్నికల సీజనే. నవంబరు 11 వరకు పరిషత్, పంచాయతీ ఎన్నికలు.. అవి ముగియగానే మునిసిపల్ ఎన్నికలు, అదే ఊపులో జీహెచ్‌ఎంసీ ఎన్నికలనూ వెంట వెంటనే నిర్వహించేందుకు సర్కారు కసరత్తు చేస్తోంది. స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లపై 8న హైకోర్టు ఎలాంటి తీర్పు ఇచ్చినా ఎన్నికలపై ముందుకే వెళ్లాలని సర్కారు భావిస్తోంది. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవోపై హైకోర్టు 8న విచారణ చేపట్టనున్న నేపథ్యంలో కోర్టు స్పందన ఎలా ఉంటుందన్న ఉత్కంఠ నెలకొంది. రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదని హైకోర్టు స్పష్టం చేస్తే గనక.. కాంగ్రెస్ పార్టీ పరంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని ప్రకటించి షెడ్యూల్ ప్రకారం ఎన్నికలకు వెళ్లాలన్న ఆలోచనలో ప్రభుత్వ పెద్దలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే సీఎం రేవంత్‌రెడ్డి మంగళవారం జూమ్ ద్వారా టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, మంత్రులతో నిర్వహించిన సమావేశంలో ఈ నెల 5 వరకు జెట్పీటీసీ సీట్లకు ఆశావహుల జాబితాలు పంపాలని సూచించినట్లు చెబుతున్నారు.

**వరుస ఎన్నికలు** రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఈనెల 9న నోటిఫికేషన్ విడుదల మొదలుకుని, నవంబరు 11 వరకూ పరిషత్, పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో 80శాతానికి పైగా జెడ్పీ స్థానాలను వశం చేసుకునేందుకు అధికార కాంగ్రెస్ ఎన్నికల వ్యూహాన్ని సిద్ధం చేసింది. పరిషత్, పంచాయితీ ఎన్నికలు ప్రక్రియ పూర్తి కాగానే మునిసిపల్ ఎన్నికలను నిర్వహించేందుకు సర్కారు సమాయత్తమవుతోంది. పరిషత్ ఎన్నికలు పూర్తి కాగానే మునిసిపాలిటీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైతే.. డిసెంబరు నెల మొత్తం మునిసిపల్ ఎన్నికల ప్రక్రియే కొనసాగుతుంది. జీహెచ్‌ఎంసీ పాలక మండలి పదవీకాలం వచ్చే ఏడాది ఫిబ్రవరితో పూర్తి కానుంది. పరిషత్, పంచాయతీ.. మునిసిపల్ ఎన్నికల వేడిలోనే జీహెచ్‌ఎంసీ ఎన్నికలనూ నిర్వహించాలన్న యోచనలో ప్రభుత్వం ఉంది. జనవరి – ఫిబ్రవరి నెలల్లో జీహెచ్‌ఎంసీ ఎన్నికలు నిర్వహించేందుకు అవకాశం ఉంది. ఈ నెల చివర్లోగానీ.. నవంబరు మొదట్లో గానీ జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక జరిగే అవకాశం ఉంది.

**సంక్రాంతి తర్వాతే.. మంత్రివర్గ విస్తరణ** వచ్చే నాలుగు నెలల పాటు వరుసగా ఎన్నికల నేపథ్యంలో.. రాష్ట్రంలో అప్పటిదాకా ఎన్నికల కోడ్ కొనసాగనుంది. దీంతో సంక్రాంతి తర్వాతే మంత్రివర్గ విస్తరణ, నామినేటెడ్ పదవుల భర్తీ ఉంటుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. స్థానిక ఎన్నికల్లో మంత్రులు, ఎమ్మెల్యేల పనితీరును పరిగణనలోకి తీసుకుని మంత్రివర్గ పునర్ వ్యవస్థీకరణను చేపట్టేందుకు అవకాశం ఉందని చెబుతున్నారు. నామినేటెడ్ పదవుల భర్తీలోనూ ఆయా నాయకులు స్థానిక ఎన్నికల్లో కనపరిచిన పనితీరును పరిగణనలోకి తీసుకోనున్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కాగా స్థానిక ఎన్నికల ప్రక్రియ పూర్తయితే వార్డు మెంబర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, జెడ్పీ చైర్మన్‌లు.. మునిసిపల్.. కార్పొరేషన్ చైర్మన్లు ఇలా వేల సంఖ్యలో నేతలు పదవులు పొందనున్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. స్థానిక ఎన్నికల్లో పదవులు దక్కని ముఖ్యనాయకులను వడపోసి కార్పొరేషన్ పదవులు కట్ట బెట్టడం రాష్ట్ర నాయకత్వానికీ తేలికవుతుందని చెబుతున్నారు. క్షేత్రస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు వందలాది నామినేటెడ్ పోస్టుల భర్తీకీ లైన్ క్లియర్ అవుతుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

# వైద్యంలో వెయ్యి కోట్లు ఆదా!

జీఎసటీ పన్నుల తగ్గింపుతో రాష్ట్ర ఆరోగ్య రంగంలో సుమారు రూ.1,000 కోట్లు ఆదా అవుతాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది. ప్రాణాధార మందులపై పన్ను తగ్గించడంతో ప్రజలు నేరుగా కొనుగోలు చేసే మందులు, సర్జికల్స్‌పైన రూ.716 కోట్లు.. ప్రభుత్వం జరిపే కొనుగోళ్లలో రూ.250 కోట్ల వరకూ వ్యయం తగ్గుతుందని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ వెల్లడించారు. 2024-25లో జరిగిన కొనుగోళ్ల ఆధారంగా ఇకపై సుమారు రూ.1,000 కోట్లు వరకు ప్రజారోగ్యంపై భారం తగ్గుతుందని అంచనా వేస్తున్నట్లు బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మందులపై గత నెల 21వ తేదీ వరకూ 12%, 5% చొప్పున జీఎసటీ ఉండేది 99 శాతం ఔషధాలు 12 శాతం కేటగిరీలోనే ఉండేవి. ఇప్పుడు దీనిని కేంద్రం ఐదు శాతానికి తగ్గించింది. 'అంటే 7 శాతం వరకూ పన్ను తగ్గింది. క్యాన్సర్ సహా అరుదైన కేటగిరీలో ఉన్న 33 రకాల మందులపై 12 శాతం వరకు ఉన్న పన్నును కేంద్రం పూర్తిగా తొలగించింది. దీనివల్ల ప్రజారోగ్యానికి భారీ ఊరట లభించింది' అని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో సుమారు 35 వేల వరకు మందుల దుకాణాలు, 5 వేలు వరకు టోకు వర్తక సంస్థలు ఉన్నాయి. వీటి ద్వారా 2024-25లో రూ.11,250 కోట్ల విలువైన మందులు, సర్జికల్స్ విక్రయాలు జరిగాయి. జనంపై రూ.1,350 కోట్ల వరకు పన్నుల భారం పడినట్లు రాష్ట్ర ఔషధ నియంత్రణ పరిపాలనా విభాగం తెలిపింది. ఇప్పుడు జీఎసటీ తగ్గింపుతో రూ.703 కోట్ల వరకు భారం తగ్గనుంది. ఇవి కాకుండా క్యాన్సర్, ఇతర అరుదైన మందుల కొనుగోళ్లు రాష్ట్రంలో రూ.112 కోట్ల వరకు ఉంటుందని అంచనా. వీటిపై 12 శాతం పన్ను పూర్తిగా తొలగించినందున సుమారు రూ.13 కోట్ల వరకు బాధితులకు ఉపశమనం లభిస్తుందని అంచనా వేశారు. సదరు సంస్థలు ఖరారు చేసే ఎంఆర్‌పీ ధరల్లోనే జీఎసటీ ఇమిడి ఉందని మంత్రి చెప్పారు. ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు ద్వారా 2024-25లో రూ.4,077 కోట్ల విలువైన ప్రీ-ఆథరైజేషన్లు ఇచ్చామన్నారు. ఇప్పుడు ఇందులో రూ.2,308.56 కోట్ల వరకూ ఆదా అవుతుందని తెలిపారు. మందులు, సర్జికల్ కొనుగోళ్లలో రూ.40 కోట్ల వరకు మిగులుతుందని చెప్పారు. 'ఏపీఎంఎసఐడీసీ ద్వారా 2024-25లో రూ.679 కోట్లతో మందులు, సర్జికల్ ఐటమ్స్, ఇంప్లాంట్స్, డయాగ్నస్టిక్ కిట్లు, మొదలైన పరికరాలు కొనుగోలు చేశాం. ఇందులో రూ.71 కోట్లు జీఎసటీ కింద చెల్లించాం. జీఎసటీ 2.0 కారణంగా ఈ రూ.71 కోట్లలో రూ.40 కోట్లు ఇకపై చెల్లించాల్సిన అవసరం ఉండదు. ఇలా పరిశీలిస్తే 2.0 సంస్కరణలతో ఏటా సగటున రూ.250 కోట్ల వరకూ ఆదా అవుతుందని అంచనా వేస్తున్నాం' అని వివరించారు.

**రూ.33 కోట్లతో డీ-ఎడిక్షన్ సెంటర్ల బలోపేతం..**

రాష్ట్రంలో డీ-ఎడిక్షన్ సెంటర్ల బలోపేతానికి రూ.33 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలో జిల్లా, బోధనాస్పత్రుల్లో 21 కేంద్రాల్లో వైద్య పరికరాల, మందులు, మౌలిక సదుపాయాల కల్పన, సాంకేతిక వ్యవస్థ మెరుగుపరచడం, సిబ్బందికి ప్రోత్సాహకాలు, అవగాహన కార్యక్రమాలు కల్పిస్తామన్నారు. ఆరోగ్య శాఖ నుంచి ఎక్సైజ్ శాఖకు ప్రతిపాదనలు పంపించామని, 21 కేంద్రాల ద్వారా వ్యసనాల బారినపడిన వారిని వాటి నుంచి బయటకుతెచ్చి సన్మార్గంలో నడిచే విధంగా కూటమి ప్రభుత్వం క ృషి చేస్తుందని చెప్పారు.

# మిథున్ రెడ్డి కపట నాటకాలు ఇక సాగవు:

మద్యం కుంభకోణం కేసులో ప్రధాన నిందితుడు మిథున్ రెడ్డి జైలు నుండి విడుదలైన తర్వాత నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారని, ఇది విడ్డూరమని టీడీపీ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు లావు శ్రీక ృష?దేవరాయులు విమర్శించారు. ఆయన కపట నాటకాలు ఇక సాగవని అన్నారు. ఈ మేరకు ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రజల జీవితాలను దెబ్బతీసిన మద్యం కుంభకోణం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైందని, ఈ కుంభకోణంలో వేలాది కుటుంబాలు దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా 30 వేల మంది మహిళల తాళిబొట్లు తెగిపోవడం వంటి విషాదకర పరిణామాలు రాష్ట్ర చరిత్రలో మిగిలిపోయాయని అన్నారు. జగన్ ప్రభుత్వం కాలంలో జరిగిన రూ.3,500 కోట్ల మద్యం కుంభకోణం గురించి యావత్ దేశం ఇప్పటికే తెలుసుకుందని, ఈ వ్యవహారంలో ప్రతి దశలోనూ మిథున్ రెడ్డి కీలక పాత్ర పోషించారని అనేక వర్గాలు స్పష్టం చేస్తున్నాయని అన్నారు. మద్యం పాలసీ రూపకల్పన నుండి సరఫరా ఆర్డర్లు మలచడం, కంపెనీల నుండి లంచాలు వసూలు చేయడం, వాటిని తాడేపల్లి కేంద్రానికి మళ్లించడం వంటి అంశాలన్నీ వెలుగులోకి వచ్చాయని గుర్తు చేశారు.ముఖ్యంగా కొన్ని సంస్థలకు మాత్రమే ప్రత్యేక ఆర్డర్లు ఇవ్వడం, బంగారం, నగదు రూపంలో లాభాలు పొందడం, హవాలా నెట్‌వర్క్ ద్వారా కోట్ల రూపాయల లావాదేవీలు జరగడం వంటివి మద్యం కుంభకోణం యొక్క తీవ్రతను చూపిస్తున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. ఈ వ్యవహారంలో అదాన్ డిస్టిలరీస్ వంటి సంస్థలతో సంబంధం కూడా ప్రశ్నలు రేకెత్తిస్తోందని అన్నారు. ప్రజల రక్తం, చెమటతో వచ్చిన సొమ్మును కుంభకోణాల ద్వారా దోచుకోవడమే కాకుండా, విషపూరిత మద్యం విక్రయించి బలహీనవర్గాలను దెబ్బతీసిన చరిత్ర మిథున్ రెడ్డిదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల నుండి సానుభూతి పొందేందుకు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు.

# జిల్లాకు భారీ వర్ష సూచన

### - యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

### - కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

జిల్లాలో రానున్న రెండు రోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ఈ మేరకు బుధవారం సాయంత్రం కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ జిల్లా అధికార యంత్రాంగంతో టెలీకానారేన్స్‌లో మాట్లాడారు. వంశధార, నాగావళి నదీ తీర పరివాహక ప్రాంతాల్లో వరద ముప్పు పొంచి ఉందని అన్నారు. ఈ నదుల్లోని నీటిమట్టాలు శుక్రవారం ప్రమాదకర స్థాయిని దాటే అవకాశం ఉందని, మూడో ప్రమాదకర స్థాయికి చేరితే శ్రీకాకుళం, గార, కొత్తూరు, పోలాకి, జలుమూరు, నరసన్నపేట మండలాల్లోని సుమారు 48 గ్రామాలు తీవ్రంగా ప్రభావితమవుతాయని అన్నారు. నాగావళి పరివాహక ప్రాంతాలైన ఆముదాలవలస, ఎచ్చెర్ల, బూర్జ మండలాల్లోని 11 గ్రామాలకు ముంపు హెచ్చరిక ఉండవచ్చని తెలిపారు. యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు, నదీతీర ప్రాంతాల్లోని ప్రజలను అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ముందస్తు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. మత్స్యకారులు వేటకు వెళ్లకుండా చూడాలని, రెవెన్యూ, ఇంజనీరింగ్ అధికారులు వారికి కేటాయించిన స్థానాల్లో పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. ప్రజలు అత్యవసర సమయంలో 08942-240557 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు. సహాయక బృందాలు విపత్తును ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని అన్నారు.



# పీహెచ్‌సీ వైద్యాధికారులకు న్యాయం చేయాలి

### ధర్నా చేస్తున్న పీహెచ్‌సీ వైద్యులు

### -డీఎంహెచ్‌వో కార్యాలయం వద్ద ధర్నా

పీహెచ్‌సీల్లో పనిచేస్తున్న వైద్యాధికారుల సమస్యలను పరిష్కరించి, వారికి న్యాయం చేయాలని ఆ అసోసియేషన్ జిల్లా నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్త సమ్మెలో భాగంగా వారు స్థానిక డీఎంహెచ్‌వో కార్యాలయం నుంచి ఏడురోడ్ల జంక్షన్ వరకు నల్ల బెలూన్లు చేతబూని, నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ.. గత 20 ఏళ్లకు పైగా పీహెచ్‌సీ వైద్యులు ఎటువంటి పదోన్నతులు లేకుండా పనిచేస్తున్నారని, ఇది అన్యాయమని పేర్కొన్నారు. నాలుగేళ్లు సర్వీసు దాటిన వారికి ప్రమోషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఇన్ సర్వీస్ పీజీ కోటాను 30 శాతానికి పెంచాలని, పక్కనున్న తెలంగాణ రాష్ట్రంలో కూడా 30 శాతం కోటా అమల్లో ఉందని తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో పనిచేస్తున్న వైద్యులకు 50శాతం మూలవేతనం భత్యంగా ఇవ్వాలని, అన్ని దీరకాలిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పీహెచ్‌సీ వైద్యులందరూ ఎమర్జెన్సీ విధులను కూడా బహిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు ప్రతిష', మౌని, సుధీర్, పావని, నవీన్, సుమ, శ్రీనాథ్, నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

**వైద్య సేవలకు ఆటంకం కలగకుండా చర్యలు:డీఎంహెచ్‌వో** పీహెచ్‌సీ వైద్యుల సమ్మె నేపథ్యంలో రోగులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసినట్లు జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి కె.అనిత తెలిపారు. బుధవారం తన కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. జిల్లాలోని 71 పీహెచ్‌సీలో పనిచేస్తున్న వైద్యులు సమ్మెలో ఉన్నారని, వారి స్థానంలో డీసీహెచ్ఎస్ నుంచి 33 మంది వైద్యులను, రిమ్స్ నుంచి 40 మందిని సేవలకు కేటాయించినట్లు తెలిపారు. వైద్యసేవలకు ఎటువంటి ఆటంకం కలగకుండా పూర్తిస్థాయిలో చర్యలు తీసుకున్నట్లు చెప్పారు.



# పొగాకు ధరలు పతనం

దక్షిణాది పొగాకు మార్కెట్ తిరోగమనంలో నడుస్తోంది. కొనుగోళ్లు చివరి దశకు చేరుకున్న వేళ ధరలు పెరగాల్సిందిపోయి దిగజారుతున్నాయి. వ్యాపారులు సిండికేట్‌గా మారి గరిష' ధరలను దిగ్గోస్తున్నారు. వారం రోజులుగా సగటున కిలోకు రూ.15నుంచి రూ.20 మేర ధరలు తగ్గించి వేశారు. నెల క్రితం వరకు దక్షిణాదిలో కిలో గరిష' ధర రూ.280 ఉండగా క్రమంగా తొలుత రూ.300, తర్వాత రూ.330.. అలా వారం క్రితం వరకూ రూ.346కు పెంచి వ్యాపారులు ఇచ్చారు. దీంతో రైతుల్లో కాస్తంత ఉత్సాహం కనిపించింది. అయితే వారంలోనే వారి ఆశలు అడియాశలయ్యాయి. ప్రస్తుతం మార్కెట్‌లో ధరలు పతనం దిశగా సాగుతున్నాయి. అత్యధిక శాతం మేలు రకం బేళ్లను కిలో రూ.320 నుంచి రూ.325 లోపే వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు. ఇంకా తగ్గుతాయన్న సంకేతాలను కూడా బయ్యర్లు ఇస్తున్నట్లు తెలుస్తోంది. ఈ పరిస్థితిపై రైతుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ విషయమై బుధవారం కొండపి వేలం కేంద్రంలో రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిరసనకు దిగారు.

**కొనుగోళ్లను పరిశీలించిన ఈడీ విశ్వశ్రీ** పొగాకు బోర్డు ఈడీ విశ్వశ్రీ బుధవారం ఒంగోలు-2 వేలం కేంద్రాన్ని సందర్శించారు. కొనుగోళ్లను పరిశీలించారు. అనంతరం రైతులతో కొంతసేపు సమావేశమయ్యారు. దిగజారుతున్న గరిష' ధరల విషయాన్ని రైతు ప్రతినిధులు ఆమె ద ృష్టికి తీసుకెళ్లారు. మరోవైపు పొగాకు కొనుగోలు చేస్తున్న వివిధ కంపెనీల బయ్యర్లతో స్థానిక ఆర్ఎం కార్యాలయంలో అధికారులు సమావేశం నిర్వహించారు. బోర్డు ఆక్షన్ మేనేజర్ రామాంజనేయులు, ఒంగోలు ఆర్ఎం రామారావు ఈ సమావేశాన్ని నిర్వహించి వేలం ప్రక్రియకు ఆటంకం కలగకుండా కొనుగోళ్లు చేయాలని సూచించారు.



# నంద్యాలలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.





**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల టౌన్ 19 వ వార్డు పొన్నాపురం కాలనీ నందు 19 వార్డ్ టిడిపి ఇంచార్జ్ షేక్ మహమ్మద్ రఫీ (మున్నా) ఆధ్వర్యంలో లబ్ధిదారులకు స్వయంగా ఇంటింటికి వెళ్లి రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అందజేశారు. ఈ సందరరేగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ పింఛన్ పంపిణీ చేసినప్పుడు లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం కనిపించిందని అన్నారు . 200 రూపాయలు ఉన్న పెన్షన్ వేయి రూపాయలు చేసిన ఘనత చంద్రబాబు గారికే దక్కిందని అన్నారు ... అదేవిధంగా 1000/- రూపాయలు ఉన్న పెన్షన్ 2000/- చేసిన ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారని అన్నారు గత ప్రభుత్వంలో 2000 ఉన్న పెన్షన్ ని 3000 పెంచుతూ ఐదు సంవత్సరాలు గడిపిన వైయస్ జగన్మోహన్ రెడ్డి మాట తప్పారని , ఏట 250/-రు పెంచుతూ ప్రజలను నమ్మకద్రోహం చేశారని చెప్పారు . టిడిపి అధికారం చేపట్టిన వెంటనే అధినేత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పిన మాట ప్రకారం 3000/- రు పెన్షన్ ని 4000 పెంచుతూ అదేవిధంగా మూడు నెలల ముందే ప్రతి నెల 1000 రూపాయలు చొప్పున మొత్తం కలిపి 7000 రూపాయలు అధికారం చేపట్టిన మొదటి నెలలోనే పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. అలా ప్రతినెల 1వ తేదీనే పింఛన్ ఇవ్వడం జరుగుతుందని అలాగే ఒకటవ తేదీ ఆదివారం వస్తే 31వ తేదీనే వారికి పింఛన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు . రాష్ట్రవ్యాప్తంగా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఈరోజు 1 అక్టోబర్ 2025 వ తేదీన నంద్యాల పోన్నాపురం కాలనీలో పింఛన్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు .అలాగే నంద్యాలలో అన్ని వార్డులలో , అన్ని గ్రామాలలో ఈ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు దగ్గరుండి లబ్ధిదారులకు పింఛన్ అందజేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు . అనంతరం పింఛన్ లబ్ధిదారులకు అల్పాహార విందును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ , టిడిపి రాష్ట్ర కార్యదర్శులు రామచంద్రరావు , జిల్లెల్ల శ్రీరాములు , నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు , దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ దూదేకుల దస్తగిరి , ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ విశ్వనాథరెడ్డి , మున్సిపల్ కమిషనర్ శేషన్న , వెంకట దాసు , మున్సిపల్ అధికారులు , సచివాలయ సిబ్బంది , పోన్నాపురం కాలనీ , పోన్నాపురం టిడిపి నాయకులు , టిడిపి నాయకులు , కార్యకర్తలు , అభిమానులు , ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గోవర్ధన్ నగర్ పంచముఖి ఆంజనేయస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** పాణ్యం శాసనసభ్యురాలు గౌరు చరిత రెడ్డి కల్లూరు అర్బన్ 32వ వార్డులోని గోవర్ధన్ నగర్ నందు కొలువైన పంచముఖి ఆంజనేయస్వామి ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, అలాగే పాణ్యం నియోజకవర్గం అన్ని రంగాలలోనూ అభివ ృద్ధి సాధించాలని స్వామివారిని మనసూర్తిగా కోరుకున్నట్లు తెలిపారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివ ృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ కమ్మరి పార్వతమ్మ , స్థానిక కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొని ఎమ్మెల్యే వెంట స్వామివారిని దర్శించుకున్నారు.



## కులగోడల్ని కూల్చివేద్దాం సమ సమాజాన్ని నిర్మిద్దాం



**వెలుగోడు నంద్యాల జిల్లా 01.10.2025** వెలుగోడు మండల కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే స్థాపించిన సత్యశోధక్ సమాజ్ 152 వ ఆవిరావే దినోత్సవం సందరరేగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు స్థానిక వెలుగోడు లోని జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది .ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బి ఆనంద్ మాట్లాడుతూ ప్రపంచంలో ఏ దేశంలో లేనటువంటి కుల వ్యవస్థ భారత దేశంలో ఉందని ఈ నిచ్చెన మెట్ల కుల వ్యవస్థ ఒక కులాన్ని మరొక కులం అవమానపరుస్తూ అంటరానితనాన్ని పెంచి పోషిస్తుంది అన్నారు. దీన్ని ఆసరా చేసుకొని పాలక పార్టీలు తమ స్వలంబ నా కోసం కులాల మధ్య మతాల మధ్య చిచ్చు పెడుతూ మరింత దాడులకు ఉసిగొలుపుతూ ప్రజల లౌకికత్వాన్ని భంగం కలిగిస్తుంది అన్నారు . ముఖ్యంగా దేశంలో ఆర్ఎస్ఎస్ బిజెపి తమ హిందుత్వ ఫాసిజాన్ని ముందుకు తీసుకువచ్చి ఒకే భాష .ఒకే తిండి .ఒకే సంస్కృతి పేరుతో మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ ముస్లింల పైన దళితుల పైన మరింత దాడులు చేయడానికి పూనుకుంటుందన్నారు. నాడు మహాత్మ జ్యోతిరావు పూలే సమాజంలో అస్ప ృశ్యత అంటరానితనం లకు వ్యతిరేకంగా కుల నిర్మూలన పోరాటాలు చేశాడు ఆయన పోరాట సూర్తితో కుల గోడల్ని కూల్చివేసి సమ సమాజాన్ని నిర్మించుట కొరకు కుల నిర్మూల పోరాటాలకు సమాజంలోని ప్రగతిశీల భావాలు గల మేధావులు .విద్యావంతులు. యువకులు, విద్యార్థులు బిజెపి ఆర్ఎస్ఎస్ మతోన్మాద చర్యలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత రైతు కూలి సంఘం నాయకులు బండి వెంకటేశ్వర్లు. ఎం తిరుపాలు . బి నాగరాజు. రమణ తదితరులు పాల్గొన్నారు

## అయ్యో.. అయ్యో.. అయ్యయ్యో..!

**రెండు గ్రామాల అంచున సోమశిల వెనుకజలాలు**

**విషపురుగులతో దినదిన గండం**

**20 సంవత్సరాల క్రితం గ్రామస్థులకు డి. ఫారాలు అందించిన అధికారులు**

**నేడు పాఠశాల నిర్మాణం పేరుతో కబ్జాకు పన్నాగం**

**అన్యాయం చేయొద్దని బ్యాక్ వాటర్ బాధితులు వేడుకోలు**



**ఒంటిమిట్ట అక్టోబర్ 1 పల్లెవెలుగు ప్రతినిధి:** అయ్యో పాపం.. గత 20 సంవత్సరాలుగా సోమశిల వెనుక జలాల అంచున.. ఓ పక్క గ్రామాలలో విషపురుగుల తాకిడి.. మరోపక్క దోమల బెడద.. మునకకు గురైన వున్న కాస్త పొలం.. దినదిన గండంతో భయం భయంగా ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని జీవనం సాగిస్తున్న ప్రజానీకం.. పల్లె ప్రజలు పడుతున్న పాట్లు కళ్లారా చూసి చలించిన అధికారగణం.. ఇప్పటికే పొలాలు మునిగిపోయాయని, గ్రామాలు కూడా ముంపునకు గురవుతాయని నాడు అంచనా వేసి, ముందస్తుగా వందకు పైగా రెండు గ్రామాల ప్రజలకు హడావిడిగా డి. ఫారాలు అందజేసి ఆపై ఆదమరచిన అధికారులు.. డి. ఫారాలు ముట్టాయన్న సంతోషమే గానీ నిర్మాణం చేపట్టడంలో జాప్యం.. ఒకటా రెండా 20 సంవత్సరాలు పైగా "ఎక్కడ వేసిన గొంగళి అక్కడే" అన్న చందంగా రూపు దాల్చని వైనం.. ఇంతకాలం ఉలుకూ పలుకూ లేకుండా స్తబ్దుగా ఉన్న అధికారులు 20 సంవత్సరాల క్రితం ముంపు వాసులకు ఇచ్చిన ఇళ్ల పట్టాల స్థలంలో అధికార పార్టీ నాయకుల ఒత్తిడితో అర్థం పర్థం లేని విధంగా పాఠశాల నిర్మాణం పేరుతో సర్వే చేయించుటకు అధికారులు ముందుకు రావడం చర్చనీయాంశంగా మారింది. ఒంటిమిట్ట మండలంలోని పెన్నపేరూరు, తప్పెటవారిపల్లె గ్రామ పొలాలు 20 సంవత్సరాల క్రితం సోమశిల వెనుక జలాలలో మునకకు గురయ్యాయి. నీట మునిగిన పొలాలకు గాను ప్రభుత్వం ముంపు పరిహారం కూడా అందజేసింది. వర్షాకాలం వచ్చిందన్నా ఎగువ ప్రాంతాలలో అధికంగా వర్షాలు పడ్డా పెన్నా నది నీటితో పోటెత్తుతుంది. నీరు ఎక్కువగా రావడంతో సోమశిల వెనుక జలాలు ఏడాదిలో కొన్ని నెలలపాటు పెన్నపేరూరు, తప్పెటవారిపల్లి గ్రామ పొలాలు నీట మునిగిపోతాయి. గ్రామాల అంచు వరకు సోమశిల వెనుక జలాలు నిలువ ఉండడంతో ఆ రెండు గ్రామాలలో కొత్త సమస్య తలెత్తుకుంది. గ్రామాలలోని ఇళ్లలోకి విషపురుగులు రావడం, వాటి కాటుకు గురై ప్రాణాలు కోల్పోయిన వారు కొందరైతే చావు అంచుకు వచ్చి ప్రాణాలతో బయటపడ్డ వారి కొందరు. అంతేకాకుండా దోమల కాటుకు గురై విషపూరిత జ్వరాలతో బాధపడ్డవారు ఎందరో. ఇలా దినదిన గండంగా జీవనం సాగిస్తున్న ముంపు వాసులకు ముప్పు తెచ్చిపెట్టారు మన ప్రభుత్వ అధికారులు. బాధలో వున్నవారిని ఆదుకోవాలన్న ఇంకిత జ్ఞానం లేకుండా ముంపు వాసులకు వ్యతిరేక చర్యలు చేపట్టడం బాధాకరం. 10-11-2005 సంవత్సరంలో పెన్నపేరూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి ఉన్నతాధికారులకు సిఫార్సు లేఖలో రాసిన రాత, తన పేరు గ్రామ పొలం సర్వేనెంబర్ 296 లో ఒక్కొక్కరికి 0.025 సెంట్లు ప్రకారం 100కు పైగా పెన్నపేరూరు, తప్పెటవారిపల్లె గ్రామ ప్రజలకు రెవెన్యూ అధికారులు ఇచ్చిన డి. ఫారాలు ప్రత్యక్ష సాక్షులుగావున్నా ప్రయోజనం లేకుండా పోయిందని ముంపువాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాజకీయ నాయకుల ఒత్తిడితో అధికారులు తమ బాధ్యతను మైమరచి ఇళ్ల పట్టాలు ఇచ్చిన స్థలంలో పాఠశాలకు స్థలం కేటాయించేలా ఎలా చర్యలు తీసుకుంటారని ముంపువాసులు ప్రశ్నిస్తున్నారు. పెన్నపేరూరు గ్రామపంచాయతీ కార్యదర్శి 10-11-2005 తేదీన ఉన్నతాధికారులకు తాను రాసిన సిఫార్సు లేఖలో వివరాలు ఇలా ఉన్నాయి.. ఒంటిమిట్ట మండలం పెన్నపేరూరు గ్రామపంచాయతీ లోని పెన్నపేరూరు, తప్పెటవారిపల్లె గ్రామప్రజలు తెలుపుకొనుచున్నది. తేది 28-10-2005 కురిసిన భారీ వర్షాల వలన పెన్నానది ఉధ ృతంగా ప్రవహించి సోమశిల ప్రాజెక్టు గేట్లు ఎత్తక "బ్యాక్ వాటర్" పైన తెలిపిన గ్రామ పొలం నందు ప్రవహించి పంటలు పూర్తిగా మునిగినవి. సోమశిల ప్రాజెక్టు %ఖీ.ు%. 317 కాంటూరుకు 48 %ువీజ% నీటి నిలువ ఉన్నది. ఇదే విధముగా 330 %ఖీ.ు%. కాంటూరుకు 70 %ు.వీ.జ% నీటి నిలువ నింపిన యెడల పెన్నపేరూరు మరియు తప్పెటవారిపల్లె గ్రామపొలంలోని నివాస గ ృహములన్నియు పూర్తిగా నీట మునిగి ప్రజలు చాలా ఇబ్బంది పడుదురు. కనుక వీరికి తక్షణమే 296 సర్వే నెంబరు నందు ప్రభుత్వ భూములో వీరికి నివాస స్థలములు కేటాయించి ప్రస్తుతం ఉన్న ప్రాంతం నుండి తొలగించవలసినదిగా తెలుపుకొనుచున్నాను. ఇది పెన్నపేరూరు గ్రామపంచాయతీ కార్యదర్శి నిజ నిర్ధారణ చేస్తూ ఉన్నది ఉన్నట్లు ఉన్నతాధికారులకు రాసిన లేఖ. దీనికి మండల రెవెన్యూ అధికారి స్పందించి అటెస్టెడ్ చేయడమే గాకుండా ముందస్తు చర్యగా పెన్నపేరూరు, తప్పెటవారిపల్లె గ్రామ ప్రజలకు పెన్నపేరూరు గ్రామ పొలం సర్వేనెంబర్ 296 లో రెండు గ్రామాలకు చెందిన ప్రజలకు ఒక్కొక్కరికి 0.025 సెంట్లు నివాస స్థలం కేటాయిస్తూ 100 కు పైగా డి ఫారాలు ఇవ్వడం గమనార్హం. రెండు గ్రామాల పునర్నిర్మాణం కోసం కేటాయించిన స్థలంలో నేడు పాఠశాల నిర్మించడం కోసం అధికారులు చర్యలు తీసుకోవడం బాధాకరమని, ఉన్నతాధికారులు స్పందించి మా గ్రామాలకు న్యాయం చేకూర్చాలని సోమశిల బ్యాక్ వాటర్ బాధితులైన పెన్నపేరూరు, తప్పెటవారిపల్లె గ్రామ ప్రజలు వేడుకొనుచున్నారు.





## కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివ ృద్ధి తో పాటు సంక్షేమానికి పెద్ద పీట వేస్తుంది... ఎంపీ బస్తిపాటి నాగరాజు



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివ ృద్ధి తో పాటు సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు...కర్నూలు రూరల్ మండలం పంచలింగాల గ్రామంలోని ఎస్సీ కాలనీలో నిర్వహించిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన... ఇంటింటికి తిరిగి లబ్దిదారులకు పెన్షన్ డబ్బులను అందజేశారు.. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం లో రాష్ట్రం ఎలాంటి అభివ ృద్ధికి నోచుకోలేదని ఆరోపించారు.. కూటమి ప్రభుత్వం అధికారం చెపట్టిన అతి తక్కువ కాలంలోనే రాష్ట్రాన్ని అభివ ృద్ధి చేసిందన్నారు... ఇక కర్నూలు జిల్లా ఇటు పరిశ్రమల పరంగా, అటు ఇరిగేషన్ పరంగా అభివ ృద్ధి చెందబోతుందని ఆయన తెలిపారు... ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకులు మరియు సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు...

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందజేసిన ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కల్లూరు అర్బన్ 35వ వార్డు పరిధిలోని ఆటో స్టాండ్ నందు బుధవారం రోజున ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పాణ్యం శాసనసభ్యురాలు గౌరు చరిత రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, అర్హులైన లబ్ధిదారులకు తమ చేతుల మీదుగా పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు సంక్షేమ పథకాలు సకాలంలో అందిస్తామని, రాష్ట్రంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పింఛన్ భరోసా ఉంటుందని స్పష్టం చేశారు. స్థానిక సమస్యల పరిష్కారానికి తమ వంతు క ృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివ ృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ కమ్మరి పార్వతమ్మ స్థానిక కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు సచివాలయం ఉద్యోగులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తమకు పింఛన్లు అందినందుకు లబ్ధిదారులు ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డికి క ృతజ్ఞతలు తెలిపారు.

## దేవరగట్టు బన్ని ఉత్సవానికి 700 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** దసరా పండుగను పురస్కరించుకుని అక్టోబర్ 2వ తేదీ గురువారం రాత్రి కర్నూలు జిల్లాలో ప్రతిషా'త్మకంగా జరగనున్న దేవరగట్టు శ్రీ మాలమల్లేశ్వర స్వామి బన్ని ఉత్సవంను సంప్రదాయ సంబరంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని రకాల భద్రతా చర్యలు తీసుకున్నామని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఐపీఎస్ తెలిపారు.

**బుధవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ** ఉత్సవం కోసం ఇద్దరు అదనపు ఎస్పీలు, 7 డిఎస్పీలు, 700 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని,దేవరగట్టు పరిసర ప్రాంతాల్లో 5 చెక్‌పోస్టులు, 10 పికెట్లు ఏర్పాటు చేశామని, శాంతిభద్రతల పరిరక్షణ కోసం గత 15 రోజులుగా 20%--%30 గ్రామాలలో అవగాహన సదస్సులు నిర్వహించామని తెలిపారు.

**కర్రల స్వాధీనం బైండోవర్** ఉత్సవం ముసుగులో తలలకు గాయాలు చేయరాదని ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, ఇప్పటివరకు 200 మంది %తీశీబఎశ్రీవ ఎశీఅస్త్రవతీం% ను బైండోవర్ చేశామని, నాటుసారా విక్రేతలపై చర్యలు తీసుకున్నామని చెప్పారు. అదేవిధంగా కార్డన్ సెర్చ్‌లలో 340 రింగుల కర్రలు స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు.

**కఠిన నిఘా సీసీ కెమెరాలు, డ్రోన్లు** ఉత్సవం పర్యవేక్షణ కోసం 110 సీసీ కెమెరాలు, 10 డ్రోన్ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వాటికి ప్రత్యేకంగా ఒక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్టు చెప్పారు.

**వైద్య సదుపాయాలు** ఉత్సవంలో గాయాల పాలయ్యే వారి కోసం 20 బెడ్‌లతో తాత్కాలిక ఆసుపత్రి, అదనంగా 104, 108 అంబులెన్స్‌లు సిద్ధం చేశామని వివరించారు.

**ప్రజలకు విజ్ఞప్తి** బన్ని ఉత్సవం నిజమైన ఆచార సంప్రదాయం, సంబరాలుగా జరగాలని, పాత కక్షలు, మనస్పర్థలతో కర్రల దాడులకు పాల్పడరాదని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. చిన్నారుల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక జాగ్రత్తలు వహించాలని సూచించారు. ఉత్సవంలో పరిసర గ్రామాల నుండి సుమారు 1.5 లక్షల మంది పాల్గొనే అవకాశం ఉందని ఆయన తెలిపారు.

## విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన కర్నూలు ఎస్పీ దంపతులు

### పోలీసు హెడ్‌క్వార్టర్స్‌లో ఆయుధ పూజ



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులు, సిబ్బందికి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేస్తూ కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఐపీఎస్ , ఎపిఎస్పీ 2వ బెటాలియన్ కమాండెంట్ దీపికా పాటిల్, ఐపీఎస్ ప్రత్యేకంగా ఆకాంక్షలు తెలిపారు. ఈ సందరరేగా బుధవారం కర్నూలు పోలీసు హెడ్‌క్వార్టర్స్‌లో ప్రతీ ఏటా ఆనవాయితీగా నిర్వహించే ఆయుధ పూజను ఎస్పీ దంపతులు నిర్వహించారు. దుర్గాదేవి చిత్రపటానికి, జమ్మిచెట్టుకు, పోలీసు విభాగంలో వినియోగించే తుపాకులు, వాహనాలకు ప్రత్యేక పూజలు చేశారు.

**"అందరికీ విజయం చేకూరాలి"** విజయానికి ప్రతీకగా పరిగణించే ఈ విజయదశమి పండుగ అందరికీ విజయం, సుఖసంతోషాలు అందించాలన్నదే తమ ఆకాంక్ష అని ఎస్పీ దంపతులు పేర్కొన్నారు.

**పాల్గొన్న అధికారులు** ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా, క ృష?మోహన్, కర్నూలు డీఎస్పీ జె. బాబు ప్రసాద్, సిఐలు, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# బి.ఎస్.ఎన్.ఎల్ రజతోత్సవాలు: సురక్షితమైన, విశ్వసనీయమైన సేవలతో దేశాన్ని కలుపుతున్నాం







**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** భారత ప్రభుత్వ రంగ సంస్థ అయిన బి.ఎస్.ఎన్.ఎల్ (భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్) తన 25వ వ్యవస్థాపక దినోత్సవాన్ని, రజతోత్సవ (సిల్వర్ జూబ్లీ) వేడుకలను ఘనంగా జరుపుకుంది. ఈ సందరరేగా, కర్నూలు బిజినెస్ ఏరియా ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ జి. రమేష్ మాట్లాడుతూ, సురక్షితమైన, అతి తక్కువ ధరలతో, విశ్వసనీయమైన సేవల ద్వారా బి.ఎస్.ఎన్.ఎల్ యావత్ భారతావనిని కలుపుతోందని పేర్కొన్నారు.స్థానిక బి.ఎస్.ఎన్.ఎల్ భవన్ నందు జరిగిన వ్యవస్థాపక దినోత్సవ సమావేశంలో, ఆయన సంస్థ ఉద్యోగులకు, వినియోగదారులకు, భాగస్వాములకు రజతోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

**సాంకేతిక పురోగతిలో బి.ఎస్.ఎన్.ఎల్**బి.ఎస్.ఎన్.ఎల్ సంస్థ అక్టోబర్ 1, 2000లో ప్రభుత్వ రంగ పబ్లిక్ సెక్టార్ యూనిట్‌గా రూపుదిద్దుకున్నప్పటి నుంచి ప్రజలకు, మారుమూల గ్రామాలకు సేవలను అందిస్తోందని రమేష్ వివరించారు. ప్రారంభంలో కాపర్ వైర్ల ద్వారా ల్యాండ్‌లైన్, బ్రాడ్‌బ్యాండ్ సేవలు అందించగా, ప్రస్తుతం టెక్నాలజీ మార్పులకు అనుగుణంగా పూర్తి ఫైబర్ టెక్నాలజీ (%ఖీుు%) ద్వారా వాయిస్, హై-స్పీడ్ ఇంటర్నెట్‌ను అందిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా మొబైల్ సేవల రంగంలో గణనీయమైన మార్పులు సాధించిన బి.ఎస్.ఎన్.ఎల్, ఇటీవలే స్వదేశీ టెక్నాలజీతో అభివృద్ధి చేసిన 4జీ సేవలను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా జాతికి అంకితం చేయడం జరిగిందని తెలిపారు. ప్రపంచంలోనే స్వదేశీ టెక్నాలజీని ఉపయోగిస్తున్న ఆరవ అతిపెద్ద సంస్థగా బి.ఎస్.ఎన్.ఎల్ రూపుదిద్దుకుందని ఆయన వెల్లడించారు. వినియోగదారులు తమ పాత సిమ్ కార్డులను 4జీ సిమ్ కార్డులుగా మార్చుకోవాలని ఆయన కోరారు.

**కొత్త పథకాలు, అంకితభావం** బి.ఎస్.ఎన్.ఎల్ ప్రస్తుతం విద్యార్థులకు ఆన్‌లైన్ విద్య, టెలిమెడిసిన్, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ వంటి వాటికి అత్యంత అవసరమైన ఇంటర్నెట్ సేవలను అత్యాధునిక భారత్ ఫైబర్ ద్వారా అందించి ప్రజల మనసులను గెలుచుకుంటోందని ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ తెలిపారు. కార్పొరేట్ సంస్థలకు కూడా హై-స్పీడ్, బ్యాండ్‌విడ్త్ సేవలను లీస్డ్ లైన్ల ద్వారా, ఎంపీఎల్ఎస్ వర్చువల్ ప్రైవేట్ నెట్‌వర్క్ ద్వారా అతి తక్కువ ధరలో అందిస్తున్నట్లు చెప్పారు.మారుమూల గ్రామాలకు సైతం ఇంటర్నెట్ సేవలను అందించడానికి టెలికాం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రొవైడర్ (%ుశూ%) విధానాన్ని అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఫ్రాంచైజీలు, రిటైలర్ల ద్వారా మొబైల్ సేవలు ప్రజలకు చేరువగా అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.ట్రిపుల్ ప్లే సర్వీసులు: కొత్తగా ప్రారంభించిన బి.ఎస్.ఎన్.ఎల్ ట్రిపుల్ ప్లే సర్వీసుల గురించి వివరిస్తూ, ఒకే ఫైబర్ ద్వారా ఇంటర్నెట్, వైఫై, టెలిఫోన్, టీవీ, ఓటీటీ సేవలను అందిస్తున్నామని తెలిపారు. ఇంటర్నెట్, అన్‌లిమిటెడ్ కాల్స్, టీవీ, ఓటీటీ ప్యాకేజీలను కలిపి కేవలం రూ.400/-కే అందుబాటు ధరలో అందిస్తున్నామని వెల్లడించారు. **రజతోత్సవ ప్రత్యేక ప్లాన్** సిల్వర్ జూబ్లీ సందరరేగా, బి.ఎస్.ఎన్.ఎల్ ఎఫ్‌టిటిహెచ్ వినియోగదారుల కోసం సరికొత్త ప్లాన్‌ను ప్రవేశపెట్టింది. 'బి.ఎస్.ఎన్.ఎల్ సిల్వర్ జూబ్లీ ప్లాన్' పేరుతో కేవలం రూ. 625/-లకే 75 %వీఎజూం% స్పీడ్‌తో (2500 %+దీ% వరకు) టీవీ, ఓటీటీ సేవలను అందిస్తోంది. ఈ ప్లాన్‌లో ఉచిత టీవీ ఛానళ్లతో పాటు స్క్రైప్రో హిందీ ఫుల్ ఫ్యామిలీ మ్యాక్స్ హెచ్‌డీ టీవీ ఛానళ్లు, జియో హాట్‌స్టార్ ప్లాన్, సోనీ లీవ్ ప్రీమియం ఓటీటీలను పొందవచ్చు.**ర్యాలీ, సన్మానాలు**రజతోత్సవాల సందరరేగా, బి.ఎస్.ఎన్.ఎల్ ఉద్యోగులు, భాగస్వాములు ప్రకాష్ నగర్‌లోని బి.ఎస్.ఎన్.ఎల్ భవన్ నుండి కొండారెడ్డి బురుజు వరకు ర్యాలీని నిర్వహించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. ఇటీవలే 'ఫ్రీడమ్ ప్లాన్' కింద అత్యధిక సిమ్‌లను విక్రయించిన ఉద్యోగులకు ప్రోత్సాహక సర్టిఫికెట్లు, మెమెంటోలను అందించారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారిలో ఎల్. భీమరాజు మొదటి స్థానం, ఆర్. హనుమన్న రెండవ స్థానం, ఎస్. మదన్మోహన్ మూడవ స్థానం సాధించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ మేనేజర్ సాయినాథ్, ఏజీఎంలు వి. శ్రీను నాయక్, దేవచంద్ నాయక్, లక్ష్మ నాయక్, మురళీకృష?, నారాయణ స్వామి, వి. జాన్సన్, అనంత శయన తదితర బి.ఎస్.ఎన్.ఎల్ ఆఫీసర్లు, భాగస్వాములు, సిబ్బంది పాల్గొన్నారు.

## మూడవ తేదీ అక్టోబర్ భారత్ బంద్ వాయిదా. ముస్లిం జేఏసీ.

**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపుమేరకు ఈరోజు మౌలానా అబుల్ కలాం ఆజాద్ సర్కిల్ కు విచ్చేసి మీ అమూల్యమైన సమయాన్ని వెచ్చించి, మా సందేశాన్ని సమాజానికి తెలిపి, సమాజం లో శాంతి సుస్థిరత కోసం పాటుపడిన మీకు "నంద్యాల ముస్లిం జేఏసీ" ధన్యవాదాలు తెలుపుకుంటున్నది. దేశంలో కొన్ని రాష్ట్రాల్లో మత సాంప్రదాయ ఉత్సవాలు జరుగుతుండటం వల్ల 3 అక్టోబర్ భారత్ బంద్ వాయిదా వేయబడింది. కావున "ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు" తిరిగి భారత్ బంద్ తేదీని నిర?యం చేసిన పిదప భారత్ బంద్ ఉంటుందని చెప్పారు. మీకు కలిగిన అసౌకర్యానికి జేఏసీ ని మన్నించగలరని తెలిపారు.

## నంద్యాల ఆర్టీసీ డిపో మేనేజర్ గా జంకుల మాధవి



**నంద్యాల . అక్టోబర్ 01. (పల్లె వెలుగు ):**పబ్లిక్ ట్రాన్స్ పోర్ట్ డిపార్ట్మెంట్ నంద్యాల ఆర్టీసీ డిపో మేనేజర్ గా జంకుల మాధవి లత బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గత డిపో మేనేజర్ గంగాధర్ రావు పదోన్నతి మీద వెల్లడంతో ఆయన స్థానంలో డిపో మేనేజర్ గా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆర్టీసీ సిబ్బంది పూల బుకే లతో స్వాగతం పలికి అభినందనలు తెలిపారు.

## నల్ల బ్యాడ్జీలతో నిరసన



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు అక్టోబర్ 1** : బండి ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది బుధవారం నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. వైద్యాధికారులకు పీజీ కోటాలో 15% వెసులుబాటు ఉన్నప్పటికీ గతంలో 10 శాతానికి కుదించిన కారణంగా వైద్య అధికారులు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించిన మేరకు 15 శాతానికి అమలయ్యేలా చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం అప్పట్లో హామీ ఇచ్చింది. హామీ ఇచ్చిన మాటను ప్రభుత్వం నిలబెట్టుకోకపోవడంతో వైద్యాధికారులు మళ్లీ ధర్నా కార్యక్రమాలకు పిలుపునిచ్చారు. ఈ మేరకు వైద్యాధికారుల కు సంఘీభావం తెలుపుతూ బండి ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేశారు.

## పొన్నాపురం కాలనీలో ఖాజా వరలక్ష్మి రేషన్ షాపును ప్రారంభించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.



**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల టౌన్ 19 వార్డ్ నందు ఖాజా వరలక్ష్మి రేషన్ షాపును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ జనుండి నాణ్యమైన రేషన్ సరుకులను నేరుగా రేషన్ షాపుల వద్ద పొందే విధంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుందని , జూన్ 1 నుండి రేషన్ బియ్యంతో పాటు నిత్యవసరాలకు సంబంధించిన సరుకులు కూడా తక్కువ ధరకు అందించడం, ఎటువంటి అక్రమాలకు తావులేకుండా ప్రతి ఒక్కరికి రేషన్ అందే విధంగా డీలర్లు ముందుకు సాగాలన్నారు. అనంతరం 60 సంవత్సరాలు పైబడిన వారికి ఇంటి దగ్గరికి వెళ్లి సరుకులను అందించాలన్నారు . ఈ కార్యక్రమంలో 19 వార్డ్ టిడిపి ఇంచార్జ్ షేక్ మహమ్మద్ రఫీ (మున్నా) ,టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ , టిడిపి రాష్ట్ర కార్యదర్శులు రామచంద్రరావు , జిల్లెల్ల శ్రీరాములు , నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు , దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ దూదేకుల దస్తగిరి , ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ విశ్వనాథరెడ్డి , ఖాజా శంకర్ , మున్సిపల్ కమిషనర్ శేషన్న , వెంకట దాసు , మున్సిపల్ అధికారులు , సచివాలయ సిబ్బంది , టిడిపి నాయకులు , కార్యకర్తలు , అభిమానులు , ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## వృద్ధుల ఆరోగ్యం పట్ల కుటుంబ సభ్యులు శ్రద్ధ వహించాలి. డాక్టర్ ఆర్ వెంకటరమణ.



**పల్లె వెలుగు నంద్యాల.** " వృద్ధుల ఆరోగ్యం పట్ల కుటుంబ సభ్యులు శ్రద్ధ వహించాలి " వృద్ధులు ఇంట్లో వాళ్లకు మార్గదర్శకులు, వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడం కుటుంబ సభ్యుల బాధ్యత అని డాక్టర్ ఆర్. వెంకటరమణ అన్నారు. ఈరోజు అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం పురస్కరించుకొని, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఆర్. వెంకటరమణ ఆధ్వర్యంలో జిల్లా ప్రోగ్రాం అధికారులు, కార్యాలయం సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ లో డాక్టర్ వెంకటరమణ మాట్లాడుతూ, 60 సంవత్సరములు వయసు పైబడిన పురుషులు, మహిళలు ఎక్కువ శాతం రక్త పోటు, మధుమేహం, హృదయ సంబంధ, కాలేయ సంబంధ, మూత్ర సంబంధ వ్యాధులు, సమస్యలతో బాధపడుతుంటారని తెలిపారు. కొందరు కుటుంబ సభ్యుల ద్వారా మానసిక ఆందోళన లకు గురవుతుంటారని, మతి మరుపుతో వారి మాటలు, ప్రవర్తన లో మార్పులు వస్తాయని, కొందరు పక్షవాతము, మెదడు సంబంధ, నరాల బలహీనత, విపరీతమైన వళ్లు నొప్పులతో బాధ పడుతుంటారని అన్నారు .ఈ సమస్యలతో స్వతగా వారి పనులు వారు చేసుకోలేక, స్వంతంగా ఆహారం తినలేక, బాత్రూం లకు నడవలేక అనేక రకాల ఇబ్బందులకు గురవుతారని, ఇంట్లో కుటుంబ సభ్యులు, మనుమరాళ్లు వయో వృద్ధులతో సరిగా మాట్లాడకపోవడం వలన మానసికంగా కుంగు బాటుకు గురవుతారని అన్నారు . ఇంట్లో ఉన్న అలాంటి వయో వృద్ధులకు కుటుంబ సభ్యులు అండగా ఉండాలని, వారితో రోజు మాట్లాడటం, వారి అవసరాలు గురించి విచారించి తీర్చడం వలన వారు సంతోషంగా, ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమం లో కార్యాలయం సిబ్బంది డిప్యూటీ డెమో- రవీంద్ర నాయక్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ - గుర్రప్ప, లక్ష్మి నారాయణ, హెల్త్ ఎక్స్టెన్షన్ అధికారి- శివరాం, నర్సప్ప, జగదీశ్, హరినాథ్ రెడ్డి, గఫార్, వంశీ, సంటెన్న పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు

### జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** అమ్మవారి అనుగ్రహంతో జిల్లా ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సంతోషంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి పండుగను జిల్లా ప్రజలంతా భక్తిశ్రద్ధలతో, ఆనందంగా జరుపుకోవాలని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. దుర్గా మాత ఆశీస్సులతో జిల్లా ప్రజలంతా సుఖ సంతోషాలతో, సిరి సంపదలతో తులతూగాలని, ప్రతి ఒక్క కుటుంబానికి విజయాలు సిద్ధించాలని, జిల్లా సుభిక్షంగా ఉండాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

## ఓంకారం లో ఉత్సవం



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు అక్టోబర్ 1** : బండి ఆత్మకూరు మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఓంకారంలో బుధవారం సాయంత్రం ఉమామహేశ్వరి దేవి ఉత్సవ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. అమ్మవారిని పల్లకిలో కూర్చోబెట్టి ఆలయ ప్రాంగణంలో ఊరేగించారు. గ్రామ కమిటీ సభ్యులు ఆలయ నిర్వహణ అధికారి నాగప్రసాద్ అర్చకులు చక్రపాణి తో పాటు ఆలయ సిబ్బంది కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. దేవీ నవరాత్రుల సందరరేగా ఓంకార పుణ్యక్షేత్రంలో పదవరోజు అమ్మవారిని ఓం శ్రీ మహిషాసుర మర్దిని అలంకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ గంగా ఉమా సమేత ఓంకార సిద్దేశ్వర స్వామి వారికి అమ్మవారికి ప్రత్యేకంగా రుద్రాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. క్రమంలో ఉభయ దాతలు కర్నూల్ కడప కాలవ చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి ధర్మపత్ని భారతి, నామ మనోహర్ ఆయన ధర్మపత్ని ప్రసన్నలక్ష్మి పాల్గొన్నట్లుగా ఆలయ నిర్వహణ అధికారి నాగప్రసాద్ తెలిపారు.

## ప్రజలకు జీఎస్టీ తగ్గింపుపై అవగాహన:

### డి-మార్ట్‌లో పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి ఆకస్మిక తనిఖీ



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్" కార్యక్రమంలో భాగంగా, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి ప్రజలకు జీఎస్టీ (వస్తువులు మరియు సేవల పన్ను) ధరల తగ్గింపు అమలుపై అవగాహన కల్పించారు. మంగళవారం కల్లూరు అర్బన్ 19వ వార్డ్, నంది కొట్కూరు రోడ్డు నందు గల "డి-మార్ట్ డిపార్ట్మెంట్ స్టోర్" లో ఆమె ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందరరేగా ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన జీఎస్టీ 2.0 సంస్కరణల అమలు తీరుపై ఆరా తీశారు. జీఎస్టీ తగ్గింపుతో వినియోగదారులు పొందుతున్న వాస్తవ ప్రయోజనాలను స్వయంగా తెలుసుకున్నారు.

**వినియోగదారులకు తగ్గిన ధరలు** స్టోర్‌లో రోజువారీ నిత్యావసర వస్తువులైన పాలు, పెరుగు, పప్పు దినుసులు, నూనె, సబ్బులు, టూత్‌పేస్ట్ కొనుగోలు చేసిన వినియోగదారులతో ఎమ్మెల్యే చరిత రెడ్డి మాట్లాడారు. వారి నుంచి అందిన సమాచారం ప్రకారం, వస్తువుల ధరలు 10% నుండి 20% మధ్య తగ్గినట్లు వెల్లడైంది. ఈ సందరరేగా ఆమె వినియోగదారులకు జీఎస్టీ తగ్గింపు ప్రయోజనాన్ని సద్వినియోగం చేసుకొని, విదేశీ సరుకులు (%ఖీశీవఱస్త్రఅ +శీశీం%) కూడా కొనుగోలు చేయాలని సూచించారు.

**కూటమి పాలనలో ప్రజలకు మేలు**ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఈ జీఎస్టీ 2.0 విధానం వలన వ్యాపారస్తులకు తమ వ్యాపారం లాభసాటిగా మారుతుందని, అదేవిధంగా పేద, మధ్యతరగతి ప్రజలకు ఆర్థిక భారం తగ్గుతుందని తెలిపారు. కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలకు అన్ని విధాలుగా మేలు జరుగుతోందని, గత వైసీపీ పాలనలో ట్రూ-అప్ ఛార్జీల పేరుతో ప్రజలపై భారం మోపితే, ప్రస్తుత కూటమి ప్రభుత్వం ట్రూ-డౌన్ ద్వారా విద్యుత్ ఛార్జీలను తగ్గించిందని ఉదహరించారు. ప్రజలకు మేలు చేసే ఇలాంటి సంస్కరణలను తమ ప్రభుత్వం మరింత ప్రోత్సహిస్తుందని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ విశ్వ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ కె. పార్వతమ్మ, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్, కల్లూరు అర్బన్ కన్వీనర్ పెరుగు పురుషోత్తం రెడ్డి, రాష్ట్ర విద్యా కార్పొరేషన్ డైరెక్టర్ నాగముని, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్, వాణిజ్య విభాగం అధ్యక్షుడు బ్రాహ్మణపల్లె నాగిరెడ్డి, ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు ఎస్. ఫిరోజ్ తదితర నాయకులు, వార్డ్ నాయకులు పాల్గొన్నారు.



## జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు

### రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రివర్యులు టీజీ భరత్



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** అమ్మవారి ఆశీస్సులతో జిల్లా ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని, కుటుంబ సభ్యులతో ఆనందంగా పండుగ జరుపుకోవాలని రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి వర్యులు టీజీ భరత్ జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి పండుగ సందరరేగా రాష్ట్రం, జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని, ప్రతి కుటుంబానికి విజయాలు లభించాలని, ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవించాలని, మంత్రి ఆకాంక్షించారు.

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారుల ఆధ్వర్యంలో ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం.




**పల్లె వెలుగు రుద్రవరం.** రుద్రవరం మండల పరిధిలోని నరసాపురం, ఆర్.నాగుల వరం గ్రామాల లో యువతా మేలుకో - జిల్లా వైద్య %ఆ% ఆరోగ్యశాఖ - ఎయిడ్స్ నియంత్రణ %ఆ% నివారణా విభాగం ఆధ్వర్యంలో ఎయిడ్స్ మరియు డ్రగ్స్ పై అవగాహన కోసము నంద్యాల జిల్లాకు చేరుకున్న సమగ్ర ఆరోగ్య ప్రచార రథాన్ని జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ మరియు క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ శారదా బాయి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ శారదా బాయి మాట్లాడుతూ " యువతలో మేలుకో - అవగాహన పేరుతో " అనే నినాదముతో ఎల్. ఈ. డీ స్క్రీన్ ద్వారా హెచ్.ఐ.వి %ఆ% డ్రగ్స్ పట్ల , సుఖవ్యాధులు, పునరుత్పత్తి భాగాల వ్యాధులు, చికిత్స విధానాలు, హెచ్.ఐ.వి పరీక్షలు, ఏ. ఆర్. టి మందులు మరియు రక్తదానం పై ప్రజలకు సంపూర్ణ అవగాహన కలిగించడము, ప్రచార రథము యొక్క ముఖ్య ఉద్దేశము అని తెలిపినారు. అలాగే ఏ. పి. సాక్స్ క్లస్టర్ ప్రోగ్రామ్ మేనేజర్ అలీ హైదర్ మాట్లాడుతూ రాష్ట్ర అధికారుల ఆదేశాల మేరకు జిల్లాలో ఏ పి సాక్స్ ఆధ్వర్యములో పనిచేస్తున్న స్వచంద సమస్థలు ద్వారా హైరిస్క్ ప్రాంతాలను గుర్తించి ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో నంద్యాల జిల్లాలో 15 రోజులు ఈ ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ రోజు - నరసాపురం , ఆర్.నాగులవరం గ్రామంలో ప్రచారం కార్యా క్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమములో వైల్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీం ప్రతినిధి శాంత కుమారి , అర్బన్, ఎ ఎన్ ఎం, నాగమ్మ, ఆశా వర్కర్ మరియు ప్రజలు పాల్గొన్నారు .

# రైతుల కోసం "సూపర్ జి ఎస్ టి సూపర్ సేవింగ్స్"

## అవగాహన ర్యాలీని ప్రారంభించిన జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్.




**పల్లె వెలుగు నంద్యాల.** కలెక్టరేట్ లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతుల కోసం "సూపర్ జి ఎస్ టి సూపర్ సేవింగ్స్" అవగాహన కార్యక్రమాన్ని బుధవారం జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి. విష? చరణ్ మాట్లాడుతూ రైతుల పంట ఉత్పత్తి ఖర్చులు తగ్గి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం మరింత చేరువ కావడానికి కేంద్ర ప్రభుత్వం కీలక నిర?యం తీసుకుందన్నారు. ట్రాక్టర్, ట్రాక్టర్ పరికరాలు, వ్యవసాయ యంత్ర పరికరాలు, సూక్ష్మ పోషకాలు, బయో పెస్టిసైడ్స్, స్ప్రింక్లర్ మరియు డ్రిప్ పరికరాలు, డీజిల్ ఇంజిన్లపై జి ఎస్ టి ను 12 శాతం నుండి 5 శాతానికి తగ్గించిందన్నారు. రైతులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకొని లాభపడాలని పిలుపునిచ్చారు. అనంతరం జాయింట్ కలెక్టర్ ప్రారంభించిన అవగాహన ర్యాలీ పట్టణంలోని ప్రధాన వీధులలో సాగింది. ఈ ర్యాలీలో వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ యంత్రాలపై జి ఎస్ టి తగ్గింపుకు సంబంధించిన పూర్తి వివరాలను తెలియజేసే కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. జిల్లా వ్యవసాయ అధికారి మద్దిలేటి, జిల్లా హార్టికల్చర్ అధికారి నాగరాజు, మండల వ్యవసాయ అధికారి నంద్యాల ప్రసాద్ రావు ఈ కార్యక్రమంలో పాల్గొని రైతులకు అవగాహన కల్పించారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమం రైతుల్లో ఉత్సాహాన్ని రేకెత్తించింది. ఆధునిక యంత్రపరికరాల వినియోగం పెరుగుతుందని, ఖర్చులు తగ్గి దిగుబడులు పెరుగుతాయని అధికారులు విశ్వాసం వ్యక్తం చేశారు.



# రైతుకి చేయూత దేశ ప్రగతికి బాట..

## సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమం..

## ఏఓ పవన్ కుమార్..




బండి ఆత్మకూరు మండలం బి కోడూరు గ్రామంలో మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ ఆధ్వర్యంలో సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ కార్యక్రమం నిర్వహించారు.వారు మాట్లాడుతూ..వ్యవసాయ యంత్రాలపై జీఎస్టీ 12% నుండి 5%కి తగ్గింపుతో రైతు జీవన ప్రమాణాలు మెరుగు పడి ఆదాయం రెట్టింపు అవుతుందని ఏవో తెలిపారు. ట్రాక్టర్ ట్రాలీలు, ట్రాక్టర్ మరియు వ్యవసాయ పనిముట్లు పై ఏడు శాతం జీఎస్టీ కేంద్ర ప్రభుత్వం తగ్గించిందని కావున రైతులు తగ్గిన ధరలకే ట్రాక్టర్లు మరియు ట్రాక్టర్ పరికరాలు ట్రాలీలు తక్కువ ధరతో పొందవచ్చని తెలిపారు. ఉద్యాన అధికారి ధరణి మాట్లాడుతూ కూరగాయలు పండ్లు సాగు చేసే రైతులకు డ్రిప్ పరికరాలు మరియు స్ప్రింక్లర్లు పై ఏడు శాతం జీఎస్టీ తగ్గింపుతో అందుతున్నాయని, బోరు బావులున్న రైతులు కూరగాయలు సాగు చేసి లాభాలు పొందాలని తెలిపారు. వెటర్నరీ డాక్టర్ కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పశువుల దాన పై జిఎస్టి ఏడు శాతం తగ్గినందున నాణ్యమైన పాలు పొందుటకు రైతులకు మంచి అవకాశాలు ఉన్నాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు బండి ఆత్మకూరు ఏపీవో డాక్టర్ వసుధ, నంద్యాల ఏపిడి ఇస్మాయిల్, పంచాయతీ సెక్రెటరీ రామ్ గోపాల్ రెడ్డి విఆర్ఓ తిరూపాలయ్య, వ్యవసాయ విస్తరణ సిబ్బంది సుభాషిని, గ్రామ నాయకులు చలమయ్య బాలుడు సుధాకర్ రెడ్డి పలువురు రైతులు పాల్గొన్నారు.

# పింఛన్ల పంపిణీ తనిఖీ



**మహానంది, పల్లె వెలుగు** మహానంది మండలంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ కార్యక్రమాన్ని ఆకస్మికంగా జిల్లా డీఆర్డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ వై వి శ్రీధర్ రెడ్డి తనిఖీ చేశారు.బుధవారం పెన్షన్ల పంపిణీ ఏ విధంగా జరుగుతుంది, పెన్షన్ నగదు అందుతుందా లేదా, పెన్షన్ల పంపిణీ మీద లబ్ధిదారుల యొక్క అభిప్రాయాల్ని తెలుసుకున్నారు. అనంతరం వికలాంగుల పెన్షన్ దారులకు ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం తిరుపాల్ రెడ్డి,జిల్లా ఆఫీస్ అడ్మిన్ బోస్ రెడ్డి, జిల్లా పెన్షన్లు అధికారి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లేశ్వర మహాత్యం....!








## నేడే దేవరగట్టు బన్ని ఉత్సవాలు...
## రక్త తర్పణం....
## కర్రలు సమరం కాదు ఊరేగింపు...
## దివిటీలు ఉండాల్సిందే....

**హొళగుంద. పల్లె వెలుగు అక్టోబర్ 01** దేవరగట్టు కొండపై వెలసిన మాలమల్లేశ్వర స్వామి సన్నిధిలో దసరా రోజు భక్తుల నడుమ జరిగే భీకర కర్రల సమరం ఈసారి జరుగుతుందా.. అయితే ఎలా.. ? అర్ధరాత్రి నుండి తెల్లవారే వరకు చీకట్లో కర్రలు.. దివిటీలతో గుంపులు గుంపులుగా తలలు పగిలే రీతిలోకొట్టుకునే ఈ క్రీడను నిలురించేందుకు పోలీసులు చేస్తున్న ప్రయత్నాలేంటి. కర్రల సమరానికి సమయం దగ్గర పడుతుండడంతో ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజలే కాదు.. పొరుగునేఉన్న కర్నాటక ప్రజలు సైతం ఎంతో ఆసక్తితో.. ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు.

**రక్త తర్పణం....** దేవరగట్టు ఉత్సవాలు ఎలా మొదలైందనే విషయంపై స్థానికంగా రకరకాల కథనాలు ప్రచారంలో ఉన్నాయి. ఇక్కడ ఉండే కొండల మధ్య పూర్వం మునులు తపస్సు చేస్తూ ప్రశాంతంగా జీవనం గడిపేవారు. వీరికి అతి సమీపంలోనే మణి , మల్లాసుర అనే రాక్షులు కూడా నివాసం ఉంటూ ఆధ్యాత్మిక కార్యక్రమాలను అడ్డుకునే వారు. రాక్షసుల వికృత చేష్టలను భరించలేకపోయిన మునులు తమను కాపాడాలంటూ పార్వతీ పరమేశ్వరులను వేడుకుంటారు. పార్వతీదేవి గంగిమాలమ్మ రూపంలో ప్రత్యక్షమై రాక్షసులతో యుద్ధం చేసి వారిని ఓడిస్తుంది. రాక్షసులు చచ్చేముందు తమ చివరి కోరికగా తమకు నర బలులు సమర్పించాలని కోరుకుంటుంది...అందుకు అమ్మ అంగీకరించక పోవటంతో..... కనీసం ఐదు చుక్కల రక్తమైనా ఇవ్వాలని ప్రాధేయపడగా పార్వతీదేవి అంగీకరిస్తుంది. అందుకు నిదర్శంగానే నేటికీ రక్షపడి దగ్గర కాంఛాబీరా వంశస్థులు రక్త తర్పణం చేస్తారు. మణి , మల్లాసుర రాక్షస సంహారం విజయదశమి రోజున జరగడంతో ప్రతి ఏటా దేవరగట్టులో విజయదశమి నాడు పెద్ద ఎత్తున ఉత్సవం నిర్వహిస్తుంటారు.

**బన్ని ఉత్సవం అంటే ఏమిటి..?** విజయ దశమి రోజు ఈ కర్రల సమరం ఎందుకు జరుగుతుంది. మాలమల్లేశ్వర స్వామి కల్యాణం ఎలా జరిగింది ఓ సారి తెలుసుకునే ప్రయత్నం చేద్దాం. దసరా వచ్చిందంటే చాలు రాష్ట్ర వ్యాప్తంగా అందరి దృష్టి కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గంలోని దేవరగట్టు వైపే ఉంటుంది. విజయదశమి రోజున అర్ధరాత్రి దేవరగట్టు కొండల్లో ఉత్సవ మూర్తులను తీసుకెళ్లేందుకు 3 గ్రామాలకు చెందిన వేలాది మంది ప్రజలు పోటీపడే దృశ్యాన్నితిలకించేందుకు లక్షలాది మంది వస్తారు. దాదాపు 800 అడుగుల ఎత్తైన కొండల్లో వెలసిన మాలమల్లేశ్వర స్వామి వద్ద బన్ని ఉత్సవాల్లో భాగంగా వేలాది మంది భక్తులు కర్రలు ధరించి కాగడాల వెళుతురులో నిర్వహించే ఊరేగింపు కొన్నిసార్లు గగుర్పాటు కలిగిస్తుంది.దసరా రోజున అర్ధరాత్రి జరిగే ప్రధాన ఘట్టం జైత్రయాత్ర. హొళగుంద మండలంలోని నెరణికి, నెరణికి తాండ ,కొత్తపేట తదితర గ్రామాలకు చెందిన వేలాది మంది భక్తులు కర్రలు చేతపట్టుకుని కాగడాల వెళుతురులో జైత్రయాత్రలో పాల్గొంటారు. ఉత్సవ మూర్తులను దక్కించుకునేందుకు భక్తులు పోటీ పడే దృశ్యాలు కనువిందు చేస్తాయి. కర్రలు చేత ధరించి ఒకరకమైన డిర్ర్.ర్ర్.ర్ర్.ర్ర్...గోపరాక్ .. బహు పరాక్ .. అను శబ్దం చేస్తూ వెళ్లే దృశ్యాలు.. ఒకరినొకరు కొట్టుకుంటున్నట్లు కనిపిస్తాయి. స్వామి మాకే దక్కాలి.. అంటూ కాదు.. మాకే నంటూ 3 గ్రామాల ప్రజలు గుంపులు గుంపులుగా వచ్చివిచక్షణా రహితంగా కర్రలతో కొట్టుకోవడం అనేది స్థానికుల దృష్టిలో వినోద క్రీడ. అందుకే ఏడాదికోసారి జరిగే ఈ ఉత్సవాలను తిలకించేందుకు లక్షలాది మంది సాయంత్రమే తరలివచ్చి కొండలపై కాస్త జాగా దక్కించుకుని తెల్లవార్లు జాగరణ చేసి మరీ ఉత్సవాలను తిలకిస్తారు.

**కర్రల సమరం కాదు... ఊరేగింపే** దేవరగట్టు ఉత్సవాల్లో ప్రధానమైన ఘట్టం జైత్రయాత్రలో జరిగేది కర్రల సమరం కాదని.. కేవలం ఊరేగింపు మాత్రమే. కర్రల పై భాగాన రింగులు అమర్చుకుని శబ్దం చేసుకుంటూ ఊరేగింపులో పాల్గొంటుంటారు. భక్తి శ్రద్ధలతో జరిగే ఈ కార్యక్రమం కర్రలతో కొట్టుకునే కార్యక్రమంలా ప్రచారంలోకి వచ్చింది. పూర్వకాలం నుండి ఇప్పటి వరకు ఇదే ఆచారం కొనసాగుతోందని.. కొట్టుకోవడం జరగదు..తరతరాలుగా వస్తున్న ఆచార క్రీడ మాత్రమే .

**గిరి స్వామి**
**భవిష్యవాణి వినిపించే ఆలయ ప్రధాన అర్చకుడు...**



**దివిటీలు ఉండాల్సిందే...** దేవరగట్టులో విజయదశమి పర్వదినాన అర్ధరాత్రి సమయం నుంచి జైత్రయాత్ర కొనసాగుతుంది. పూర్వం కొండలపై విద్యుత్ సౌకర్యం లేక దివిటీలతో కొండపైకి వెళ్లే వారు. విష పురుగులు, అడవి జంతువుల బారి నుండి రక్షణ పొందేందుకు కాగడాలు, దివిటీల వెలుతురులో మారణాయుధాలు చేత ధరించి వెళ్లే వారు. ఇప్పుడు విద్యుత్ సౌకర్యం కల్పించినా దివిటీలు, కాగడాలు ఉండాల్సిందే. అదే సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నారు. ... విజయ దశమి రోజున రాత్రి స్వామి వారి కళ్యాణోత్సవం మొదలు ఉత్సవ మూర్తులను సింహాసనం కట్టమీద అధిష్టించే వరకు జరిగే కార్యక్రమాలన్నింటినీ కలిపి బన్ని ఉత్సవంగా పేర్కొంటారు.బసవరాజుజి కాంఛాబీరా వంశస్థుడు...







## అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవ సందర్భంగా 60 సంవత్సరములు దాటిన వృద్ధులకు ట్రై సైకిల్స్ ను పంపిణీ చేసిన నంద్యాల పార్లమెంటు సభ్యురాలు మరియు టిడిపి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి .



**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** నంద్యాల పరిధిలోని ఐలూరు మెట్ట వద్ద గల నవ జీవన్ స్కూల్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి ఎంపీ హాజరయ్యారు. ఈ సందర్భంగా మొదటి విడత గా 320 మంది కి ట్రై సైకిల్లా పంపిణీ చేసారు. ఈ కార్యక్రమానికి 60 సంవత్సరాలు దాటిన వృద్ధులు పార్లమెంట్ స్థాయిలో హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ ఏ ఎల్ ఐ ఎం సి ఓ ఆధ్వర్యంలో ఆర్ వి వై పథకంలో పేర్లు నమోదు చేసుకున్న 60 సంవత్సరాలు నిండిన వృద్ధులకు పంపిణీ చేయడం జరుగుతున్నదని డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు. ఇది పూర్తిగా కేంద్ర ప్రభుత్వం నిధులతో చేపట్టిన కార్యక్రమం అని చెప్పారు . నన్ను ఒక ఎంపీగా కాకుండా తమ కూతురుగా భావించి వృద్ధులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ వయసులో వృద్ధులు కేవలం ప్రేమ ఆప్యాయత సహకారాన్ని మాత్రం కొరతారని వేరే ఆశించరని ఆమె వ్యాఖ్యానించారు. వృద్ధులకు వారి కుటుంబ సభ్యులు పూర్తి సహకారాన్ని అందించాలని, వారికి ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తేవాలని విజ్ఞప్తి చేశారు.

# తెలుగు గంగ కాలవలో వ్యక్తి గల్లంతు



**బండి ఆత్మ కూరు పల్లె వెలుగు అక్టోబర్ 1 :** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న లింగాపురం గ్రామానికి చెందిన భూమా వెంకటేశ్వర రెడ్డి (38) అనే వ్యక్తి బుధవారం తెలుగు గంగ కాలువలో పడి గల్లంతయ్యాడు అని గ్రామస్తులు తెలిపారు. వెంకటేశ్వర్ రెడ్డి తాగుడుకు అలవాటుపడ్డాడని నిరంతరం తాగుతూ ఎక్కడంటే ఎక్కడ తిరుగుతూ ఉంటాడని గ్రామస్తులు పేర్కొన్నారు. బుధవారం ఉదయం ఓంకార పుణ్యక్షేత్రానికి వెళ్ళాడని, అక్కడి నుండి తిరిగి వస్తు మార్గమధ్యంలో తెలుగు గంగ ప్రధాన కాలువ పైన ఉన్న వంతెన వద్ద ప్రమాదవశాత్తు పడి గల్లంతయ్యాడని గ్రామస్తులు తెలిపారు. ఈ విషయం తెలిసిన వెంటనే బండి ఆత్మకూరు తహసిల్దార్ పద్మావతమ్మ సిరివెళ్ల రుద్రవరం మండల తాసిల్దారులతో ఫోన్లో మాట్లాడారు. గల్లంతయిన వ్యక్తి ఆచూకీ కనుక్కునేందుకు సహాయ చర్యలు చేపట్టాలని వారికి విజ్ఞప్తి చేశారు.

# ప్రాణాలను పణంగా పెట్టిస్తున్న గుంతలు చూసి చూడనట్టు ఉన్న ఆర్ అండ్ బి అధికారులు!



**పోరుమామిళ్ల, అక్టోబర్ 01 (పల్లె వెలుగు)** కడప నుండి విజయవాడకు వెళ్లే ప్రధాన రహదారి అయినపోరుమామిళ్ల మండలంలోని కాలువ కట్ట దగ్గర రోడ్డుపై ఉన్న గుంతలు ప్రయాణికుల ప్రాణాలను పణంగా పెడుతున్నాయి.ఆ గుంతలు మామూలు గుంతలు కావు%ౌా% మోకాళ్ళ లోతు గుంతలు!ఆటోలు, బైకులు, కార్లు %--% ఏ వాహనం వచ్చినా ఆ గుంతల దగ్గర ఆగక తప్పని పరిస్థితి. చాలాసార్లు ఆటో డ్రైవర్లు వాహనం ఆపి ప్యాసింజర్స్‌ని కింద దించి మళ్లీ ఎక్కించుకుని వెళ్ళేంత దారుణ స్థితి.సడన్‌గా గుంతలు కనిపించి బ్రేక్ వేస్తే వెనుక వాహనాలు ఢీకొని ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇలాంటి ప్రమాదకరమైన గుంతలు మూడు చోట్ల ఉన్నాయి. ద్విచక్ర వాహనంలో కుటుంబంతో వెళ్ళే వారు ప్రాణాలు తెగతెంపులు చేసుకుంటూ వెళ్ళాల్సి వస్తోంది. చూసే వారు లేరా? పలుమార్లు పత్రికల్లో వార్తలు వచ్చినా "మాకు తెలియదు" అన్నట్టే వేషం వేసుకుంటున్న ఆర్ అండ్ బి అధికారులు. స్థానికుల ప్రాణాలు పోతే తప్ప కదిలే పరిస్థితి కనిపించడం లేదు."ఘోర సంఘటన జరిగాక కదలిక అవసరం లేదు, ఇప్పటికైనా అధికారులు స్పందించి గుంతలు పూడ్చి రోడ్డును మరమ్మతు చేయాలి. లేదంటే ప్రజల ప్రాణాలకు బాధ్యత వారిపైనే ఉంటుంది" అని స్థానికులు హెచ్చరిస్తున్నారు.



# సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్..



**కోసిగి, అక్టోబర్ - 01 (పల్లె వెలుగు):** మండల పరిధి నెలకోసిగి గ్రామంలో గురువారం స్థానిక నాయకులతో పాటు లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ను మంత్రాలయం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఎన్. రాఘువేంద్ర రెడ్డి పంపిణీ చేశారు. అనంతరం వందగల్ గ్రామంలో "సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్" కార్యక్రమంలో పాల్గొని చిన్న, సన్నకారు రైతులకు డ్రిప్పు మరియు స్ప్రింకర్ల పై జిఎస్టి తగ్గించి, సూపర్ గిఫ్ట్ ఎన్డీఏ ప్రభుత్వం రైతులకు ఇచ్చిందనిన్నారు. ఆ తర్వాత అదే గ్రామంలో గ్రాంట్ లేక ఆగిపోయిన స్కూల్ బిల్డింగ్ పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి తొందర్లోనే బిల్డింగ్ పనిని మొదలుపెట్టిస్తా అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఈశ్వరయ్య, వ్యవసాయ అధికారి వరప్రసాద్,ముత్తు రెడ్డి మండల అధ్యక్షులు పల్లెపాడు రామిరెడ్డి, తోవి రామకృష?, మార్కెట్ యార్డ్ చైర్మన్ నర్సిరెడ్డి, సొసైటీ చైర్మన్ నాడిగినేని అయ్యన్న, నాడిగినేని తాయన్న, అరివిలి వీరేష్, ఖాజా, జనసేన వీరారెడ్డి మరియు టిడిపి ఐటీడీపీ అనుబంధ ప్రజా ప్రతినిధులు మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్నేహబంధం కోసం మద్దిలేటికి రూ. 50,000 ఆర్థిక సహాయం అందించిన మిత్రులు.



**నంద్యాల ప్రతినిధి:: అక్టోబర్ 01 (పల్లె వెలుగు)** నంద్యాల మండలం పరిధిలోని పెద్ద కొట్టాల గ్రామంలో విషాదం నెలకొంది. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఈట మద్దిలేటి ఇటీవల మరణించారు. మద్దిలేటి ఆకస్మిక మరణంతో వారి కుటుంబం తీరని దుఃఖంలో మునిగిపోయింది. ఈ క్లిష్ట సమయంలో మద్దిలేటి పై ఉన్న స్నేహబంధాన్ని చాటుకుంటూ, వారి మిత్ర బ ృందం మానవత్వాన్ని ప్రదర్శించింది.మద్దిలేటి కి బాల్యం నుంచీ సన్నిహితంగా ఉన్న స్నేహితులు... నాగార్జున, మణి, సుప్రియ, ఫాతిమ, నాగమణి, అరుణ్, బ్రహ్మం, వెంకటేష్, శేఖర్, శివ, మాధవ, కోటేష్, ప్రదీప్, సతీష్, రమేష్, విక్రమ్, రాజి, సుబ్బలక్ష్మి, రామేశ్వరి తదితరులు తమ వంతుగా ముందుకు వచ్చారు. వారంతా కలిసి రూ. 50,000 (యాభై వేల రూపాయలు) ఆర్థిక సహాయాన్ని సేకరించి, మ ృతుడి కుటుంబానికి అండగా నిలిచారు. ఈ మొత్తాన్ని నేరుగా మద్దిలేటి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందరరేగా స్నేహితులు మాట్లాడుతూ, మద్దిలేటి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కష్టకాలంలో తమ స్నేహితుడి కుటుంబానికి చేయూతనివ్వడం తమ బాధ్యతగా భావించామని పేర్కొన్నారు. మద్దిలేటి మిత్రుల ఈ ఉదారతను పెద్ద కొట్టాల గ్రామ ప్రజలు అభినందించారు, ఈ సహాయం మ ృతుడి కుటుంబానికి కొండంత ధైర్యాన్ని ఇస్తుందని తెలిపారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కోడుమూరు ఎమ్మెల్యే



**సి బెలగల్ పల్లె వెలుగు అక్టోబర్ 1** పేద ప్రజల అభ్యున్నతికి క ృషి చేస్తుందని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి అన్నారు సామాజిక ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి సి.బెళగల్ మండలంలోని పలుకుదొడ్డి గ్రామం నందు బుధవారం నిర్వహించిన సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు కార్యక్రమంలో ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి లబ్ధిదారుల ఇళ్ల వద్దకువెళ్లి ఆప్యాయంగా వ ృద్ధులను వికలాంగులను పలకరిస్తూ వాళ్ల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు వ ృద్ధులకు స్వయంగా పెన్షన్లు అందించారు సీఎం చంద్రబాబు నాయుడు ఎన్నికలలో ఇచ్చిన హామీని విస్మరించకుండా ఇచ్చిన మాట ప్రకారం ప్రతి నెల పెంచిన పెన్షన్ అందిస్తున్నారని లబ్ధిదారులు ఈ విషయాన్ని గమనించి కూటమి ప్రభుత్వాన్ని ఆదరించాలన్నారు ఈ కార్యక్రమంలో మండల అధికారులు మండల టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# పేద మధ్యతరగతి వర్గాలకు జీఎస్టీ తగ్గింపుతో ఎన్డీఏ ప్రభుత్వం పెద్ద గిఫ్ట్ ఇచ్చిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు




**సి బెలగల్ పల్లె వెలుగు అక్టోబర్ 1** జీఎస్టీ తగ్గింపుతో పేద మధ్యతరగతి వర్గాలకు ఎన్డీఏ ప్రభుత్వం సూపర్ గిఫ్ట్ ఇచ్చిందని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి పేర్కొన్నారు బుధవారం సి బెలగల మండలం నందు జిఎస్టి అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎరువుల దుకాణాలను బట్టల షాపులతో పాటు పలు షాపులను సందర్శించి ధరలు అడిగి తెలుసుకున్నారు ఈ సందరరేగా ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ పేద మరియు మధ్య తరగతి కుటుంబాలకు ఈ జీఎస్టీ విధానం ఒక వరంగా మారింది సాధారణ అవసరమైన వస్తువులపై పన్ను తగ్గించడంతో ప్రతి కుటుంబానికి సంవత్సరానికి సగటు 15వేల వరకు ఆదా అవుతుందన్నారు వ్యాపారులకు అడ్డంకులు తగ్గడంతో వారు వ్యాపారాలు మరింత శుల భతరమవుతున్నాయి జీఎస్టీ వలన ప్రజల జీవన ప్రమాణం మెరుగుపడుతుందని ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి అన్నారు ఈ కార్యక్రమంలో మండల అధికారు ఎంపీడీవో రాణమ్మ డిప్యూటీ ఎంపీడీవో మల్లేశ్వరి సూపర్డెంట్ శ్రీనివాసులు ఏపిఓ రామన్న టిడిపి నాయకులు సొసైటీ బ్యాంక్ చైర్మన్ చిన్న తిమ్మప్ప ధనుంజయ్ వీరన్న గౌడ్ పోల్కల్ అమర్ భీమన్న నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# జీఎస్టీ తగ్గింపుతో వ్యవసాయానికి ఊతం

## మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర్ రెడ్డి.

**మహానంది, పల్లె వెలుగు** జీఎస్టీ తగ్గింపుతో వ్యవసాయానికి చక్కటి ఊతమని మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మహానంది మండలం నంది పల్లె గ్రామంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ లో భాగంగా ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించి,రైతులకు కరపత్రాల ద్వారా జీఎస్టీ తగ్గింపు వివరాల గురించి వివరించారు. ఆయన మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం ట్రాక్టర్లు, విడిభాగాలకు, పంట రక్షణ, పోషణకు సంబంధించిన ఉపకరణాలకు, అత్యాధునిక వ్యవసాయ పరికరాలకు జీఎస్టీ భారీగా తగ్గింపు చేసినందున సాగు ఖర్చు తగ్గుతుందని తెలిపారు.డీజిల్ ఇంజన్లు, ట్రాక్టర్ విడిభాగాలు, టైర్లు వంటి ఉపకరణాలకు జీఎస్టీ 18 శాతం నుండి 5 శాతంకు తగ్గింపు జరిగిందని, స్ప్రింక్లర్లు , డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు, హ్యాండ్ స్ప్రేయర్లకు 12 శాతం నుంచి 5 శాతం కు జీఎస్టీ లో తగ్గింపు జరిగిందన్నారు. సూక్ష్మ పోషకాలకు జీఎస్టీ 18 శాతం నుండి 5 శాతం వరకు తగ్గింపు జరిగిందని రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీనివాస రెడ్డి, వెంకటేశ్వర్లు, గ్రామ వ్యవసాయ అధికారి చంద్రశేఖర్, రైతులు పాల్గొన్నారు.



# ప్రజా ప్రయోజనానికే స్మార్ట్ కార్డ్ విధానం





**మహానంది, పల్లె వెలుగు** ప్రజా ప్రయోజనానికే స్మార్ట్ కార్డ్ విధానం అని కేసీ కెనాల్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి పేర్కొన్నారు.బుధవారం మహానందిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేస్తూ, సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ఇంటింటికి తిరిగి స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా, ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, స్మార్ట్ రేషన్ కార్డులు, సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలు సమర్ధవంతంగా అమలవుతున్నాయి అన్నారు. అలాగే మసీదుపురం గ్రామంలో తెదేపా నాయకులు, మండల క్లస్టర్ ఇంచార్జి నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో అధికారులు ఇంటింటికి తిరిగి పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించి, రేషన్ స్మార్ట్ కార్డులు పంపిణీ చేసి,సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ పై ప్రజలకు అవగాహన కల్పించారు. అదేవిధంగా ఆర్ఎస్ గాజులపల్లె గ్రామంలో కూటమి నేతలు నల్లబోతుల మల్లికార్జున, పాశం శ్రీనివాసులు, వీఆర్వో జయరాముడు ఇంటింటికి తిరిగి స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేసి, సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ పై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు బుడ్డా రెడ్డి యశస్విని, తహాశీల్దార్ రమాదేవి, ఎంపీడీవో మహబూబ్ దౌలా, తెలుగుదేశం పార్టీ మండల క్లస్టర్ ఇంచార్జి నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి, టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





# డాక్టర్ ను ఎమ్మెల్యేగా ఎన్నుకుంటే ఆదోనిని పేషెంట్ గా మార్చేశాడు

## రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న ఎంహెచ్పిఎస్ నూర్ అహ్మద్.



**ఆదోని పల్లె వెలుగు అక్టోబర్ 1** ఆదోని మెడికల్ కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా యస్ ఎఫ్ ఐ నాయకులు శీను అధ్యక్షతన యస్ యఫ్ ఐ ఆద్వర్యంలో వివిధ సంఘాలు,పార్టీల నాయకులు హాజరు కాగా ఆదోనిలో ఒక ప్రైవేటు కళాశాలలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం జరిగినది. ఈ సమావేశంలో యం హెచ్ పి యస్ రాష్ట్ర కార్యదర్శి నూర్ అహ్మద్ మాట్లాడుతూ ఆదోని ప్రాంత ప్రజల హక్కుల కోసం పోరాడుతున్న శీను మరియు వివిధ సంఘాల నాయకులు పోరాడటం శుభపరిణామం అని, ఇలాంటి పోరాట యోధుల వల్ల ఆదోని భవిష్యత్తు సురక్షితంగా ఉండబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మరోపక్క ఆదోని ప్రజలు ఒక డాక్టర్ ను ఎమ్మెల్యేగా ఎన్నుకుంటే అతడు ఆదోనిని ఒక పేషెంట్ గా మార్చి వేశాడని ఎద్దేవా చేశారు. అదేవిధంగా అసెంబ్లీలో తన రాజకీయ పరపతి పెంచుకోవడానికి మాట్లాడుతున్నాడు తప్ప ఆదోని సమస్యలు తీర్చిందేమీ లేదని విమర్శించారు. మోడీ తన మాట తీసేయరని గొప్పలు చెప్పుకుంటున్న ఎమ్మెల్యే మరి అదే నిజమైతే ఆయన మోడీ దగ్గర కూర్చొని ఆదోని మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ అడ్డుకోవాలని నూర్ అహ్మద్ సవాల్ విసిరారు. చంద్రబాబు ముఖ్య మంత్రిగా కూటమి ప్రభుత్వం చేపట్టిన అనేక సంక్షేమ కార్యక్రమాలకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. కాని పడవకు ఒక రంధ్రం పడితే ఎలా నష్టం కలుగుతుందో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ అదే విధంగా కూటమి ప్రభుత్వానికి నష్టం కలిగిస్తున్నదని నూర్ అహ్మద్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రైవేటీకరణ రద్దు వల్ల ప్రభుత్వానికి ప్రజలు నెత్తిన పెట్టుకోవటం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు.

# సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ కార్యక్రమం నిర్వహించిన మండల వ్యవసాయ అధికారి



**సి బెళగల్ పల్లె వెలుగు అక్టోబర్ 1** బెలగల్ మండలంలోని కొండాపురం గ్రామం నందు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు సూపర్ జీఎస్టీ , సూపర్ సేవింగ్స్ కార్యక్రమం ను మండల ప్రత్యేక అధికారి ఎన్ .వి రమణారెడ్డి మరియు మండల వ్యవసాయ అధికారి, జి మల్లేష్ కుమార్ నిర్వహించారు ఈ పథకము ద్వారా రైతులకు, వ్యవసాయ రంగంలోని వారికి ఎన్డీఏ ప్రభుత్వం రైతులకు సూపర్ గిఫ్ట్ ఇచ్చిందని తెలిజజేశారు. రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ లో ట్రాక్టర్లు, ట్రాక్టర్ పరికరములు, తైవాన్స్ స్ప్రేయర్లు, డ్రిప్పు పరికరములు , స్ప్రింక్లర్లు,ఉద్యానవన పంటలైన ఆయిల్ పామ్ ,మామిడి, కొబ్బరి వంటి వాటిపై కూడా పాల క్యాన్లు, బయో పెస్టిసైడ్స్, మైక్రో న్యూట్రియన్స్, ఆక్వా కల్చర్ పరికరములు వీటన్నిటిమీద 12 శాతం నుంచి 5 శాతం వరకు జీఎస్టీని తగ్గించిందని వివరించారు. దానితోపాటుగా డ్రోన్స్ మరియు వాటి పరికరములు 13 శాతం నుంచి 5 శాతం కు జీఎస్టీ తగ్గించడమైనది. ఈ నిర?యం రైతులకు అదేవిధంగా వ్యవసాయ కూలీలకు ఒక మంచి మెరుగైన జీవన ప్రమాణం అని తెలిపారు. ఈ పథకం రైతులకు మంచి చేయూతనిస్తుందని తెలిపారు. ట్రాక్టర్ల పై గతంలో 12 శాతం నుంచి 5 శాతం వరకు తగ్గించారు. డ్రోన్లపై 18 నుంచి 5% వరకు తగ్గించారు. ముఖ్యంగా ఎరువుల పైన 12 నుంచి 5% వరకు తగ్గించడం జరిగినది. ఈ జీఎస్టీ తగ్గింపు వ్యవసాయ రంగం మరియు వ్యవసాయ రంగం పైన ఆధారపడే రైతులకు మరియు రైతులు ఉపయోగించే పనిముట్లపై ఈ జీఎస్టీ ఐదు శాతం గా వర్తించి వారి పంటలకు పెట్టుబడి తక్కువ అవుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుబ్బా రెడ్డి,డిసిటిఓ కర్నూలు, మురళీక ృష? ఎసిటిఓ కర్నూలు, వ్యవసాయ సిబ్బంది ఏఈవోలు శిరీష, హిమబిందు మరియు విజయలక్ష్మి, అఫ్రీన్ ,సెంద్రీ వ్యవసాయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు మరియురైతు సోదరులు పాల్గొన్నారు.

## దేవులపల్లి రమేశ్ కు జాతీయ సాహితీ కిరీటి పురస్కారం

**సిద్దిపేట, అక్టోబర్ 01** సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రానికి చెందిన కవి రచయిత దేవులపల్లి రమేశ్ కు జాతీయ సాహితీ కిరీటి పురస్కారం లభించింది. హైదరాబాద్ బిర్లా ఆడిటోరియంలో జరిగిన శ్రీశ్రీ కళా వేదిక,155 వ పట్టాభిషేక మహోత్సవం సందరరేగా శ్రీశ్రీ కళా వేదిక, మేనేజింగ్ డైరెక్టర్ డా.కత్తి మండ ప్రతాప్, జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి భూషణం, యువజన అధ్యక్షులు గరిమెళ్ళ రాజేంద్రప్రసాద్, చేతుల మీదుగా కవి, రచయిత, బీసీ గురుకుల ఎంజేపీ తెలుగు అతిధి ఉపాధ్యాయుడు, దేవులపల్లి రమేశ్ సాహిత్య సేవలు అందిస్తున్నందుకు గాను జాతీయ సాహితీ కిరీటి పురస్కారంతో ఘనంగా సన్మానించారు.

# విజయదశమి కి అధినాయక జయహే చిత్రం



**కోసిగి, అక్టోబర్ - 01 (పల్లె వెలుగు):** రాంగోపాల్ రెడ్డి హీరోగా నటించిన చిత్రం 'అధినాయక జయహే' సిద్దార్థ్ రెడ్డి క్రియేషన్ బ్యానర్ పై రాంగోపాల్ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మించారు. మధు జనగణమన ఈ చిత్రని కి దర్శకత్వం వహించారు. ఈ చిత్రం గ్లింప్స్ విజయదశమి సందరరేగా గురువారం విడుదల చేశారు. ఈ కథ నేటి లోకల్ రాజకీయ నాయకులు చేసే అన్యాయాలపై ఎదిరించే కామ్రేడ్ ప్రతి 'భీమదేవర ఆజాద్' గురించి ఉంటుందని డైరెక్టర్ మధు జనగణమన అని అన్నారు.. నంద్యాల ప్రాంతం నుంచి హీరోగా, ప్రొడ్యూసర్ గా రాంగోపాల్ రెడ్డి వ్యవహరిస్తున్నారు. ఈచిత్రానికి కెమెరామెన్, ఎడిటింగ్-శ్రీకాంత్ తొడుపునూరి, పని చేస్తూ.. షారుక్ షేక్ సంగీతాన్ని అందించారు.

# ఉచిత బీమా సౌకర్యం కల్పించాలి..

## కురువ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుడిసె శివన్న..



**కోసిగి, అక్టోబర్ - 01 (పల్లె వెలుగు):** రాష్ట్రంలో కురువ కులస్థులు ప్రదాన వ ృత్తి గోర్రేల పెంపకం మీద ఆధారపడి జీవిస్తున్న వాళ్లు నిత్యం దోంగల బారిన పడి గోర్రేల దోంగతనం జరిగిన సమయంలో కూడా ఎలాంటి ప్రయోజనం ఉండదు. ప్రక ృతి విపత్తు వల్ల కానీ ప్రమాదవశత్తు మ ృతి చెందిన మరియు దోంగలు ఎత్తుకొని వెల్లిన గొర్రెలకు ప్రభుత్వం ఉచిత బీమా సౌకర్యం కల్పించి నష్టపరిహారం అందించాలని కురువ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుడిసె శివన్న గొర్రెల సహకార సంఘం జిల్లా డైరెక్టర్ రాముడు, బుధవారం కొసిగిలో ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ సమాజానికి బలవర్తకమైన ఆహారము అందించడంలో గొర్రెల పెంపకం దారులు ప్రధాన భూమిక పోషిస్తూ ప్రజలకు అవసరమైన మాంసపు ఉత్పత్తిని తయారు చేస్తున్నారని దీని ద్వారా ప్రభుత్వానికి వేల కోట్ల రూపాయలు ఆదాయం వస్తున్న ప్రభుత్వం గొర్రెల సంరక్షణ కొరకు గానీ గొర్రెలకాపర్ల సంక్షేమం కొరకు గానీ బడ్జెట్లో నిధులు కేటాయించ లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వము గొర్రెల సంరక్షణకు తగు చర్యలు తీసుకోవాలని గొర్రెలకు ఉచిత బీమా సౌకర్యం కల్పించాలని అదేవిధంగా ఎన్సీడీసీ రుణాలు మంజూరు చేయాలని 90 శాతం సబ్సిడీతో రుణాలు అందించాలని గొర్రెల మేత కొరకు ప్రతి గ్రామంలో 5 ఎకరాల భూమి గొర్రెల సొసైటీలకు ఇవ్వాలని గొర్రెలకు సోకే అన్ని వ్యాధులకు సరిపడా మందులు సరఫరా చేయాలని అదేవిధంగా ఉపాధి హామీ పథకం కింద 90% సబ్సిడీతో గొర్రెలకు షెడ్లు మంజూరు చేయాలని 50 సంవత్సరాలు నిండిన గోర్రేల పెంపకం దారులకు పింఛను సౌకర్యం కల్పించాలని ఆత్మరక్షణ కోసం కర్నాటక రాష్ట్రం తరహా గొర్రెల సంరక్షణ చట్టాన్ని తీసుకురావాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

# పింఛన్లు, రైస్ స్మార్ట్ కార్డుల పంపిణీ



**ఆదోని రూరల్ పల్లె వెలుగు అక్టోబర్ 1** మండల పరిధిలోని ఆరెకల్ గ్రామంలో బుధవారం టిడిపి ఇన్చార్జ్ మీనాక్షి నాయుడు పింఛన్లు, రేషన్ స్మార్ట్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూకూటమి ప్రభుత్వం చేపట్టిన ఇంటి వద్దకే పింఛన్ల పంపిణీ, రైస్ స్మార్ట్ కార్డుల పంపిణీ మరియు సూపర్ జిఎస్టి - సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా ఘనంగా నిర్వహించమన్నారు. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, స్మార్ట్ రేషన్ కార్డులు, సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలు అవుతున్నాయని, సచివాల సిబ్బంది అందరూ కూడా పెన్షన్లు ఇంటి దగ్గరే పంపిణీ చేయాలని పెన్షన్ లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగనీయకుండా రాష్ట్రవ్యాప్తంగా పెన్షన్లు పంపిణీ ఇంటి దగ్గర లబ్ధిదారులకు అందజేయాలని విజ్ఞప్తి చేశారు.గత వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రం అధోగతిపాలు కాగా, నేడు కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌ను తిరిగి చక్కదిద్దుతూ ప్రజలకు న్యాయ చేస్తోందని అన్నారు.ఏపీ సీడ్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం సుబ్బారెడ్డి మాట్లాడుతూరైతుల కోసం వ్యవసాయ యంత్రాలపై జీఎస్టీ 12% నుండి 5%కి తగ్గించడం వల్ల వ్యవసాయ వ్యయాలు తగ్గి, రైతు ఆదాయం రెట్టింపవుతుందని,ప్రతి పథకం ప్రతి అర్హుడి ఇంటికి చేరేలా టిడిపి మరియు కూటమి నాయకులు కట్టుదిట్టంగా పర్యవేక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి, రాష్ట్ర కురువ/కురుబ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప , యువ నాయకులు మారుతి నాయుడు, ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ ఆరెకల్ రామక ృష? మరియు రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి వెంకటేష్ చౌదరి, మండల పార్టీ అధ్యక్షులు శివప్ప పట్టణ అధ్యక్షుడు తిమ్మప్ప సాధికాబేగం అప్సర్ భాష, జీవన్, శివ,ప్రతాప్ రెడ్డి, మహేష్ మరియు ఆరెకల్ గ్రామ టిడిపి నాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, సచివాల సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




# దివ్యాంగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్తాం.

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతిభావంతుల, వయోవ ృద్ధుల సహాయ సంస్థ కార్పొరేషన్ చైర్మన్ జి నారాయణస్వామి ని డిజేబుల్డ్ రైట్స్ వెలేఁరే అసోసియేషన్ ఏపీ (డి ఆర్ డబ్ల్యు ఏ/ఏపీ) వ్యవస్థాపక అధ్యక్షులు డిపి మస్తాన్ వలి మర్యాదపూర్వకంగా కమిటీ సభ్యులతో కలసి డిజేబుల్డ్ రైట్స్ వెలేఁరే అసోసియేషన్ ఏపీ ఆధ్వర్యంలో చేస్తున్న సేవా కార్యక్రమాలను, కర్నూలు ఉమ్మడి జిల్లాలో ఉన్న దివ్యాంగుల సమస్యలను ఆయన ద ృష్టికి తీసుకుని వెళ్లడం జరిగినది. దివ్యాంగుల సమస్యలను ప్రభుత్వం ద ృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరిస్తామని ఆయన హామీ ఇవ్వడం జరిగినది. డిజేబుల్డ్ రైట్స్ వెలేఁరే అసోసియేషన్ ఏపీ చేస్తున్న సేవ కార్యక్రమాలను గుర్తించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వికలాంగుల చట్టం 2016 సెక్షన్ 51(2) గుర్తింపు పొందిన సర్టిఫికెట్ ను కర్నూలు ఉమ్మడి జిల్లా వికలాంగుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రయిస్ ఫాతిమా దివ్యాంగులకు సేవలు అందించుటకు కేటాయించడం జరిగినది. ఆ సర్టిఫికెట్ను వికలాంగుల సంక్షేమ శాఖ కార్పొరేషన్ చైర్మన్ జి నారాయణస్వామి చేతుల మీదుగా కమిటీ సభ్యులకు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో డిజేబుల్డ్ రైట్స్ వెలేఁరే అసోసియేషన్ ఏపీ వైస్ ప్రెసిడెంట్ కిరణ్ కుమార్, డిజేబుల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జహీరుద్దీన్, సమాజ సేవకులు శ్రీ నారాయణ , నంద్యాల జిల్లా హ్యూమన్ రైట్స్ ఆంటీ కరెక్షన్ ఉమెన్ వింగ్ చైర్మన్ వహీదా , సభ్యులు ఎల్లయ్య, వినోద్ తదితరులు పాల్గొన్నారు.



# ఎన్టీఆర్ షాదిఖాన నందు కొత్త డిజిటల్ స్మార్ట్ రైస్ కార్డ్స్ పంపిణీ.





**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల జిల్లా పట్టణంలోని ఎన్టీఆర్ షాదీ ఖానా నందు ప్రతిష్టాత్మకంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కొత్త డిజిటల్ స్మార్ట్ రైస్ కార్డ్స్ పంపిణీ కార్యక్రమం గౌరవనీయులైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మరియు మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ చేతుల మీదుగా లబ్దిదారులకు రైస్ కార్డులను పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టరు శ్రీయుత సి. విషు? చరణ్ ఐఏఎస్ పాల్గొనడం జరిగినది. గౌరవ మంత్రి మాట్లాడుతూ ఈ నూతన రేషన్ కార్డుల వలన ప్రజా పంపిణీ వ్యవస్థలో ఎలాంటి అక్రమాలు జరుగకుండా నివారించవచ్చునని తెలిపినారు. తదుపరి గౌరవ జాయింట్ కలెక్టరు సి. విషు? చరణ్, ఐఏఎస్ నంద్యాల జిల్లాకు 5,32,570 క్యూ ఆర్ కోడ్ ఆధారిత స్మార్ట్ రైస్ కార్డ్స్ మంజూరు ఐనవని, వాటి పంపిణీ కార్యక్రమం జిల్లా వ్యాప్తముగా సచివాలయ సిబ్బంది ద్వారా సంబందిత కార్డుదారులకు పంపిణీ ప్రారంభం అయ్యిందని, రాష్ట ప్రభుత్వం స్మార్ట్ గవర్నన్స్ భాగంగా ఆధునిక సాంకేతికతో ఎక్కడా ఎటువంటి అవకతవకాలకు ఆస్కారము లేకుండా తయారు చేయడం జరిగినదని తెలిపారు . రాష్టంలో ఎక్కడి నుంచైనా రేషన్ సరుకులను తీసుకొనే వేసలుబాటు కల్పించడం జరిగినదని తెలిపారు. పారదర్శకత, అవినీతికి ఆస్కారము లేకుండా సరుకుల పంపిణీ చేయడం జరుగుతుందని, దీని ద్వారా ప్రజా పంపిణీ వ్యవస్థ సమర్ధవంతంగా లబ్ది దారులకు అనుకూలంగా మారినదని జిల్లా జాయింట్ కలెక్టరు తెలుపడమైనది. తదుపరి లబ్ది దారులకు రైస్ కార్డులు పంపిణీ చేయడం జరిగినది. ఈ సమావేశంలో అధికారులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన సూపర్ జి.ఎస్.టి సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా గతంలో వున్న జిఎస్టి 4 శ్లాబ్ ల నుండి 2 శ్లాబ్ లకు తగ్గించి అనగా 5% మరియు 18% లపై వినియోగదారులకు అవగాహన కల్పించడమైనది. ఈ కార్యక్రమంలో నంద్యాల ఆర్డిఓ సి.విశ్వనాథ్ , జిల్లా పౌర సరఫరాల అధికారి జె. రవి బాబు , నంద్యాల మునిసిపల్ కమీషనర్ శేషన్న , నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మెన్ జి.హరి బాబు , జిల్లా జి ఎస్ టి అధికారులు, తహశీల్దార్ నంద్యాల (అర్బన్) పి. సత్య శ్రీనివాసులు మరియు కె ఎల్ వి ప్రసాద రావ్, ఉప తహశీల్దారు (సి ఎస్) నంద్యాల వారు పాల్గొన్నారు.





# గురురాజ్ దేశాయి పుట్టినరోజు వేడుకలు



### భారతీయ జనతా పార్టీ నాయకులు

**నందవరం పల్లె వెలుగు అక్టోబర్ 1,** ఎమ్మిగనూరు నియోజకవర్గంలో నందవరం భారతీయ జనతా పార్టీ నాయకులు,ఆత్మ నిరరే భారత్ అభియాన్ సంకల్ప్ కర్నూల్ జిల్లా కో కన్వీనర్ గురురాజ్ దేశాయి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి.మండల కేంద్రమైన నందవరంలో బాణా సంచి కాల్చి భారీ కేక్ కట్ చేసి నాయకులు కార్యకర్తలు,అభిమానులు శుభాకాంక్షలు తెలిపి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ నా పుట్టినరోజు సందర్బంగా నాకు శుభాకాంక్షలు తెలిపిన నాయకులకు,కార్యకర్తలకు,ప్రతి ఒక్కరికి క ృతజ్ఞతలు తెలిపారు.జిల్లా కార్యదర్శి దయ సాగర్,19 వార్డు ఇంచార్జ్,భాస్కర్ శిల్పి మాజీ జిల్లా ఉపాధ్యక్షులు బి ఎలా నారాయణ,గాజులు సురేంద్ర,ఖాసీం నాయుడు,లోకేష్,నాగలదిన్నె భీమేష్,మాజీ సర్పంచ్ రామన్న గౌడ్,దేశాయి యూత్ సభ్యులు కాసీం,తోట పాండు,కె.శివ,మైనారిటీ నాయకులు అబ్దుల్లా,గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు



# జిల్లాకు ఒక రాష్ట్ర స్థాయి స్వచ్ఛ ఆంధ్ర అవార్డు

### 51 జిల్లాస్థాయి స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు.
### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.

**పల్లె వెలుగు నంద్యాల.** రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన "స్వఛ్ఛ ఆంధ్ర అవార్డ్స్ 2025" లో నంద్యాల జిల్లాకు ఒక రాష్ట్రస్థాయి అవార్డు, 51 జిల్లాస్థాయి అవార్డులు లభించాయని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి బుధవారం మీడియా సమావేశంలో తెలిపారు. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ స్వరా?ంధ్ర %--% స్వఛ్ఛఆంధ్ర (ఎస్ ఏ ఎస్ ఏ) కార్యక్రమం కింద రాష్ట్రంలో తొలిసారిగా సమగ్ర పరిశుభ్రతా సర్వే నిర్వహించి ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ, ప్రజా ప్రదేశాల పరిశుభ్రత, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం, ఆర్ ఆర్ ఆర్ (%=వ౦బవెవ, =వబంవ, =వవెవెశ్రీవ%) వంటి స్థిరమైన ఆచరణల్లో విశిష్ట ప్రతిభ కనబరిచిన సంస్థలకు అవార్డులు కేటాయించారని వివరించారు. జిల్లావ్యాప్తంగా 24 విభాగాల్లో స్వఛ్ఛ ఆంధ్ర అవార్డుల కోసం స్వీయ మదింపు ( సెల్ఫ్ అసెస్మెంట్) నిర్వహించగా, రాష్ట్రస్థాయి బ ృందాలు పరిశీలించి అవార్డులను ప్రకటించాయని కలెక్టర్ తెలిపారు. ఇందులో "మన ఊరు – మన గుడి – మన బాధ్యత" స్వఛరేద సంస్థ రాష్ట్రస్థాయి అవార్డు పొందగా, జిల్లాస్థాయిలో 51 అవార్డులు లభించాయని తెలిపారు. మొత్తం వ్యవస్థను ఎస్ ఏ ఎస్ ఏ పోర్టల్ మరియు మొబైల్ యాప్ ద్వారా పూర్తిగా డిజిటల్ విధానంలో పారదర్శకంగా నిర్వహించారని కలెక్టర్ వివరించారు. ఈ అవార్డులు స్వఛ్ఛ మున్సిపాలిటీలు, స్వఛ్ఛ గ్రామపంచాయతీలు, స్వఛ్ఛ పాఠశాలలు, స్వఛ్ఛ ఆసుపత్రులు, స్వఛ్ఛ కార్యాలయాలు, స్వఛ్ఛ రైతు బజార్లు, స్వఛ్ఛ బస్ స్టేషన్లు, స్వఛ్ఛ పరిశ్రమలు వంటి విభాగాలకు ప్రకటించారన్నారు.

ఈనెల 6వ తేదీన నంద్యాల జిల్లా కేంద్రంలో అవార్డు విజేతలను ఘనంగా సన్మానించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఇన్చార్జ్ మంత్రి, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు హాజరుకానున్నారని తెలిపారు. అలాగే జిల్లాకు సంబంధించిన రాష్ట్రస్థాయి విజేతలు, జిల్లాస్థాయి అవార్డు విజేతల పూర్తి వివరాలు ప్రజలు ఎస్ ఏ ఎస్ ఏ పోర్టల్ (%ట్టిజూం://ఖఖ.ఖజూ.స్త్రశీజ.అఅ%/) ద్వారా డౌన్లోడ్ చేసుకోవచ్చని స్పష్టం చేశారు. "స్వఛ్ఛఆంధ్ర అవార్డ్స్ విజేతలు అందరికీ ఆదర్శంగా నిలుస్తారు. మనమందరం శుభ్రత పట్ల కట్టుబడి, స్వరా?ంధ్ర %--% స్వఛ్ఛ ఆంధ్ర ఉద్యమాన్ని మరింత బలపరిచేందుకు క ృషి చేయాలి" అని కలెక్టర్ రాజకుమారి గణియా పిలుపునిచ్చారు. రాష్ట్ర స్థాయిలో "మన ఊరు %--% మన గుడి %--% మన బాధ్యత" స్వఛరేద సంస్థ అవార్డు పొందిందని, జిల్లాస్థాయిలో 51 విభాగాల్లో అవార్డులు లభించాయని కలెక్టర్ పేర్కొన్నారు. వీటిలో

స్వచ్ఛ గ్రీన్ అంబాసిడర్స్ (5): జూపాడుబంగ్లా, పాణ్యం, కోయిలకుంట్ల, బనగానపల్లి, ఉయ్యాలవాడ మండలాలు.స్వచ్ఛత ఎన్జీవోలు (2): మహమ్మద్ రఫీ సోషల్ ఎన్జీవో, నంద్యాల నవనిర్మాణ సమితి. స్వచ్ఛత బెస్ట్ వారియర్స్ (5): నంద్యాల, డోన్, నందికొట్కూరు, ఆళ్లగడ్డ, ఆత్మకూరు మున్సిపాలిటీలు. స్వచ్ఛఅంగన్వాడీలు (5): బండి ఆత్మకూరు, బొల్లవరం, చిన్నవంగలి, కాకనూరు, యాలూరు.

**స్వచ్ఛబస్ స్టేషన్: కోయిలకుంట్ల.** స్వచ్ఛప్రభుత్వ కార్యాలయాలు (3): నీటి యాజమాన్య సంస్థ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం నంద్యాల, జలవనరుల శాఖ నంద్యాల. స్వచ్ఛ గ్రామపంచాయతీలు (5): బనగానపల్లి, కోయిలకుంట్ల, కౌలురూ, పాండురంగాపురం, పాణ్యం. స్వచ్ఛ ఆసుపత్రులు (3): బనగానపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, డోన్ ఏరియా ఆసుపత్రి, గవర్నమెంట్ అర్బన్ డెవలప్మెంట్ ఆసుపత్రి బనగానపల్లి. స్వచ్ఛ హాస్టల్స్ (4): సోషల్ వెలేరే బాలికల హాస్టల్ జూపాడుబంగ్లా, ప్రభుత్వ బీసీ బాలుర వసతిగృహం గడివేముల, పోస్ట్ మెట్రిక్ బాలుర వసతిగ ృహం నంద్యాల, జిటిడబ్ల్యూ ఆశ్రమ స్కూల్ గర్ల్స్ సున్నిపెంట. స్వచ్ఛ పరిశ్రమలు (2): జయ జ్యోతి సిమెంట్ బనగానపల్లి, అగ్రి సోల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఉడుములపాడు (డోన్). స్వచ్ఛపరిశ్రమలు (ఎం ఎస్ ఎం ఈ) (3): ప్రేసీ ఫాస్ట్ ప్రైవేట్ లిమిటెడ్ బేతంచర్ల, నీలకంఠేశ్వర సీడ్ కార్పొరేషన్ చాబోలు, ఓం దుర్గా రైస్ మిల్ నందిపల్లె. **స్వచ్ఛ మున్సిపాలిటీ: నంద్యాల.** స్వచ్ఛ రెసిడెన్షియల్ స్కూల్: ఏపీ ఎస్డబ్ల్యూ ఆర్ఎస్ బాయ్స్ జూపాడుబంగ్లా. **స్వచ్ఛరైతు బజార్: బనగానపల్లి రైతు బజార్.** స్వచ్ఛ పాఠశాలలు (5): మండల ప్రజా పరిషత్ ఎస్టీ స్కూల్ ఉమ్మాయిపల్లి, మండల ప్రజా పరిషత్ స్కూల్ దుద్యాల, పీఎం శ్రీ జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ కొణిదెల, ఏపీ మోడల్ స్కూల్ రుద్రవరం, జడ్.పి.హెచ్.ఎస్ గర్ల్స్ హైస్కూల్ కోయిలకుంట్ల. స్వచ్ఛవిలేజ్ ఆర్గనైజేషన్లు (5): బన్నూరు, బుక్కాపురం, ఉంగరాని కుండ్ల, సిరివెళ్ల, వడ్లరామాపురం.



## కష్టం తిలక్‌వర్మది క్రెడిట్ జగన్‌ది..!

నవ్విపోదురు గాక నాకేంటి... అన్నట్టుగా వైసీపీ సోషల్ మీడియా వ్యవహారం ఉంది. గిట్టనివారిపై బూతు పోస్టులు పెట్టడమైనా, వైసీపీ అధినేత జగన్‌ను ఆకాశానికి ఎత్తేసేలా లేనిపోని గొప్పలకు పోవడమైనా.. ఏదైనా సరే తనకు తానే సాటి! తాజాగా జగన్‌ను కీర్తించే క్రమంలో ఆయన పరువు తీసేలా తప్పులో కాలేసింది. పాకిస్థాన్‌తో జరిగిన ఆసియా కప్ ఫైనల్లో తెలుగు యువ క్రికెటర్ తిలక్ వర్మ 69 పరుగులతో అదుతేంగా రాణించి భారత్ విజయంలో కీలక పాత్ర పోషించిన సంగతి తెలిసిందే. ఈ సందరాన్నే ఉపయోగించుకుని ఆసియా కప్ హీరో తిలక్ వర్మ క్రెడిట్‌ను జగన్ ఖాతాలో వేసేలా ఫేక్ ప్రచారానికి తెరలేపి అభాసుపాలైంది. తిలక్ వర్మను జగనే ప్రోత్సహించారని, దేశానికి గొప్ప క్రికెటర్‌ను అందించారని వైసీపీ సోషల్ మీడియా ఎలివేట్ చేసింది. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 2023 డిసెంబరులో ప్రారంభమైన 'ఆడుదాం ఆంధ్రా'లో తిలక్ వర్మకు అవకాశం ఇచ్చారని ఓ పోస్టు పెట్టారు. అంతటితో ఆగకుండా ముఖ్యమంత్రి హోదాలో జగన్.. తిలక్‌వర్మకు షీల్డ్ ఇస్తున్నట్లుగా కూడా ఫొటో కూడా జత చేశారు.

ఇక్కడే వైసీపీ సోషల్ మీడియా అడ్డంగా దొరికిపోయింది. చూడటానికి తిలక్ వర్మ పొడుగ్గా ఉంటారు. తిలక్‌వర్మ ఎత్తు 5 అడుగులా 11 అంగుళాలు. అతడు జగన్ కంటే ఎత్తుగా ఉంటారు. జగన్ ఎత్తు 5 అడుగులా 4 అంగుళాలు మాత్రమే. కానీ ఫొటోలో తేడా కొడుతోంది! జగన్ పక్కన నిల్చున్న తిలక్ వర్మ ఆయన కంటే పొట్టిగా కనిపిస్తున్నారు! పొడుగ్గా ఉన్న మనిషి పొట్టిగా ఎలా మారారు?

# రైతులకు జీఎస్టీ తగ్గింపు పై అవగాహన కార్యక్రమం

### పెద్ద తుంబలం గ్రామంలో జీఎస్టీ తగ్గింపు పై రైతులకు అవగాహన.
### మండల వ్యవసాయ అధికారి సుధాకర్.



**ఆదోని పల్లె వెలుగు అక్టోబర్ 1** కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు గడిచిన వారం రోజుల నుండి వివిధ శాఖల ద్వారా ప్రజలకు జీఎస్టీ తగ్గింపు సంస్కరణ లో భాగంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి ఇందులో భాగంగా వ్యవసాయ శాఖ వారు ఈరోజు ఆదోని మండలంలోని అన్ని రైతు సేవ కేంద్రాలలో జీఎస్టీ తగ్గింపు సంస్కరణ అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందరరేగా మండల వ్యవసాయ అధికారి బి వి జి సుధాకర్ పెద్ద తుంబలంలో పాల్గొని జీఎస్టీ సంస్కరణలు వ్యవసాయ రంగానికి ఎంతో ఊరటం ఇచ్చాయని తెలియజేసి, వ్యవసాయ రంగంలో ట్రాక్టర్ మరియు వ్యవసాయ యంత్రాలపై 12% మరియు 18% పన్నును 5% కు తగ్గించడం రైతు సోదరులకు పెద్ద వరంగా నిలిచిందని తెలియజేశారు. ఉద్యాన శాఖ అధికారి రఘువరన్ మాట్లాడుతూ ఉద్యాన శాఖ ద్వారా అందించే స్ప్రింక్లర్స్ మరియు డ్రిప్పు పరికరాలపై కూడా జీఎస్టీ తగ్గింపు వర్తిస్తుందని తెలియజేశారు. అదేవిధంగా శ్రీమతి వరలక్ష్మి, కమర్షియల్ టాక్స్ అసిస్టెంట్ కమిషనర్ మరియు రమణారెడ్డి, కమర్షియల్ టాక్స్ డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ అన్ని రకాల వినియోగ వస్తువులపై తగ్గిన జీఎస్టీ గురించి వివరంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి, సతీష్, ఎం.ఐ.ఏ.ఓ.సౌమ్య, గ్రామ వ్యవసాయ సహాయకులు, వెంకటేష్ మరియు రైతు సోదరులు పాల్గొనడం జరిగింది.

## కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

### గూడూరు మండల టిడిపి కన్వీనర్ సురేష్



**గూడూరు పల్లెవెలుగు అక్టోబర్ 1** రాష్ట్రంలో ప్రజలకు న్యాయం జరగాలంటే కూటమి ప్రభుత్వం సాధ్యమవుతుందని టిడిపి మండల కన్వీనర్ సురేష్ అన్నారు బుధవారం మండలంలోని వైఖానాపురం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపు 68 లక్షల పింఛన్ల దారులు ఉన్నారని ప్రతి నెల వారికి దాదాపు ఎనిమిది వేల కోట్లు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు ఎన్టీఆర్ భరోసా కింద 4000 రూపాయలు దివ్యాంగులకు 6000 కిడ్నీ కాలే సీఎం ఉన్నవారికి అలాగే పూర్తిగా అంగన్వాకల్యం ఉన్నవారికి 15 వేల రూపాయలు అందించడం జరుగుతుంది అన్నారు సూపర్ సిక్స్ సూపర్ హిట్ భాగంగా రైతులకు సుఖీభవ కింద 7వేల రూపాయలు అదేవిధంగా సూపర్ హిట్ సూపర్ సేవింగ్స్ ద్వారా 15 వేల రూపాయలు జీఎస్టీ ద్వారా ఆదా చేపడుతుందని తెలిపారు అలాగే మెగా డీఎస్సీ ద్వారా 16,3 47 మంది కి ఉపాధ్యాయ ఉద్యోగాలు కల్పించిన ఘనత నారా చంద్రబాబు నాయుడుకి దక్కుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సాగునీటి సంఘం అధ్యక్షుడు మహేశ్వర్ రెడ్డి టిడిపి నాయకులు గురుస్వామి ప్రకాష్ రామాంజనేయులు చిన్నా రంగయ్య సోమినాథ్ రెడ్డి రంగయ్య నాయకులు మరియు బూత్ ఇన్చార్జీలు కస్టర్ ఇన్చార్జిలు సచివాల సిబ్బంది పాల్గొన్నారు

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఒడ్డు లక్ష్మీదేవి...



**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక** నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గం లోని గడివేముల మండలం పరిధిలో పెసరవాయి గ్రామంలో ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరిత రెడ్డి ఆదేశాల మేరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ టిడిపి నాయకురాలు ఒడ్డు లక్ష్మీ దేవి( స్టేట్ అగ్రికల్చర్ డైరెక్టర్, ఒకటో తేదీ కావడంతో పెన్షన్ పంపిణీ కార్యక్రమం పాల్గొన్న ఆమె మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పేదలకు ఒక వరం లాంటిది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ప్రతిష్టాత్మంగా చేపట్టిన సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్, కూటమి ప్రభుత్వము ఏర్పడిన తర్వాత సూపర్ సిక్స్ హామీలన్నీ పూర్తి చేసిన ఘనత కేవలం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మహిళలకు శ్రీ శక్తి( ఉచిత బస్సు ప్రయాణం) కార్యక్రమం చేపట్టి అందులో పూర్తిగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సక్సెస్ కావడంతో మహిళలందరూ కూటమి ప్రభుత్వానికె దక్కుతుందని ఆమె తెలిపారు, ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు గ్రామ సచివాలయ సిబ్బంది గ్రామ టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు..

## ఎస్ఆర్బిసి కాలువ నందు గుర్తు తెలియని మగ శవం లభ్యం.

### విచారణ చేపట్టిన గడివేముల పోలీసులు..





**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక** నంద్యాల జిల్లా గడివేముల మండల పరిధిలో గడిగరేవుల ఊరి బయట నుండి గోరుకల్లు కు పోవు ఎస్ఆర్బిసి కాల్వ లో బోగేశ్వరం వెనక వైపు జారుడు బండ ప్రదేశం వద్ద నందు బుధవారం మధ్యాహ్నం 03.00 గంటలకు ఒక గుర్తు తెలియని మగ శవం కొట్టుకొని రావడము జరిగిందని పొలాలకు వెళ్ళే రైతులు, కూలీలు గమంచించి స్థానిక గడిగరేవుల వీఆర్వో బండపల్లి వెంకట క ృషు?డు మరియు గడివేముల మండల పోలీసులు కు సమాచారం ఇవ్వగా అక్కడికి వెళ్ళి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సదరు గుర్తు తెలియని మగ వ్యక్తి శవం వయస్సు సుమారు 35 నుండి 40 సం. ల వరకు ఉండి , ముదురు నీలం రంగు షార్ట్ ధరించి ఉండి, పిల్లి గడ్డం ఉండి, తల పైన పొడవాటి రింగుల జుట్టు ఉండి సుమారు 3 నుండి 7 రోజుల కిందట చనిపోయినట్లుగా ఉండి, శవం ఎడమ చేతి పైన "గులాం తంద్రాళి"పచ్చ బొట్టు ఉన్నది, శవం అక్కడి నుండి నంద్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించి భద్రపరచడం జరిగింది మరియు గడిగరేవుల వీఆర్వో వెంకట క ృషు?డు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గుర్తు తెలియని మగ శవం కింద కేసు నమోదు చెయ్యడం జరిగింది. మండల పరిసర ప్రాంతాల్లో, ఇతర గ్రామాల్లో పోలీస్ స్టేషన్లు పరిధి లో ఏమైనా పురుషులు తప్పిపోయినట్లు కేసులు నమోదు అయి ఉంటే వెంటనే గడివేముల పోలీస్ స్టేషన్ ఎస్. ఐ సి సి నాగార్జున రెడ్డి సమాచారం అందించగలరని తెలిపినారు.

# యువకులు క్రీడలలో ముందుండాలి

## మార్కెట్ మాజీ చైర్మన్ దేశాయ్ మాధవరావు



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు అక్టోబర్1** యువకులు క్రీడలలో బాగా రాణించాలని టిడిపి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ మాధవరావుదేశాయ్ తెలిపారు.నందవరం మండల కేంద్రంలో దసరా సందరరేగా కబడ్డీ పోటీలను నిర్వహించారు.ఆయన బుధవారం కబడ్డీ పోటీలను ప్రారంభించారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడారు.యువకులలో క్రీడాసూర్తేని నింపడం కొరకు పోటీలను నిర్వహించినట్లు తెలిపారు.టోర్నమెంటుకు నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి 30 జట్లు పాల్గొన్నట్లు తెలిపారు.పట్టుదలతో ఆడి విజయం సాధించాలని జట్ల సభ్యులకు తెలిపారు.మొదటి విజేతకు 10116,రెండవ విజేతకు 5116,మూడవ విజేతకు 3116 ప్రైజ్ మనీ ఇస్తున్నట్లు చెప్పారు.టిడిపి మండల కార్యదర్శి లక్షప్ప,రేషన్ షాప్ డీలర్లు చాకలి మల్లికార్జున,చాకలి వెంకటేష్,బి.మోహన్, తెలుగు ఈరన్న,వడ్డీగిరి నరసింహులు,చాకలి శ్రీనివాస్,చాకలి పంపయ్య,నజీర్,వంకగడ్డ వలి, సల్మాన్,దావీద్ పాల్గొన్నారు.



## అక్టోబర్ 03 న జరిగే గ్రామ సభను విజయవంతం చేయండి

### - బద్వేల్ నియోజక వర్గం జనసేన నాయకులు నందకుమార్, శీలంశెట్టి లక్షుమయ్య



**పోరుమామిళ్ల అక్టోబర్ 1 (పల్లె వెలుగు)** అక్టోబర్ 3న స్థానిక గ్రామ పంచాయతీలో గ్రామసభ నిర్వ హించడం జరుగుతుందని జనసేన నాయకుడు నందకుమార్,శీలం శెట్టి లక్షుమయ్య జనసేన కార్యాలయంలో బుధవారం విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గ్రామసభలో పంచాయితీకి కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులు దుర్వినియోగం కాకుండా అభివ ృద్ధి చేసుకొనేలా గ్రామ ప్రజలు అందరూ ఒక చోటకు చేరి చర్చించడం జరుగుతుంది అన్నారు. అభివ ృద్ధి పైన ప్రజలకు పారదర్శకత కలిగేలా ప్రజలందరూ ఈ గ్రామ సభకు హాజరు కావాలి అన్నారు. అలాగే మండలంలోని జనసైనికులు అందరూ కూడా ఆరోజు జరిగే గ్రామ సభకు హాజరుకావాలని,సభను విజయవంతం చేయాలని నందకుమార్ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆరోగ్యకర మహిళ శక్తివంతమైన కుటుంబానికి పునాది.



**రుద్రవరం.పల్లె వెలుగు :** కుటుంబంలో స్త్రీలు ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబాలు మొత్తం శక్తివంతంగా వ ృద్ధి చెందుతాయని ఆలమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇంచార్జ్ వైద్యాధికారి డాక్టర్ భాగ్యలక్ష్మి తెలిపారు. బుధవారం మండలంలోని ముత్తలూరు మరియు చిత్రేనిపల్లె గ్రామాలలో జరిగిన స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ మహిళలు అనుదినం గంపెడు ఇంటి బాధ్యతలతో , పిల్లలను సకాలంలో స్కూళ్లకు కాలేజీలకు పంపే హడావుడి వ్యవహారాలతో సతమతమౌతుంటారు. అందువల్ల సరైన పోషకాహారం నిరీ?త సమయాలలో తీసుకోలేక తమ ఆరోగ్య విషయం లో నిర్లక్ష్యం ప్రదర్శిస్తారని తద్వారా కొన్ని శారీరక మానసిక వ్యాధుల బారిన పడతారని కొన్ని ముందస్తు ఆరోగ్య పరీక్షలు చేయించుకుని శారీరక మానసిక రుగ్మతలు ఏమైనా గుర్తిస్తే వాటికి సకాలంలో చికిత్సలు చేయించుకుంటే మహిళలు ఆరోగ్యంగా ఆనందంగా ఉండి తమ కుటుంబాలను శక్తివంతంగా తీర్చిదిద్దుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ రత్నాలు, హెల్త్ సూపర్వైజర్ రసూల్, సిహెచ్ ఓ లు సుస్మిత, రాజేశ్వరి ఏ ఎన్ ఎంలు ఆశాలు పాల్గొన్నారు.

## బిలకలగూడూరు గ్రామంలో గ్రామసభ ఆంధ్రప్రదేశ్ రీసర్వే ప్రాజెక్టు గురించి అవగాహన.

**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక** నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గంలోని బిలకల గూడూరు గ్రామంలో గడివేముల తాసిల్దార్ వెంకటరమణ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి గ్రామ సచివాలయం ముందు గ్రామసభ నిర్వహించడం జరిగింది . ఈ సమావేశంలో గ్రామానికి సంబంధించిన అభివ ృద్ధి పనులు కార్యక్రమాలపై చర్చించి తీర్మానం చేయడం జరిగింది. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ రీ సర్వే ప్రాజెక్ట్ (భూమిని తిరిగి సర్వే చేసే ప్రాజెక్ట్). ఇవి కాకుండా, రాష్ట్రానికి చెందిన నీటిపారుదల, పర్యావరణ పరిరక్షణ, మరియు వ్యవసాయ సంబంధిత అనేక ప్రాజెక్టులు కూడా ఉన్నాయి.

**ముఖ్యమైన ప్రాజెక్టులు:**నాగార్జునసాగర్-శ్రీశైలం టైగర్ రిజర్వ్: ఇది భారతదేశంలోనే అతిపెద్ద టైగర్ రిజర్వ్‌లలో ఒకటి. పులులను సంరక్షించడం దీని ముఖ్య లక్ష్యం. ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ రాష్ట్రంలో సూక్ష్మ నీటిపారుదల వ్యవస్థలను ఏర్పాటు చేయడానికి ఈ ప్రాజెక్ట్ చేపట్టింది అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్,సర్వేయర్,విఆర్ఓ, సచివాలయ ఇతర అధికారులు గ్రామ టిడిపి నాయకులు ప్రజలు పాల్గొన్నారు..



## ప్రధాని నరేంద్ర మోదీ కర్నూలు పర్యటన: భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ విక్రాంత్ పాటిల్



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అక్టోబర్ 16వ తేదీన ఉమ్మడి కర్నూలు జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐ.పి.యస్ బుధవారం సాయంత్రం భద్రతా ఏర్పాట్లను విస్త ృతంగా పరిశీలించారు. ప్రాథమిక సమాచారం మేరకు, ప్రధాని నంద్యాల జిల్లాలోని శ్రీశైలంలో మల్లికార్జున స్వామిని దర్శించుకున్న అనంతరం, కర్నూలు పట్టణంలో జీఎస్టీ సంస్కరణలపై రోడ్ షో నిర్వహించనున్నారు.ఈ నేపథ్యంలో, జిల్లా ఎస్పీ భద్రతా ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్, హెలిప్యాడ్ ఏర్పాట్లపై ప్రత్యేక ద ృష్టి సారించారు. ముఖ్యంగా ఏపీఎస్పీ 2వ బెటాలియన్, సిల్వర్ జూబ్లీ కళాశాల, గవర్నమెంట్ ఫర్ మెన్ కళాశాల (బి-క్యాంపు), నంద్యాల చెక్ పోస్టు, క ృషా?నగర్ హైవే, జోహారాపురం రోడ్డు, కర్నూలు పాతబస్తీ ప్రాంతాలలో ఆయన క్షుణ?ంగా పర్యటించారు.ఈ సందరరేగా జిల్లా పోలీసు అధికారులకు ఎస్పీ పలు కీలక సూచనలు, సలహాలు అందించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట భద్రతా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా, క ృష?మోహన్, కర్నూలు డీఎస్పీ జె. బాబు ప్రసాద్, సిఐలు తేజమూర్తి, కేశవరెడ్డి, విక్రమసింహా, శేషయ్య, నాగరాజారావు, మన్సురుద్దీన్, శ్రీధర్, ఆర్.ఐలు జావేద్, నారాయణ సహా పలువురు ఎస్సైలు పాల్గొన్నారు.

## అటవీ సంరక్షణ వన్యప్రాణుల సంరక్షణ పై అవగాహన.



**రుద్రవరం.పల్లె వెలుగు :** డిప్యూటీ డైరెక్టర్ ఎన్ ఎస్ టి ఆర్ నంద్యాల మరియు చలమరేంజ్ ఆఫీసర్ ఉదయ దీప్ ఆదేశాల మేరకు వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు పెద్ద కంబలూరు సెక్షన్ ఆఫీసర్ కిషోర్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ చెలమ రేంజ్ లోని పెద్ద కంబలూరు , డి కొట్టాల, ఎల్లావత్తుల, శ్రీరంగాపురం ,కోటకొండ మహాదేవపురం గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి అటవీ మరియు వన్యప్రాణుల చట్టాల పై ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. అక్రమంగా అడవిలోకి ప్రవేశించడం చెట్లు నరకడం వన్య ప్రాణులను వేటాడిన , అడవి లో పశువులను మేపడం వంటి పనులు చేస్తే అటవీ చట్టాల తో కఠినంగా శిక్షించబడుదురు అని హెచ్చరించడమైనది. అలాగే అడవికి దగ్గరలో ఉన్న గ్రామాలలో హెచ్చరికలు పోస్టర్ల ద్వారా గ్రామ ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. ప్రొటెక్షన్ లో భాగంగా అటవీ సంపద అయినా వెదురు అక్రమంగా తరలిపోకుండా నాకాబంది నిర్వహిస్తూ చెక్ పోస్ట్ ల లో మరియు అనుమానాస్పద ప్రదేశాల లో వాహనాలు తనిఖీ చేయడం కూడా జరుగుతుందన్నారు. కావున మన అడవి సంపదను కాపాడుకొనుటకు ప్రజలు కూడా అటవీ శాఖకు సహకరించాలని ప్రజలను కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్, విజయవర్ధన్,బీట్ ఆఫీసర్లు రామారావు, నాగప్ప తదితరులు పాల్గొన్నారు.




## మహర్నవమి సందర్భంగా ప్రత్యేక హోమాలు.

### శ్రీ వాసవి దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు.



**రుద్రవరం.పల్లె వెలుగు :** రుద్రవరం శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో అమ్మవారికి వైభవోపేతమైన అలంకరణ చేసి, ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలను గంగిశెట్టి తిమ్మయ్య మరియు వారి కుటుంబ సభ్యులు దాతలుగా వ్యవహరించి నిర్వహించారు. ఈ వేడుకలో భాగంగా ఉదయం నుంచి ఆలయంలో పవిత్రమైన పూజా కార్యక్రమాలు జరిగాయి. వీటిలో గణపతి హోమం, నవగ్రహ హోమము, దేవి మూలమంత్ర హోమము, ఆవాహిత హోమాలు, చండీ హోమం, పూరా?హుతి, మహా మంగళహారతి వంటివి నిర్వహించబడ్డాయి. ఈ పూజలలో నిర్వహించిన చండీ హోమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దుర్గా సప్తశతిలోని 700 శ్లోకాలతో అమ్మవారిని అగ్ని రూపంలో ఆరాధించే ఈ హోమం అత్యంత శక్తివంతమైనదిగా భావిస్తారు. ముఖ్యంగా లోక కల్యాణం, కుటుంబాలలో సుఖశాంతులు, శత్రువులపై విజయం, ఆరోగ్యం, ఐశ్వర్యం సిద్ధించడం కోసం ఈ హోమాన్ని నిర్వహిస్తారు. ఈ హోమం నిర్వహణతో దేవస్థానం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ వేడుకలో ఆర్యవైశ్య సంఘం నాయకులు, సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సంఘం ప్రెసిడెంట్ చోళవేటి సూర్యనారాయణ, కోశాధికారి పెరుమాళ్ళ నరసింహయ్య, కార్యదర్శి పాలూరు సుబ్రహ్మణ్యంతో పాటు కమిటీ సభ్యులు మరియు యువజన సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకుని ఆమె ఆశీస్సులు పొందారు.అమ్మవారి దర్శనం కోసం వచ్చిన భక్తులందరికీ దేవస్థానం తరఫున అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. భక్తులు పవిత్రంగా పూజలు వీక్షించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించి, అన్నదానంలో పాల్గొని అమ్మవారి క ృపకు పాత్రులయ్యారు.

## సి బెలగల్ పోలీస్ స్టేషన్లో ఆయుధ పూజ



**సి.బెళగల్ పల్లె వెలుగు అక్టోబర్ 1** దసరా పండుగను పురస్కరించుకొని సి బెళగల్ పోలీస్ స్టేషన్ లో ఆయుధపూజను బుధువారం ఘనంగా నిర్వహించారు.సి బెళగల్ పోలీస్ స్టేషన్ ఎస్సై పరమేష్ నాయక్ ఆధ్వర్యంలో దసరా, పండుగను పురస్కరించుకొని భక్తిశ్రద్ధలతో వేడుకలు నిర్వహించినట్లు ఎస్సై పరమేష్ నాయక్ తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్ లోని కంప్యూటర్లు, తుపాకులు, ఇతర వస్తువులను పేద పండితుల మంత్ర ఉచ్చారణతో పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ ఏడాది మండల పరిసర ప్రాంతాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా సామరస్యమైన జీవితాన్ని ప్రజలు గడపాలని సి బెళగల్ మండల ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు ఎస్సై పరమేష్ నాయక్ ఏఎస్ఐ ఆంజనేయులు పోలీస్ సిబ్బంది సుదర్శన్ శ్రీనివాసులు చంద్రశేఖర్ క ృష? సుజాత

## రాష్ట్ర బెస్త కార్పొరేషన్ డైరెక్టర్‌గా కరిమద్దెల భాస్కర్ రావు నియామకం

### ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన నూతన డైరెక్టర్




**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బెస్త కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన కరిమద్దెల భాస్కర్ రావు కూటమి ప్రభుత్వానికి బుధవారం ఒక ప్రకటనలో క ృతజ్ఞతలు తెలియజేశారు. తనపై నమ్మకంతో కల్పించిన ఈ అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకుని, ప్రజలకు నిష్పక్షపాతంగా సేవలు అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా భాస్కర్ రావు... ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేత ృత్వంలోని కూటమి ప్రభుత్వానికి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అంతేకాకుండా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బెస్త కార్పొరేషన్ చైర్మన్ బొమ్మన శ్రీధర్ వారికి, రాష్ట్ర ప్రభుత్వ విప్, నరసాపురం ఎమ్మెల్యే, జనసేన పార్టీ మత్స్యకార విభాగం చైర్మన్ బొమ్మిడి నాయకర్ కి ఆయన పేరుపేరునా క ృతజ్ఞతలు తెలియజేశారు. మత్స్యకార వర్గాల అభ్యున్నతికి క ృషి చేస్తానని ఆయన ఈ సందరరేగా పేర్కొన్నారు.

## ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం




**ఎమ్మిగనూరు పల్లె వెలుగు అక్టోబర్ 1** విప్లవ వీరుడు సర్దార్ భగత్ సింగ్118 వ జయంతి సందరరేగా అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) ఆధ్వర్యంలో స్థానిక ఏరియా హాస్పిటల్ లో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ఏఐవైఎఫ్ మంత్రాలయం నియోజకవర్గం అధ్యక్షుడు జాఫర్ పటేల్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా ఏరియా హాస్పటల్ సూపర్ఇండెంట్ డాక్టర్ సుధా సివిల్ సర్జన్ అధినగేష్ శాంతి నర్సింగ్ హెూమ్ %ణతీ% మాలకొండయ్య %=ఖ% కంటి హాస్పిటల్ %ణతీ% హేమంత్ కుమార్ ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్ %ూ×ఖీ% జిల్లా సహాయ కార్యదర్శులు రాజీవ్. రాజు పాల్గొని ప్రసంగించారు ఈ సందరరేగా ఏరియా హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ సుధా మేడం, శాంతి నర్సింగ్ హెూమ్ డాక్టర్ మాలకొండయ్య %=ఖ% హాస్పిటల్ డాక్టర్ హేమంత్ కుమార్. ఏరియా హాస్పిటల్ సివిల్ సర్జన్ అధినగేశ్ డాక్టర్ భార్గవి మాట్లాడుతూ నేడు సమాజంలో కెరీరిజం పెరిగిపోతున్న తరుణంలో సర్దార్ భగత్ సింగ్ ఆశయ సాధనలో అసమానతలు లేని సమాజం కోసం ఏఐవైఎఫ్ గా ఉద్యమించడమే కాకుండా నిత్యం నిరుద్యోగ సమస్యలపై పోరాటాలు కొనసాగిస్తూ అత్యవసర సమయాలలో రక్తం లేకుండా ఎవరు ప్రాణాలు కోల్పోకూడదు అనే ద ృఢ సంకల్పంతో రక్తదాన శిబిరం ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం అభినందించదగ్గ విషయమని కొనియాడారు ఏఐవైఎఫ్ పిలుపు అందుకొని యువకులు ముందుకు వచ్చి స్వఛరేదంగా రక్తదాన చేయడం సమాజం పట్ల యువతకు ఉన్న బాధ్యతను తెలియజేస్తుందని వారు కొనియాడారు శ్రీనివాసులు రాజీవ్ రాజు మాట్లాడుతూ 23 సంవత్సరాల వయసులోనే భారతదేశ విముక్తి కోసం ఉరితాడు వర?మాలగా స్వీకరించి ప్రాణాలు అర్పించిన సర్దార్ భగత్ సింగ్ ను నేటి యువత ఆదర్శంగా తీసుకొని సమాజంలో పెరిగిపోతున్న అసమానతలకు వ్యతిరేకంగా మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమించి కార్పొరేట్ సంస్థల దోపిడీ నుండి ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడడం కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు, నేడు స్వాతంత్ర ఉద్యమంలో ఎలాంటి పాత్రలేని బిజెపి ప్రభుత్వం స్వాతంత్ర ఉద్యమ నాయకులను అవమానపరిచే విధంగా వ్యవహరించడమే కాకుండా ప్రభుత్వ రంగ సంస్థలను అప్పనంగా కార్పొరేట్ వ్యక్తులకు అప్పచెప్పుతుందని దీనికి వ్యతిరేకంగా సర్దార్ భగత్ సింగ్ ఉద్యమసూార్తేతో ఏఐవైఎఫ్ సమరశీల పోరాటాలు కొనసాగించాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం ప్రభుత్వ హాస్పిటల్ లో సమన్వయ సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి రక్తదాన శిబిరాన్ని సందర్శించి రక్తదాతలను ఏఐవైఎఫ్ నాయకులను అభినందిస్తూ యువత సామాజిక బాధ్యత కలిగి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ హాస్పిటల్ ఇబ్బంది శకుంతల దొరబాబు అశోక్ సీపీఐ పార్టీ నాయకులు జబ్బార్ ఏఐవైఎఫ్ మంత్రాలయం మండల కార్యదర్శి రాజు సహాయకర్యదర్శి విజయ్ ఏఐవైఎఫ్ నాయకులు మోజేష్. ఎం విజయ్ ప్రకాష్ మురళి ఇమ్మానియేల్ బీదర్ మహేంద్ర అర్జున్ రాజు హనుమంతు ఇస్మాయిల్ రంజిత్ రెడ్డి రాజు తదితరులు పాల్గొన్నారు.

## కడప జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్‌ను కలిసిన మాల మహానాడు నాయకులు



**పోరుమామిళ్ల, అక్టోబర్ 1 (పల్లె వెలుగు):** కడప జిల్లాకు కొత్త ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన గౌరవనీయులు నచికేత్ విశ్వనాథ్ గారిని మాల మహానాడు (జి. చెన్నయ్య వర్గం) నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు జ్యేష్టాది భాస్కర్, జిల్లా ఉపాధ్యక్షులు బేరీ అహరోన్, పోరుమామిళ్ల మండల అధ్యక్షులు జక్కుల కిరణ్ కుమార్, కడప నగర అధ్యక్షులు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు. మాల మహానాడు నాయకులు జిల్లా సమస్యలు, ముఖ్యంగా తమ సమాజానికి సంబంధించిన సమస్యలను ఎస్పీ ద ృష్టికి తీసుకెళ్లి, అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎప్పటికప్పుడు సహకారం అందిస్తామని ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ హామీ ఇచ్చినట్లు సమాచారం.

## మహానంది పోలీస్ స్టేషన్లలో ఆయుధ పూజ




**మహానంది, పల్లె వెలుగు** మహానంది పోలీస్ స్టేషన్లో దసరా పండుగను పురస్కరించుకొని ఆయుధ పూజను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బుధవారం మహానంది ఎస్ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయుధాలకు, రికార్డులకు, కంప్యూటర్లకు, వాహనాలకు పూజలు చేశారు. ఎస్ఐ మాట్లాడుతూ.. చెడుపై విజయం సాధించడంలో ఆయుధాలు ఎంతో ఉపకరించినందుకు కోసం ఈ పూజను సంప్రదాయ బద్ధంగా పూజారులు నిర్వహించినట్లు తెలిపారు.ఈ ఏడాది మండల పరిసర ప్రాంతాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా, సామరస్యమైన జీవితాన్ని ప్రజలు గడపాలని కోరి మండల ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ మౌలాలి, పోలీస్ సిబ్బంది శేఖర్, శేషు, మురళి, ఉసేని, మల్లికార్జున, ఓబులేసు, సలాం భాష, పాల్గొన్నారు.



# మహా నవమి రోజు రౌద్ర రూపంలో దుర్గమ్మ దర్శనం



## లొద్దిపల్లెలో కనువిందు చేసిన కరా?టక ఫైర్ బ్రాండ్ ప్రదర్శన

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** శరన్నవరాత్రి ఉత్సవాలు మండలవ్యాప్తంగా అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఈ ఏడాది దేవీ నవరాత్రులు ఒకే తిథి రెండు రోజులు రావడంతో పది రోజుల పాటు అమ్మవారు భక్తులకు దర్శనమిస్తున్నారు. బుధవారం, నవరాత్రిలో పదవ రోజు (మహా నవమి) సందర్భంగా దుర్గాదేవి శ్రీ మహిషాసురమర్దిని దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చి, అలరించింది. లొద్దిపల్లె, నన్నూరు, హుసేనాపురం, కాల్వ గ్రామాలలో కొలువైన కనకదుర్గమ్మ ఈ 11 రోజులు 11 అలంకారాల్లో భక్తులను అనుగ్రహిస్తోంది. బుధవారం మహా నవమిని పురస్కరించుకుని, మహిషాసురుడిని సంహరించిన రౌద్ర రూపంలో, సింహవాహినిగా, పది చేతులలో పది ఆయుధాలను ధరించి అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు.

**మహిషాసురమర్దిని: విజయానికి ప్రతీక** మహిషాసురుడు అనే రాక్షసుడిని సంహరించడానికి దేవతలందరి శక్తులను జోడించి దుర్గాదేవిని స ృష్టించారు. మహా నవమి రోజున అమ్మవారిని అపరాజితగా పూజిస్తారు. ఈ రోజున దుర్గాదేవిని ఎరుపు రంగు వస్త్రాలతో, ఎరుపు పువ్వులతో పూజించడం శుభప్రదం అని భక్తులు నమ్ముతారు. అమ్మవారిని ఈ అలంకారంలో పూజిస్తే శత్రువులపై విజయం సాధిస్తారని, జీవితంలో కలిగే భయాలు తొలగిపోతాయని భక్తులు ప్రగాఢంగా విశ్వసిస్తారు. మంత్ర, తంత్ర, యంత్రాలకు మూలమైన జగన్మాత శక్తి ఈ మహిషాసురమర్దిని రూపంలో కనిపిస్తుంది.

**లొద్దిపల్లెలో అదుతే కళా ప్రదర్శనలు** మహా నవమి వేడుకల్లో భాగంగా లొద్దిపల్లె గ్రామం భక్తి పారవశ్యంతో ఉప్పొంగింది. ఆలయ కమిటీ సభ్యులు కరా?టక కళాకారులచే ప్రత్యేకంగా ఫైర్ బ్రాండ్ ప్రదర్శనను ఏర్పాటు చేశారు. అలాగే, అమ్మవారి వేషాధారణలో న ృత్యాలు, సాంప్రదాయ నంది కోళ సేవ కార్యక్రమం భక్తులకు కనువిందు చేశాయి. ఈ అదుతే ప్రదర్శనలను తిలకించిన గ్రామ ప్రజలు అమ్మవారి నామాన్ని స్మరిస్తూ ఆనందపరవశంలో మునిగిపోయారు. లొద్దిపల్లె దుర్గమ్మ కమిటీ సభ్యులు వెంకటస్వామి, కుమ్మరి మద్దిలేటి, నాగరాజు, సుంకన్న, శేఖర్, అశోక్ మాట్లాడుతూ, నవరాత్రులు పది రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా, మండలవ్యాప్తంగా గురువారం దసరా పండుగను జరుపుకోనున్నట్లు తెలిపారు. దసరా రోజున అమ్మవారి నిమజ్జన కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తామని వెల్లడించారు.



## అశ్వ వాహనంపై శ్రీ కామేశ్వరి అమ్మవారు..





**మహానంది, పల్లె వెలుగు** మహానంది పుణ్యక్షేత్రంలో శ్రీ కామేశ్వరీ అమ్మవారు అశ్వ వాహనంపై భక్తులకు దర్శనం ఇచ్చారు. దసరా శరన్నవరాత్రులలో భాగంగా పదవరోజు బుధవారం నిజ కామేశ్వరీగా దర్శనం ఇచ్చారు. తెల్లవారుజామున క్షేత్రంలో శ్రీ కామేశ్వరి అమ్మవారికి విశేష అభిషేకం, కుంకుమార్చన పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం దాతలచే రుత్వికులు యాగశాలలో గణపతి హెూమం, రుద్ర హెూమం, చండీ హెూమం పూజలు నిర్వహించారు. సాయంత్రం స్వామివారి కళ్యాణ మండపంలో సహస్ర దీప అలంకరణ కార్యక్రమం నిర్వహించారు. తదనంతరం చిన్నారుల సాంస్క ృతిక కార్యక్రమాలు భక్తులను మంత్రముగ్ధులను చేశాయి. రాత్రి అశ్వ వాహనంపై శ్రీ కామేశ్వరి అమ్మవారి గ్రామోత్సవంగా ఆలయ మాడవీధుల వెంట శివనామస్మరణలతో భక్తిశ్రద్ధలతో ఆలయ అధికారులు ఘనంగా నిర్వహించారు.





# మోడీ వరుస విజయాలు ఓట్ల చోరీ ఫలితమే ప్రొద్దుటూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాషా.

## దేశాన్ని కాపాడాలి అంటే ఓటు చోరీని ఆపాలి.

**ప్రొద్దుటూరు: అక్టోబర్1 పల్లె వెలుగు** ఓటరు నాడీ ఓటరు జాబితా పై సమగ్రంగా రాహుల్ గాంధీ అధ్యయనం చేశారు. తద్వారా దేశం మొత్తం బిజెపి ఎన్నికలు గెలుస్తుంది అంటే అది కేవలం ఓట్లు చోరీతోనే గెలిచిందని రాహుల్ గాంధీ సాక్షాలతో సహా నిరూపించారు. ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వై ఎస్ షర్మిలా రెడ్డి ఆదేశానుసారం ఈ రోజు ప్రొద్దుటూరులో సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టామన్నారు. ప్రజలందరికీ బిజెపి ఎలా ఓట్ల చోరీ చేసిందో తెలియజేస్తాము. బ్యాలెట్ పేపర్ ద్వారా ఎన్నికలు జరగాలని కాంగ్రెస్ పార్టీ కోరుతోంది. ఎన్నికలు సరైన విధానంలో జరిగినప్పుడు ఇలాంటి పరిణామాలే దేశంలో తలెత్తుతాయి. ఈవీఎం మిషన్లు హ్యాక్ చేసి, డూప్లికేట్ ఓట్లు నమోదు చేసుకొని, దొంగ ఓట్లను బిజెపి బనాయించింది. ప్రజలు ఎవరు మీ ప్రధానిగా చూడాలనుకుంటున్నారో సూస్పష్టంగా తెలియ వస్తుంది ప్రొద్దుటూరు నియోజకవర్గ ప్రజలందరికి తెలిసే విధంగా, సామాజిక మాధ్యమాలు, పత్రికలు, కరపత్రాల ద్వారా, టీవీల ద్వారా ఓటు చోరీని ప్రజలకు తెలియజేస్తామని తెలియచేశారు.



ఓట్లు చోరీ జరిగితే ప్రజలకు విలువ ఉండదు.. నాయకులకు బాధ్యత ఉండదు. మనం గంటల సమయం లైనులో నిలబడి వేసే ఓటుకు విలువ ఉండదు. ప్రజల అభిప్రాయంతో పని ఉండదు. ప్రజా తీర్పుతో అసలు అవసరం ఉండదు. ఎందుకు అంటే మనము ఎవరికి ఓటు వేసినా అది బీజేపీకి పడుతుంది వారే గెలుస్తారు. అలాంటప్పుడు నాయకులకు బాధ్యత ఉండదు ఇచ్చిన హామీలు నెరవేర్చరు. ఎందుకంటే వారికి ప్రజల ఓట్లతో అవసరం ఉండదు అలాంటప్పుడు నిరుద్యోగం పెరిగిపోతుంది, నిత్యావసర వస్తువులపై ధరలు పెరిగిపోతాయి, ఇలా అనేక సమస్యలతో ఇబ్బంది పడే పరిస్థితి వస్తుంది ఓటు చోరీని ఆపే బాధ్యత మనఅందరిపైనా ఉందని తెలియచేసారు ప్రొద్దుటూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇరాన్ బాషా.

## తెలుగు గంగ ప్రాజెక్టు రూపకర్త స్వర్గీయ నందమూరి తారక రామారావు

**ప్రాజెక్ట్ కు శంకుస్థాపన చేసింది పనులు పూర్తి చేసింది టీడీపీ హయాంలో నే 2004 లో వైయస్ రాజశేఖర్ రెడ్డి కేవలం ప్రారంభోత్సవం చేయడం జరిగింది - చల్లభసాయపల్లె, చిన్నసింగనపల్లె టీడీపీ నాయకులు**

**దువ్వూరు అక్టోబర్ 1 పల్లె వెలుగు** దువ్వూరు మండల పరిధిలోని చల్లభసాయపల్లె,చిన్న సింగనపల్లె గ్రామ టిడిపి నాయకులు జయరామిరెడ్డి, ఓబుల్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, నారుపల్లె రామలక్ష్మి రెడ్డి, ఆవుల సంజీవ రెడ్డి లు ఒక ప్రకటనలో మాట్లాడుతూ తెలుగు గంగ ప్రాజెక్టు చరిత్రను గమనిస్తే ఈ ప్రాజెక్టు పోలవరం ప్రాజెక్టు తరహాలోనే ఎంతో ప్రతిష్టాత్మకమైన నీటి ప్రాజెక్టు. ఇది ప్రధానంగా తమిళనాడుకు తాగునీరు సరఫరా చేయడం కోసం రూపొందించబడింది కానీ ఆంధ్రప్రదేశ్లోని రాయలసీమ ప్రాంతానికి సాగునీరు అందించడం కూడా దీని ముఖ్య ఉద్దేశం. 1977 వ సంవత్సరంలో తెలుగు గంగ ప్రాజెక్టు కోసం ఆలోచన ప్రారంభమైంది. అనంతరం 1983లో అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. పనులను కూడా చాలావరకు చేపట్టడం జరిగింది. అనంతరం నేటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా మిగిలిన పనులను 2004 లోపలనే పూర్తి చేయడం జరిగింది. 1983-2004 మధ్యకాలంలో వివిధ దశలలో పనులు కొనసాగాయి. 2004 నాటికి ప్రాజెక్టు పూర్తి చేయడం జరిగింది. అనంతరం 2004వ సంవత్సరంలో ముఖ్యమంత్రిగా ప్రమాణం స్వీకారం చేసిన వైయస్ రాజశేఖర్ రెడ్డి కేవలం ప్రారంభోత్సవం మాత్రమే చేయడం జరిగిందని తెలిపారు.కావున తెలుగు గంగ ప్రాజెక్టును శంకుస్థాపన చేసింది పూర్తి చేసింది తెలుగుదేశం హయాంలోనే అని తెలిపారు.

# రానున్న ఎన్నికల్లో కడప నగర కార్పొరేషన్ పరిధిలో 34 శాతం బీసీ రాజకీయ రిజర్వేషన్స్ అమలు చేయాలి

**కడప జిల్లా బ్యూరో అక్టోబర్ 1 పల్లె వెలుగు** బీసీ యునైటెడ్ నేషనల్ ఫ్రంట్%ంఓ% రాష్ట్ర అధ్యక్షులు డి. యం. ఓబులేసు యాదవ్ డిమాండ్ రానున్న ఎన్నికల్లో కడప నగర కార్పొరేషన్ పరిధిలో 34 శాతం బీసీ రాజకీయ రిజర్వేషన్స్ అమలు చేయాలని, అలాగే మేయర్ రిజర్వేషన్ ప్రకారం బీసీ జనరల్ కాబట్టి త్వరగా ఎన్నికలపై ఆ స్థలాన్ని బీసీ లకే కేటాయించాలని బీసీ యునైటెడ్ నేషనల్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు డి. యం. ఓబులేసు యాదవ్ డిమాండ్ ప్రకాష్ నగర్ లోని బీసీ యునైటెడ్ నేషనల్ ఫ్రంట్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా డి. యం.%ఓ% ఓబులేసు యాదవ్ మాట్లాడుతూ %దీజ% లకు రాజ్యాంగం ద్వారా పొందిన హక్కు %దీజ% రిజర్వేషన్లలు విషయంలో కడప కార్పొరేషన్ అధికారులు ద్రోహం చేశారు.మాకు స్థానిక సంస్థలలో ఉన్న 34 శాతం రిజర్వేషన్ కడప అధికారులు పాటించలేదు.రాజ్యాంగ హక్కులకు న్యాయం చేయని ఈ అధికారులు మిగతా విషయాలలో ఇంక %దీజ% లకు ఏమిచేస్తారని వారు ప్రశ్నించారు మాకు చట్టపరంగా మాకు 17 సీట్లు రావలసి ఉంటే కేవలం 9 సీట్లే %దీజ% లకు అవకాశం కల్పించారు.ఆనాడు దివంగత నేత వై యస్ రాజశేఖర్ రెడ్డి గారు ముస్లిం కు 4%. రిజర్వేషన్ ఇచ్చింది కేవలం విద్య,ఉద్యోగాలకు మాత్రమేనని గుర్తు చేశారు రాజకీయ రిజర్వేషన్ఇవ్వలేదన్నారు అయినా ఇక్కడ మొదటి తప్పు అధికారులు చేస్తే రెండవ తప్పు రాజకీయ పార్టీలు చేశాయి.అన్ని రాజకీయ పార్టీలలో ఉన్న %దీజ% లకు పిలుపునిస్తున్నాను మన ఆత్మ గౌరవాన్ని తాకట్టు పెట్టకుండా పోరాటం చేద్దాం త్వరలోనే అన్నీ %దీజ% సంఘాల నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేస్తాం పత్రికల ద్వారా ప్రభుత్వానికి, ప్రజలకు తెలియజేస్తాం... అవసరం అయితే న్యాయ పోరాటం చేస్తాం.ఈ విషయంలో ఇక మీదట తప్పు చేస్తే కడప కార్పొరేషన్ అధికారుల మీద కేంద్ర ఎన్నికల కమీషన్ కు ఫిర్యాదు చేస్తాం. అలాగే మేయర్ రిజర్వేషన్ %దీజ% జనరల్ కనుక త్వరగా ఎన్నిక జరిపి ఆ స్థానాన్ని %దీజ% లు కేటాయించమని %ఙఞా% ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం ఈ విషయమై త్వరలో అధికారులను, %మీఞా% గారిని కలుస్తాం అన్ని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో బీసీ యునైటెడ్ నేషనల్ ఫ్రంట్ జిల్లా నాయకులు వై. మల్లయ్య,టి. నాగేశ్వరావు, రమణ,శివ తదితరులు పాల్గొన్నారు



## క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి - ఎన్నం భూపతిరెడ్డి

**కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ యాదవ్ రూ.50 వేలు , ఎండి అలీ 50 వేలు అందజేత.**



**వెల్దండ ,అక్టోబర్ 1, పల్లె వెలుగు దినపత్రిక:** మండల పరిధిలోని లింగారెడ్డి పల్లి గ్రామంలో విజయదశమి పండుగను పురస్కరించుకొని ఎల్ పి ఎల్ క్రికెట్ టోర్నమెంట్ ను బుధవారం వెల్దండ మాజీ సర్పంచ్ ఎన్నం. భూపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ఎండి అలీ, అన్వర్ భాష ప్రారంభించారు. ఈ క్రీడల నిర్వహణకు కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సంజీవ్ యాదవ్ 50 వేల రూపాయలు, ఎండి అలీ 50 వేల రూపాయలు, ఎండి అన్వర్ పాషా 20 వేల రూపాయలు విరాళం అందించారు. ఈ సందర్భంగా భూపతిరెడ్డి మాట్లాడుతూ క్రీడలు శారీరక ,మానసిక ఉల్లాసాన్ని కలిగించి ప్రజ్ఞా ,ప్రతిభను వెలికి తీస్తాయని అన్నారు. సంజీవ్ యాదవ్, ఎండి ఆలి, అన్వర్ లను గ్రామస్తులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో హనుమంతు రెడ్డి, కొప్పు శ్రీను, షాబుదిన్, ప్రదీప్, ప్రశాంత్,శ్రవణ్, రఫీ, జహంగీర్ పాల్గొన్నారు.

# ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి.





## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.

**మంచిర్యాల బ్యూరోఅక్టోబర్ 1, పల్లె వెలుగు** వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రజా సంక్షేమం కొరకు పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని భీమారం మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వార్డులు, రిజిస్టర్లు, మందుల నిల్వలు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రభుత్వం అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అన్ని సదుపాయాలు కల్పించి మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. సీజనల్ వ్యాధుల వ్యాప్తిని నియంత్రించే విధంగా పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటిస్తూ ఎల్లవేళలా అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. విద్యారంగ అభివ ృద్ధి దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, అన్ని ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహరీ గోడ ఇతర సదుపాయాలను కల్పించి నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. అదనపు గదుల నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## హనుమాన్ దేవాలయ అభివ ృద్ధికి రూ.2.5 లక్షల విరాళం.. సుంకి రెడ్డి

**వెల్దండ ,అక్టోబర్ 1, పల్లె వెలుగు దినపత్రిక:** వెల్దండ మండల పరిధిలోని నారాయణపూర్ తండా హనుమాన్ దేవాలయానికి టాస్క్ సి ఓ ఓ, ఐక్యత పౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రూ. 2.5 లక్షల విరాళం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన పూజలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుంకిరెడ్డి మాట్లాడుతూ దేవాలయాలు మన సాంప్రదాయాలకు ప్రతీక వాటి పునర్ నిర్మాణం మనందరి బాధ్యత అని అని గత పర్యటనలో ఇచ్చిన హామీ ఐదు లక్షలలో భాగంగా బుధవారం రూ. 2.5 లక్షలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ గోపాల్ నాయక్, అంజ్య, గోపి, తారా సింగ్, లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా పాటించాలి.



## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్.

మంచిర్యాల బ్యూరో అక్టోబర్ 1, పల్లె వెలుగు 2వ సాధారణ పంచాయతీ ఎన్నికలలో రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఖచ్చితంగా పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీక ృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ తో కలిసి అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ పంచాయితీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి తూ.చ. తప్పకుండా అమలు చేయాలని తెలిపారు. సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని 16 జెడ్ పి టి సి, 129 ఎం పి టి సి స్థానాలకు 2 విడతలలో, 306 సర్పంచ్, 2 వేల 680 వార్డు సభ్యుల స్థానాలకు 3 విడతలలో ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల నిర్వహణ కొరకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, నోడల్ అధికారులు, రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్, ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు ఎన్నికల సంబంధిత శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. మండల స్థాయిలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు కొరకు మండల తహసిల్దార్లను నోడల్ అధికారులుగా నియమించడం జరిగిందని తెలిపారు. మండల పరిషత్ అభివ ృద్ధి అధికారుల ఆధ్వర్యంలో మండల స్థాయిలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి నామినేషన్లు, ఫిర్యాదులు, సందేహాల సంబంధిత అర్జీలను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ ప్రక్రియ మొదలైనప్పటి నుండి ఓట్లు లెక్కింపు పూర్తి జరిగి ఫలితాలు వెలువడే వరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉంటుందని, ప్రతి ఒక్కరూ నియమావళికి లోబడి ఉండాలని తెలిపారు. సభలు, సమావేశాల నిర్వహణ కొరకు ఆయా మండల తహసిల్దార్ నుండి తప్పనిసరిగా అనుమతి పొందాలని, ఇందు కొరకు 48 గంటల ముందుగా దరఖాస్తు చేసుకోవాలని, సంబంధిత వివరాలను ఖర్చుల పర్యవేక్షణ బ ృందానికి అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా ప్రతి అంశాన్ని లెక్కించడం జరుగుతుందని, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఖర్చులను నిర్దేశిత పరిమితికి మించకుండా చూసుకోవాలని తెలిపారు.



స్వతంత్ర అభ్యర్థులకు అందుబాటులో ఉన్న ఎన్నికల గుర్తులను అందించాలని అధికారులను ఆదేశించారు. ప్రచారానికి సంబంధించి రాజకీయ పార్టీలు, అభ్యర్థులు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, అనుమతి పొందిన బహిరంగ సమావేశాలు, రోడ్డు షో ల బద్ద లౌడ్ స్పీకర్లను ఉదయం 6 నుండి రాత్రి 10 గంటల మధ్య మాత్రమే ఉపయోగించాలని, ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించినట్లయితే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల అధికారులు, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు జిల్లాలో ఎన్నికలు సజావుగా జరిగేందుకు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, సంబంధిత అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో హెల్ప్ లైన్ ఏర్పాటు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్,కుమార్ దీపక్.



మంచిర్యాల బ్యూరో అక్టోబర్ 1, పల్లె వెలుగు 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీక ృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో హెల్ప్ లైన్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలో జెడ్ పి టి సి, ఎం పి టి సి, సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు నిర్వహించనున్న ఎన్నికల ద ృష్ట్యా నామినేషన్లు, పరిశీలన, ఉపసంహరణ, అభ్యర్థుల తుది జాబితా, పోలింగ్ కేంద్రాలు, పోలింగ్, పోస్టల్ బ్యాలెట్ ఇతర ఎన్నికల సంబంధించి సమాచారం, ఫిర్యాదులు, ఇతర దరఖాస్తుల కొరకు హెల్ప్ లైన్ నం.08736- 250501 ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికల సందరరేగా ప్రవర్తన నియమావళి అమలులో ఉందని, నిబంధనల ఉల్లంఘనకు సంబంధించి హెల్ప్ లైన్ నెంబర్ లో సమాచారం అందించవచ్చని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల సంబంధిత సమాచారం, ఫిర్యాదుల కొరకు సంప్రదించవచ్చని తెలిపారు.

## ఘనంగా ఆర్ఎస్ఎస్ శతజయంతి ఉత్సవాలు



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 01 ( పల్లె వెలుగు ) జోగులాంబ గద్వాల జిల్లా ఉండవెల్లి మండల కేంద్రంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో, శ్రీ కర్రెమ్మ దేవాలయం, దుర్గమ్మ మండపం దగ్గర, విజయదశమి ఉత్సవ సందర్భంగా శ్రీ కట్టా ప్రభాకర్ జీ ( విభాగ్ బౌద్ధిక్ ప్రముఖ్ ) ముఖ్య అతిథిగా హాజరై ఆర్ఎస్ఎస్ శతజయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.... పరమపూజనీయ డా? కేశవరావ్ బలీరామ్ హెడ్గేవార్ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘాన్ని 1925లో విజయదశమి పర్వదినాన స్థాపించారు. సమరసతతో కూడిన సంఘటిత భారతదేశ నిర్మాణంలో నిమగ్నమైన సంఘం, ఈ విజయ దశమికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకొంది. యువత ప్రతి ఒక్కరూ స్పూర్తి దాయకంగా పయనించాలని సూచించారు. ఈ శుభతరుణంలో ఏర్పాటు చేసిన విజయదశమి ఉత్సవానికి బాయికాటి శ్రీనివాసులు, విజయ్ కుమార్, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు, హనుమాన్ చాలీసా భక్తులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# నేడే చియ్యకూర ముట్టొద్దు

## మహాత్ముడు జన్మించిన దినం విజయదశమి గాంధీ జయంతి నిష్టతో జరుపుకోవాలని మాంసం అమ్మకాలపై అధికారులు ద ృష్టి పెట్టాలని

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 01 ( పల్లె వెలుగు ) :నేడే మహాత్మా గాంధీ జయంతి వేడుకల సందరరేగా మరోపక్క విజయదశమి పండుగను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు జరుపుకుంటున్న అత్యంత పండుగలలో మాత్మ గాంధీ జయంతి వేడుకలు ప్రధానంగా ఈ దేశ ప్రజలు ఆయనకు ఘన నివాళులు అర్పిస్తున్నారు. ఈ సందరరేగా మాత్మ గాంధీ చరిత్రను తిరగరాస్తు నేటి తరానికి నేటి బాలలే రేపటి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని సంకల్పంతో ఆయన జయంతి వేడుకలను నిర్వహించుకుంటున్న సందరరేలో ఒకేరోజు విజయదశమి పండుగ తెలంగాణ తెలుగు ప్రజలు జరుపుకుంటున్నారు. అయినప్పటికీ మహాత్ముడు పుట్టిన జన్మదినం రోజు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చియాకూర మాంసాహారానికి దూరం ఉండాలని నిష్టతో విజయదశమి వేడుకలు జరుపుకోవాలని హిందూ సమాజం కోరుతుంది. అయినప్పటికీ మాత్మ గాంధీ



జయంతి వేడుకల సందరరేగా ఎక్కడ చూసినా మాంసాహారులు ముక్కలేనిది ముద్ద దిగదు అన్న చందంగా తయారయ్యారని విమర్శలు వస్తున్నాయి. ఎక్కడ చూసినా చికెన్ సెంటర్లు, మటన్ సెంటర్లు, చేపలు, నాటు కోళ్లు, బాయిలర్ చికెన్, సెంటర్లు దర్శనమిస్తున్నాయని ప్రజలు విమర్శిస్తున్నారు. వీటిని అరికట్టవలసిన ప్రజా ప్రతినిధులు గ్రామపంచాయతీ లోని గ్రామ కార్యదర్శులు, పట్టణాలలోని మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు, పోలీస్ శాఖ అధికారులు, నిమ్మకు నీరెత్తినట్లు, చూసి చూడనట్లు వ్యవహరిస్తూ, సంబంధిత అధికారులే గాంధీ జయంతి రోజు చుక్క లేకుంటే ముద్ద దిగదు అన్న చందంగా తయారయ్యారని విమర్శలు వస్తున్నాయి, పై అధికారులే ముందు వరుసలో మాంసం కొనుగోలు చేస్తున్నారని అది వాస్తవం కాదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు, విజయదశమి మొదటి రోజు నిష్టతో పూజలు చేయవలసిన కొంతమంది ప్రజలు దశమి రోజే దశదినకర్మను జరుపుకుంటున్నారని విమర్శలు వస్తున్నాయి, ఇది నిజం కాదా, వీటి తో పాటు అనేక సమస్యల పైన ఇలా అధికార యంత్రాంగం ఎందుకు చిత్తశుద్ధి చూపడం లేదని అనవసరమైన విషయాలపై చూపుతున్న జిల్లాలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు తప్పుడు పనులు చేయడం వలనే ఈ దుస్థితి నెలకొన్నదని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా రేపు అనగా అక్టోబర్ 2 గాంధీ జయంతి వేడుకల సందరరేగా వనపర్తి, నాగర్ కర్నూల్, కొల్లాపూర్, అచ్చంపేట, కల్వకుర్తి, గద్వాల నారాయణపేట, జడ్చర్ల, ఉమ్మడి జిల్లాలోని 14 నియోజకవర్గాలలోని మండలాలు గ్రామాలలో దాడులు నిర్వహిస్తూ మాంసాహారం అమ్మకాలను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు. విజయదశమి పండుగను పురస్కరించుకొని ఇంటి పెద్దలకు గౌరవిస్తూ జమ్మిపెట్టి కాళ్లు మొక్కి ఆశీర్వాదం తీసుకోవాలని పలువురు పురోహితులు కోరుతున్నారు. ఎంత చెప్పినా మార్పు రాదు అయినా ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకోవాలని పురోహితులు కోరుతున్నారు.

## ఎమ్మెల్యే కసిరెడ్డి సహకారంతో ఎల్ ఓ సి అందజేసిన..పంత్ నాయక్



వెల్దండ, అక్టోబర్ 1 పల్లె వెలుగు దినపత్రిక: వెల్దండ మండల కేంద్రంలో ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన సిద్ధార్థ్ నాయక్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయాన్ని పోచమ్మ గడ్డ తండా మాజీ సర్పంచ్ పంతు నాయక్ స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ద ృష్టికి తీసుకుపోగా స్పందించిన ఎమ్మెల్యే ఎల్ఓసి ద్వారా రూ .2.5 లక్షల చెక్కు ను అందజేశారు. అనంతరం పోచమ్మ గడ్డ తండాకు చెందిన శాంతి కి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన రూ. 19 వేల రూపాయల చెక్కు ను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పంతు నాయక్ తో పాటు యువ నాయకులు జైరాం నాయక్, రాజు, లక్ష్మణ్ నాయక్, శంకర్, రమేష్, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

- ప్రత్యేక పూజలు పాల్గొన్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి
- సన్మానించిన చైర్మన్ జూలూరి రమేష్ బాబు



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 01 ( పల్లె వెలుగు ) కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు హాజరైన.. ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు 10వ రోజు ఉత్సవాలలో భాగంగా.. శ్రీ మహిషాసుర మర్దిని దేవి రూపంగా కొలువుదీరిన అమ్మవారిని దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించి,తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది, అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకుంటూ,ఆహ్వానించిన ఆలయ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు..ఈ సందరరేగాకన్యకాపరమేశ్వరి దేవి ఆలయ కమిటీ సభ్యులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారికి క ృతజ్ఞతలు తెలుపుతూ,శాలువ %d%మెమెంటో తో సత్కరించడం జరిగింది.. అలాగే మండలంలోని లింగాసానిపల్లి గ్రామంలో శరన్నవరాత్రి ఉత్సవాలకు హాజరైలి గ్రామంలో కొలువుదీరిన దుర్గాదేవి అమ్మవార్లను దర్శించుకోవడం జరిగింది..ఈ కార్యక్రమంలో...శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి ఆలయ ట్రస్ట్ చైర్మన్ జూలూరి రమేష్ బాబు, అధ్యక్షులు గాంధె రవికుమార్, ప్రధాన కార్యదర్శి, గుండ్ల రేవంత్, దాచేపల్లి నితిన్ కుమార్, కోశాధికారులు పోలగిరి బాబు సంబు తరుణ్ వాస శేఖర్,ముత్యాలు, ప్రవీణ్, దుగ్గి వెంకటేష్,శ్రీధర్, వెంకటేష్,శ్రీనివాసులు, కాల్వ రమేష్,జూలూరి రమేష్, తిరుపతయ్య లింగసానిపల్లి ఉత్సవ కమిటీ సభ్యులు కిరణ్ కుమార్,శేఖర్ రెడ్డి నాగరాజు,శ్రీనివాస్ చారి, వినోద్ రెడ్డి,సత్యం,బాలయ్య, గణేష్, రాజు గౌడ్, రాఘవేందర్, కుర్మయ్య, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని దర్శించుకున్న.. పెరుమాండ్ల. సురేష్



తలకొండపల్లి, అక్టోబర్ 1, పల్లె వెలుగు దినపత్రిక: తలకొండపల్లి మండల కేంద్రంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శరనవరాత్రి ఉత్సవాల్లో మండల యువ నాయకులు పెరుమాండ్ల సురేష్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందరరేగా సురేష్ మాట్లాడుతూ తలకొండపల్లి మండల ప్రజలందరూ సుభిక్షంగా పాడి పంటలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు. కమిటీ సభ్యులు సురేష్ ని ఘనంగా సన్మానించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో పెరుమాండ్ల వాసు, పుట్ట పాండు, మీసేవ మల్లేష్, దుర్గాపురం పాండు, కటికల మధు తదితరులు పాల్గొన్నారు.

## ములుగు జిల్లా ప్రింటింగ్ ప్రెస్ యజమానులతో సమావేశం



### జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్

ములుగు జిల్లా బ్యూరో, అక్టోబర్ 1 పల్లె వెలుగు తెలంగాణలో గ్రామ పంచాయతి, మండల ప్రజా పరిషత్ ప్రాదేశిక నియోజిక వర్గం (ఎంపీటీసీ) %d% జిల్లా ప్రజా పరిషత్ ప్రాదేశిక నియోజిక వర్గం (జడ్పీటీసీ) సాధారణ ఎన్నికలు -2025నిర్వహించుటకు తెలంగాణ ఎన్నికల కమీషన్ షెడ్యూల్ ప్రకటించినది. ఇట్టి విషయమై తెలంగాణ పంచాయతి రాజ్ చట్టం, 2018 లోని 216 విభాగంనిబందలననుసరించి, ఏ వ్యక్తి కూడా ప్రింటర్ మరియు దాని ప్రచురణకర్త పేర్లు మరియు చిరునామా లేకుండా ఎన్నికల కరపత్రం లేదా పోస్టర్నుముద్రించకూడదు లేదా ప్రచురించకూడదని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు.బుదవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఆర్డీఓ వెంకటేష్ తో కలిసి జిల్లా లోని ప్రింటింగ్ ప్రెస్ యజమానులతో సమావేశం నిర్వహించారు.ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని సమస్త ప్రింటింగ్ ప్రెస్ యజమానులకు ఈ క్రింది ఆదేశాలు జారీ చేయనైనది:ఏదైనా ఎన్నికల కరపత్రాలు లేదా పోస్టర్ల, ఇతర మెటీరియల్ ను ముద్రించినపుడు మరియు ప్రచురించినపుడు, తప్పనిసరిగా ప్రింటర్ (ప్రింటింగ్ ప్రెస్) మరియు ప్రచురణకర్త పేర్లు, చిరునామాలను మరియు సెల్ నెంబరు ప్రింట్ లైన్ యందు స్పష్టంగా సూచించవలెను.అట్టి ముద్రించబడిన ప్రతులను (ప్రింటెడ్ మెటీరియల్ కాపీలను) (మూడు అదనపు ప్రతులతో పాటు) మరియు ప్రింట్ చేసిన మూడు రోజులలోపు ప్రచురణకర్త నుండి పొందిన డిక్లరేషన్తో సహా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయము, ములుగు కు తెలంగాణ పంచాయతి రాజ్ చట్టం, 2018 లోని 216 విభాగం నిబందలననుసరించి పంపించవలెను. ప్రింటర్ ఏదైనా ఎన్నికల కరపత్రాలు లేదా పోస్టర్లు మొదలైన వాటి ముద్రణను చేపట్టే ముందు, అనుబంధం (ఎ) లో సూచించిన ప్రొఫార్మాలో, తెలంగాణ పంచాయతి రాజ్ చట్టం, 2018 లోని 216 విభాగంనిబందలననుసరించి ప్రచురణకర్త నుండి ఒక డిక్లరేషన్ను పొందాలి. ఈ డిక్లరేషన్పై ప్రచురణకర్త సంతకం చేయాలి మరియు ప్రచురణకర్త వ్యక్తిగతంగా తెలిసిన ఇద్దరు వ్యక్తులచే ధ ృవీకరించబడాలి. మరియు ఇట్టి డిక్లరేషన్ ను తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి గారికి లేదా ములుగు జిల్లా కలెక్టరుకి, పంపించునపుడు ప్రింటర్ (ప్రింటింగ్ ప్రెస్ యజమాని) ధ్రువీకరించవలెను. పైన నిర్దేశించినట్లుగా, ప్రింటర్ ముద్రించిన మూడు (3) రోజులలోపు ప్రచురణకర్త యొక్క ప్రకటనతో పాటుగా ముద్రించిన మెటీరియల్ యొక్క నాలుగు (4) కాపీలను అందించాలి. అలాగే, ప్రింటెడ్ మెటీరియల్ మరియు డిక్లరేషన్తో పాటు, అనుబంధం-(బి) లో సూచించిన ప్రొఫార్మాలో, ముద్రించిన డాక్యుమెంట్ కాపీల సంఖ్య మరియు సదరు ప్రింటింగ్ పనికి వసూలు చేసిన ధరకు సంబంధించిన సమాచారాన్ని కూడా ప్రింటర్ అందించాలి. అట్టి ప్రతి ముద్రించిన మూడు (3) రోజులలోపు, ముద్రించిన ఎన్నికల కరపత్రాలు, పోస్టర్లు మొదలైన వాటికి సంబంధించి, సమాచారాన్ని ప్రింటర్ ఒకే సారి కాకుండా విడిగా అందించాలి.పై నిబంధనల ద ృష్ట్యా, జిల్లాలోని సమస్త ప్రింటింగ్ ప్రెస్ యజమానులు పై ఆదేశములను తప్పకుండా పాటించవలసినదిగా సూచించనైనది. ఏదైనా ఉల్లంఘన జరిగినచో సంబంధిత చట్టాల ప్రకారం ప్రింటింగ్ ప్రెస్ లైసెన్స్ ను రద్దు చేయడంతో సహా ప్రింటింగ్ ప్రెస్ యజమానిపై కఠినమైన చర్య తీసుకోబడునని తెలుపనైనది.

## 15 లక్షల ప్రమాద బీమా పాలసీ చెక్కు అందజేత

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 01 ( పల్లె వెలుగు ) : జీవిత బీమా చేయండి దీమాగా ఉండండి పాలసీ చేయడం వల్ల కుటుంబానికి ఆర్థికపరమైన భరోసా ఉంటుందని వనపర్తి డివిజన్ తపాలా శాఖ పర్యవేక్షకులు యం. భూమన్న అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా ఉరుకొండ మండలంలోని రామ్ రెడ్డి పల్లి గ్రామానికి చెందిన తెరపోగు చిన్న వెంకటయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించారు. పాలసీదారుడు రామ్ రెడ్డి పల్లి బ్రాంచ్ తపాలా కార్యాలయంలో తపాలా శాఖ ఐపిపిబీ ద్వారా 15 లక్షల ప్రమాద బీమా పాలసీ చేయడం జరిగింది.పాలసీ దారుడు మరణించడంతో నామిని ఐనా పాలసీదారుని భార్య తెర పోగు పద్మ కి 15 లక్షల ప్రమాద బీమా చెక్కును యం. భూమన్న తపాల శాఖ పర్యవేక్షకులు వనపర్తి డివిజన్ చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎల్. సైదా నాయక్, తపాలా శాఖ సహాయ పర్యవేక్షకులు తపాల శాఖకు చెందిన సిబ్బంది భవాని గౌడ్ , సైదులు, లక్ష్మీదేవి, బి.హంసమ్మ, క ృష? , శ్రీనివాస్ , ఐపిపిబి తరపున పచ్చులయశస్వి , సీనియర్ మేనేజర్ సంకోజు నిష? , ఎగ్జిక్యూటివ్ ఉమాదేవి, వసుపతమ్మ, భాగ్యమ్మ, బి. వెంకట్ రెడ్డి, భరత్ రెడ్డి, జి యశోద, జి లింగమ్మ, జి లక్ష్మమ్మ తపాల సిబ్బంది గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



# పకడ్బందీగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు చర్యలు.

**జిల్లాలో రెండు విడతలగా ఎన్నికలు కోర్టు ఆదేశాల మేరకు మంగపేట మండలంలో ఎన్నికలు నిలిపివేత.**
**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**
**స్థానిక సంస్థల ఎన్నికలపై మీడియా సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్.**



ములుగు జిల్లా బ్యూరో, అక్టోబర్ 1 ( పల్లె వెలుగు ) ములుగు జిల్లాలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ, గ్రామపంచాయతీల ఎన్నికలనుపకడ్బందీగానిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. బుధవారం కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై మీడియా సమావేశం నిర్వహించారు.

ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికలను రెండు విడతలలో, గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు విడతలలో నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల కమీషనర్ షెడ్యూల్ విడుదల చేసిందని, అదే ప్రకారం ములుగు జిల్లాలో ఎన్నికలు జరుగుతాయని అన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైనందున గ్రామీణ ప్రాంతాల్లో ఎం.సి.సి. కోడ్ అమలు కావడం జరుగుతుందని అన్నారు.జిల్లాలో మొత్తం 9 మండలాల్లో 146 గ్రామ పంచాయతీలు,1290 వార్డులు, 87 షెడ్యూల్డ్ ప్రాంతం గ్రామ పంచాయతీలు, 59నాన్ షెడ్యూల్డ్ ప్రాంతం గ్రా పంచాయతీలు, జిల్లా వ్యాప్తంగా 1306 గ్రామ పంచాయతీ పోలింగ్ స్టేషన్లు, 217 పోలింగ్ లోకేషన్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎం.సి.సి. కోడ్ అమలులో భాగంగా 11 ఎఫ్.ఎస్.టి,06 ఎస్.ఎస్.టి. టీములను ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 10 జెడ్పిటిసి స్థానాలకు 03 ఎస్టీ, 04 ఎస్సీ, 01 బీసీ, 01అన్ రిజర్వ్ క్యాటగిరి కేటాయించామని, 69 ఎంపీటీసీ స్థానాల్లో 22 ఎస్టీ, 06 ఎస్సీ, 22 బీసి, 19 అన్ రిజర్వ్ క్యాటగిరి కేటాయించామని, 09 ఎంపీపీ స్థానాల్లో 04 ఎస్టీ , 01ఎస్సీ, 03 బీసి, 01 అన్ రిజర్వ్ క్యాటగిరిలో కేటాయించామని అన్నారు.జులై 10 వరకు నమోదు అయిన ఓటర్ల వివరాల ప్రకారం పురుషులు 110838 మహిళలు 118299 ఇతరులు 22 మంది కలిపి మొత్తం 229159, మంది ఓటు వేసే అవకాశం ఉందని, ప్రతి విడతలో గ్రామ పంచాయతీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల షెడ్యూల్ కు అనుగుణంగా నామినేషన్, పరిశీలన, పోలింగ్ తేదీలు నిర?యించామని అన్నారు. పోలింగ్ కేంద్రాలను పంచాయతీ కార్యదర్శులు పరిశీలించి ఎన్నికల నిర్వహణకు అవసరమైన వసతులు ఉన్నాయో లేదో చెక్ చేస్తున్నారని, పోలింగ్ సిబ్బందిని ర్యాండమైజేషన్ ద్వారా విధులుకేటాయిస్తామని అన్నారు. మండల కేంద్రాలలో నామినేషన్ స్వీకరణ కోసం అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.స్క్రూటినీ చేసిన తర్వాత అప్పీల్ కు అవకాశం కల్పించి డిస్పోజల్ కొరకు ఒక రోజు కేటాయించడం జరిగిందని, సోమవారం నుండి ఎం.సి.సి. అమలులోకి రావడం జరిగిందని, ఎన్నికల నియమావళి తప్పకుండా పాటించాలని, పోలీస్ బందోబస్తు కూడా తగినంతగా ఉన్నదని, ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలను పురస్కరించుకొని కలెక్టరేట్ కార్యాలయంలో 24 గంటలు పని చేసే విధంగా కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేశామని, ఎన్నికల నిర్వహణపై ఎవరైనా ఫిర్యాదు చేయాలన్న పక్షంలో టోల్ ఫ్రీ నెంబర్ కు 18004257109 ఫోన్ చేయాలని సూచించారు. ఓటర్లను భయాందోళనలకు గురి చేస్తే చర్యలు తప్పవని, పక్షపాతం లేకుండా నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతరం మీడియా ప్రతినిధులు అడిగిన సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. ఈ మీడియా సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఆర్డీఓ వెంకటేష్, జిల్లా పంచాయతీ అధికారి దేవ్ రాజ్, జిల్లా పౌర సంబంధాల అధికారి ఎం.డి. రఫిక్, మీడియా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## కోనాపూర్ లో దుర్గామాత ఉత్సవాలకు హాజరైన.. సుంకిరెడ్డి



ఆమనగల్, అక్టోబర్ 1, పల్లె వెలుగు దినపత్రిక: అమనగల్ మండలం కోనాపూర్ గ్రామంలోని దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టాస్క్ సీ.ఓ.ఓ , ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి.రాఘవేందర్ రెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిషాసురవర్దని అవతారంలో కొలువుదీరిన అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు యాదిలాల్, కిష్టయ్య, పంచాక్షరి, శ్రీనాథ్, మల్లేష్, శివ , రాజు తదితరులు పాల్గొన్నారు.

## దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న.. వెల్దండ మాజీ ఎంపీపీ -పుట్ట. రాంరెడ్డి



వెల్దండ, అక్టోబర్, 1 పల్లె వెలుగు దినపత్రిక: వెల్దండ మండలంలోని బొల్లంపల్లి గ్రామంలో ఆజాద్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శరనవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మాజీ ఎంపీపీ పుట్టరామ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సత్తూరి బాలస్వామి గౌడ్ రాధిక దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి,మహిళల కుంకుమార్చన కావించి, అనంతరం అన్నప్రసాద వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో పుట్ట రాంరెడ్డి తో పాటు మాజీ సర్పంచ్ ఉప్పు అపర? తిరుమలరావు, ఉప్పు.సంజీవరావు, సత్తూరి.బాలస్వామి గౌడ్, కోలాట కళకారుడు గెల్వయ్య, చంద్రశేఖర్, నిరంజన్ గ్రామ యువకులు మరియు మహిళా భక్తులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే గుర్తించాలి

**ప్రత్యేక ఫెడరేషన్ ఏర్పాటు చేసి ఆర్థికంగా ఆదుకోవాలి**
**విద్యార్థి ఉద్యమకారులకు ప్రత్యేక రిజర్వేషన్ ద్వారా ఉద్యోగ కల్పన కల్పించాలి**
**ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య**



హన్మకొండ టౌన్: అక్టోబర్ 1 ( పల్లె వెలుగు త్యాగాల పునాదుల మీద ఏర్పడిన స్వరాష్ట్రంలో తెలంగాణ అనే పదం ఉచ్చరించని వారు భోగాలు అనుభవిస్తున్నారని, రాష్ట్రం సిద్ధించిన తర్వాత ఫలాలను, రాజ్యాధికారాన్ని కూడా కొన్ని వర్గాలు మాత్రమే పొందుతున్నారని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర కమిటీ సభ్యులు ఉచత శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య హాజరై మాట్లాడుతూ స్వరాష్ట్రం సిద్ధించి పది సంవత్సరాలు గడిచినప్పటికీ రాష్ట్ర సాధన కోసం సర్వస్వం కోల్పోయి ఉద్యమం చేసిన ఉద్యమకారులను ఇప్పటివరకు ఏ ప్రభుత్వం గుర్తించకపోవడం బాధాకరమని అన్నారు. ఏ ఆశయాల కోసం తెలంగాణ ఉద్యమం జరిగిందో ఆ ఆశయాలు నెరవేర్చకపోవడం ప్రభుత్వాల వైఫల్యానికి నిదర్శనమని అన్నారు. నిధులు నీళ్లు నియామకాల పేరిట జరిగిన తెలంగాణ ఉద్యమం కొంతమందికి జేబులు నిండాయని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి ప్రత్యేక ఫెడరేషన్ ద్వారా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యమకారులు అనేక కేసులతో జైల్లోకి పోయి ఆర్థికంగా నష్టపోయిన తెలంగాణ ఉద్యమకారులకు ప్రత్యేకంగా పెన్షన్లు ఇవ్వాలని కోరారు. విద్యార్థి ఉద్యమకారులను గుర్తించి ప్రత్యేక రిజర్వేషన్ ద్వారా ఉద్యోగాలను కల్పించాలని డిమాండ్ చేశారు. స్వరాష్ట్రకాంక్షతో గడ్డి పర్క సైతం పోరాటం చేసిన ఈ నేలపై అవినీతి, అక్రమాలు, భూకబ్జాలు, అనేక దందాలు రోజు రోజుకు పెరుగుతున్నాయని వాటికి నిరోధించడానికి ప్రభుత్వం కృషి చేయాలని లేనిచో మరో ఉద్యమం వస్తుందని అన్నారు. ఉనికి, ఉపాధి కోసం కాకుండా ఉద్యమకారులు రాష్ట్రవ్యాప్తంగా బలమైన వేదిక ద్వారా నిర్మాణం జరిపి తమ కార్యచరణతో రాష్ట్ర ప్రభుత్వాన్ని వివిధ పార్టీలను కదిలించాలని ఉద్యమకారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర కమిటీ సభ్యులు పాక శ్రీనివాస్ యాదవ్, నెహ్రూ నాయక్, నగేశ్, గ్రేటర్ వరంగల్ అధ్యక్షులు శ్రీనివాస్, హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన మహేశ్ ,వరంగల్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారికి ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియప్రత్యేక పూజలు





ఆళ్లగడ్డ ప్రతినిధిఅక్టోబర్ 1 పల్లె వెలుగు ఆళ్లగడ్డ పట్టణం లోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయం లో దసరా శరన్నవరాత్రుల సందరరేగా బుధవారం ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ దేవి ని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆలయం లోకి రాగానే ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దేవిశెట్టి హరీష్ బాబు ఆలయ ఆర్యవైశ్య సంఘం నాయకులు ఆలయ అర్చకులు, వేద పండితులు పూర?కుంభంతో ఘన స్వాగతం పలికి, ఆమె చేతుల మీదుగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ను ఆలయ అర్చకులు కమిటీ సభ్యులు ఘనంగా శాలువతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, పాల్గొన్నారు



# ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దాన లన్నింటినీ ప్రభుత్వం నెరవేరుస్తున్నది ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



**సీఎంను ప్రజలు దేవుడులా కొలుస్తున్నారు**
**ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ**

ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 1 1 పల్లె వెలుగు నాడు ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దాలన్నిటిని నెరవేరుస్తూ ప్రభుత్వం ముందుందని అందులో భాగంగానే పెన్షన్లు ప్రతినెల ఒకటో తేదిన పెన్షన్లు ఉన్న ప్రతి గడపగడపకు పెన్షన్లను అందిస్తున్నామని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. బుధవారం నాడు పట్టణంలోని యల్ ఎం కాంపౌండ్ లో ఇంటింటికి వెళ్లిపెన్షన్లను లబ్ధిదారులకు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అందజేశారు ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ

గత ప్రభుత్వం ప్రజలకు మాయమాటలు చెప్పి మోసం చేసింది, చెప్పిన ఏ హామీలు నెరవేర్చకుండా ఐదు సంవత్సరాలు కాలం గడిపేసి ప్రభుత్వాన్ని అప్పులపాలు చేసి ప్రజలపై మోపిన ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం అన్నారు చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం 3000 నుంచి 4000 రూపాయలు ఒకేసారి పెంచి ప్రజల గుండెల్లో దేవునిగా నిలిచాడని పింఛన్ తీసుకున్న ప్రతి ఒక్కరూ చంద్రబాబు నాయుడుని దేవుడులా కొలుస్తున్నారనిఆమె తెలిపారు..

ఆళ్లగడ్డ పట్టణంలో ఎవరో ఇటీవల ప్రెస్ మీట్ పెట్టి బాలకృష? గురించి మాట్లాడుతున్నారు, ఎప్పుడైనా మీరు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అసెంబ్లీలో అభివృద్ధి గురించి మాట్లాడారా అని నేను అడుగుతున్నా...మీరు ఎమ్మెల్యేగా ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు ఎప్పుడైనా ఆళ్లగడ్డ అభివృద్ధి గురించి కానీ అలాగే రైతుల గురించి గానీ ఎప్పుడైనా పట్టించుకున్నారా మీరు కేవలం ఐదు సంవత్సరాలు డబ్బు సంపాదించుకొని ప్రజలకు ఏమీ అభివృద్ధి చేయలేక ఈరోజు మళ్లీ మీరు ప్రభుత్వం గురించి తప్పుడు మాటలు



మాట్లాడుతున్నారా....చంద్రబాబు నాయుడు చెప్పిన మాట ప్రకారం సూపర్ సిక్స్ పథకాలన్నీ అమలు చేసి చూపిస్తుంటే వైసీపీ నాయకులు ఓర్వలేక ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తున్నారని, మీరు ప్రజలకు మొహం చూపించుకోలేక అసెంబ్లీకి రాలేకపోతున్నారని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ విమర్శించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇన్చార్జి కమిషనర్ ఆనంద్ తాసిల్దార్ జ్యోతి రత్నకుమారి, పట్టణ సీఐ యుగంధర్, కౌన్సిలర్ హుస్సేన్ భాష, ఇతర అధికారులు, సచివాలయ సిబ్బంది టిడిపి నాయకులు కార్యకర్తలు భూమా అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సామాన్యులకు జిఎస్టి తగ్గింపు ఎంతో ఊరట ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ

**సీఎం ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలందరూ వినియోగించుకుంటున్నారు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ**



ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 1 పల్లె వెలుగు కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని జిఎస్టి రేట్లు తగ్గించి ప్రజలకు ఎంతో భారం తగ్గించడం చాలా సంతోషకరమని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. బుధవారం ఆళ్లగడ్డ లో ఆమె జిఎస్టి ధరలు గురించి షాప్ యజమానులకు ప్రజలకు తెలిపారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని అప్పుల్లో ఉన్నా కూడా ప్రజల మీద భారం పెట్టకుండా కేంద్ర ప్రభుత్వం తో మాట్లాడి రాష్ట ప్రభుత్వానికి ఎన్నో నిధులు తీసుకురావడం జరిగిందన్నారు. ముఖ్యంగా రైతులకు సబ్సిడీ ట్రాక్టర్లు, యూరియా వంటివి, అలాగే 25 నుండి జిఎస్టి 5 వరకు తగ్గించడం చాలా సంతోషకరమని అన్నారు. టీవీలు, ఫ్రిడ్జ్, ఎలక్ట్రికల్ కు సంబంధించి, అలాగే నిత్యవసర సరుకులపై, మహిళలకు సంబంధించిన వాటిపై జీఎస్టీ తగ్గించి ప్రజలందరికీ ఎంతో మేలు చేశారని తెలిపారు. హెల్త్ కు సంబంధించిన మెడిసిన్ పై ఎటువంటి జీఎస్టీ లేకుండా మెడిసిన్ ఇవ్వడం ఎంతో మేలు అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఐదు సంవత్సరాలు అసెంబ్లీలో చంద్రబాబు నాయుడు ను తిట్టుకోవడం తప్ప కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తీసుకురాలేక పోయారన్నారు. చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజలందరూ బాగా వినియోగించుకుంటున్నారని తెలిపారు. ఆళ్లగడ్డ పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలులో వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు టీ స్టాల్ యజమానిని నడిరోడ్డుపై కొడితే పోలీసులుగాని, ఎవరు పట్టించుకోలేదని, గత ప్రభుత్వంలో అన్ని అరాచకాలే తప్ప అభివృద్ధి ఏమి చేయలేదని ఆమె తెలిపారు.

# అక్షరం నింపిన వెలుగులు

**శ్రీసత్యసాయి జిల్లా కొత్తచెరువుకు విద్యుత్ లైన్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుతో విద్యుత్ సమస్యకు పరిష్కారం**



శ్రీసత్యసాయి జిల్లా కొత్తచెరువులోని బీసీ కాలనీలో 'అక్షరం' వెలుగులు నింపింది. ఏళ్లుగా ఉన్న విద్యుత్ సమస్యకు పరిష్కారం చూపింది. దసరా పండుగ వేళ గ్రామ ప్రజల్లో ఆనందాన్ని నింపింది. కాలనీలో ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్‌ను బుధవారం మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి ప్రారంభించి విద్యుత్ సరఫరాకు శ్రీకారం చుట్టారు. చాలా ఏళ్లుగా.. ఈ బీసీ కాలనీకి విద్యుత్ సరఫరా సక్రమంగా జరక్క ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారు. లో వోల్టేజీతో ఇళ్లలోని టీవీలు, ఫ్రిడ్జ్‌లు ఇతర ఎలక్ట్రికల్ సామగ్రి కాలిపోతుండేవి. తరచూ విద్యుత్ అంతరాయాలతో ప్రజలు విసిగిపోతుండేవారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది జనవరి 28న స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 'ఏబీఎన్ ఆంధ్రజ్యోతి' ఆధ్వర్యంలో 'అక్షరం అండగా.. పరిష్కారమే అజెండాగా..' కార్యక్రమం జరిగింది. పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, వివిధ శాఖల అధికారులు కార్యక్రమానికి హాజరుకాగా.. మండల ప్రజలు తమ సమస్యలపై వినతిపత్రాలు అందజేశారు. కొత్తచెరువు బీసీ కాలనీలో విద్యుత్ సమస్యను పరిష్కరించాలని షబీనా, కుళ్లాయప్ప కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే.. బీసీ కాలనీకి రూ.14.50 లక్షలతో 20 విద్యుత్ స్తంభాలు, 11 కేవీ లైన్, ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేశారు. దీంతో కాలనీలోని 300 ఇళ్లకు విద్యుత్ సమస్య తీరింది. ఏబీఎన్-ఆంధ్రజ్యోతికి కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ వెంకటేశ్‌నాయక్, లైన్‌మన్ రోషన్, నాయకులు సాలక్కగారి శ్రీనివాసులు, కాంట్రాక్టర్ లక్ష్మీనారాయణ, ఒలిపి శీనా, అనిల్, అరుణ్, వెంకటేశ్ పాల్గొన్నారు.




# తుగ్లక్ పాలన పోయింది...

ఒకటో తేదీన పింఛన్ల పంపిణీతో గ్రామాలన్నీ కళకళలాడుతున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పండుగను రాష్ట్రంలో అమలు చేస్తున్నామని తెలిపారు. 'పేదల సేవలో' భాగంగా బుధవారం విజయనగరం జిల్లా గజపతినగరం నియోజకవర్గం, దత్తి గ్రామంలో ముఖ్యమంత్రి పర్యటించారు. లబ్ధిదారుల ఇంటికి వెళ్లి స్వయంగా పింఛన్లు అందజేశారు. కిడ్నీ సమస్యతో బాధపడుతున్న పొంతూరు అప్పలరాజుకు, ఆయన తల్లికి పింఛను అందజేశారు. అనంతరం ప్రభుత్వ పథకాల అమలు తీరుపై వారిని అడిగి తెలుసుకున్నారు. ఆ తరువాత ప్రజావేదిక సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు. ఒకప్పుడు పండుగ చేసుకోవాలన్నా ఇబ్బందిగా ఉండేదని, ఎన్డీఏ అధికారంలోకి వచ్చాక ప్రజలకు ప్రతి నెలా పండుగ వస్తోందని ముఖ్యమంత్రి అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత 16 నెలల్లో రూ.48,019 కోట్లు పింఛన్లపై ఖర్చు చేశామని అన్నారు. 'రాష్ట్రవ్యాప్తంగా 63,50,765 మందికి రూ.2,745 కోట్లు పింఛన్లు కింద పంపిణీ చేస్తున్నాం. వృద్ధాప్య పింఛనుదారు చనిపోతే అతని భార్యకు వెంటనే వితంతు పింఛన్ మంజూరు చేస్తున్నాం. ఈ నెలలో కొత్తగా 10,578 మందికి రూ.4.23 కోట్లు వితంతు పింఛన్లు ఇస్తున్నాం. 2 నెలలు పెన్షన్ తీసుకోని 1,34,023 మందికి రూ.108 కోట్లు, 3 నెలలుగా పింఛన్లు తీసుకోని 11,545 మందికి రూ.14 కోట్లు విడుదల చేశాం' అని ముఖ్యమంత్రి తెలిపారు.

**పేదలకు న్యాయం చేయడమే ధ్యేయం** గత ప్రభుత్వంలో ఒకటి రెండు నెలలు పింఛను తీసుకోకపోతే రద్దు చేసేవాళ్లని, ప్రజా ప్రభుత్వంలో పేదలకు న్యాయం చేయాలనే ఏకైక ధ్యేయంతో రెండు నెలలు పింఛను తీసుకోకపోయినా మూడో నెల ఇస్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు. 'లబ్ధిదారులు ఎక్కడుంటే అక్కడికి వెళ్లి పింఛను అందిస్తున్నాం. ఒక్క విజయనగరం జిల్లాలోనే ప్రతీ నెలా 2,75,682 మందికి రూ.117 కోట్లు పింఛన్లు రూపంలో ఇస్తున్నాం. గజపతినగరం నియోజకవర్గంలో 39,641 మందికి రూ.17 కోట్లు అందిస్తున్నాం. దత్తి గ్రామంలో 706 మందికి నెలకు రూ.29 లక్షలు పింఛన్ల కోసం ఖర్చు చేస్తున్నాం. ఎన్టీఆర్ 1985లో రూ.30తో పింఛను పథకాన్ని ప్రారంభించారు. నేను 1995లో ముఖ్యమంత్రి అయినప్పుడు దాన్ని రూ.75 చేశాను. 2014లో రూ.1000, తర్వాత రూ.2000 వేలకు పెంచానని ముఖ్యమంత్రి అన్నారు.

**దేశంలో అధిక పింఛన్లు ఇచ్చే రాష్ట్రం ఏపీనే** మనదేశంలో ఏ రాష్ట్రంలోనూ ఇంత పెద్ద మొత్తంలో పింఛను ఇవ్వడంలేదని ముఖ్యమంత్రి అన్నారు. పింఛన్ల పంపిణీ బాధ్యతగా చేపట్టాం. మానవత్వంతో ఆలోచిస్తున్నాం. రూ.4,000 నుంచి రూ.15,000 వరకు వివిధ రకాల పెన్షన్లు ఇస్తున్నాం. పింఛన్ల పంపిణీలో నిర్లక్ష్యానికి తావు ఉండకూడదనే ఉద్దేశంతో ప్రతి నెలా ఒక జిల్లాకు వచ్చి స్వయంగా పంపిణీ చేస్తున్నాను. ఉత్తరప్రదేశ్ వంటి పెద్ద రాష్ట్రం కూడా పెన్షన్ల కోసం ఏడాదికి ఖర్చు చేస్తుంది కేవలం రూ.5,160 కోట్లు మాత్రమే. తెలంగాణలో ఏడాదికి రూ.8,179 కోట్లు ఇస్తుంటే మన రాష్ట్రంలో ఏడాదికి రూ.32,143 కోట్లు ఖర్చు చేస్తున్నాం. నెలనెలా పెన్షన్ తీసుకుంటున్న వారిలో 59 శాతం మంది మహిళలు ఉన్నారు. ఇప్పటి వరకు పింఛన్ల కోసం 16 నెలల్లో ఖర్చు చేసిన రూ.48,019 కోట్లలో రూ.28,331 కోట్లు మహిళలకు ఇస్తున్నందుకు సంతోషంగా ఉంది అని ముఖ్యమంత్రి అన్నారు.

**మహిళా సంక్షేమానికి పెద్దపీట వేశాం** సూపర్ సిక్స్ పథకాల అమల్లో మహిళా సంక్షేమానికి పెద్దపీట వేశామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. 'ఎంతమంది పిల్లలుంటే అంతమందికి తల్లికి వందనం అమలు చేస్తున్నాం. ఇందుకోసం రూ.10,090 కోట్లను 63.77 లక్షల మంది విద్యార్థుల తల్లుల బ్యాంకు ఖాతాలో నగదు జమ చేశాం. ఆడబిడ్డలకు వంటింటి కష్టాలు తీర్చాలని దీపం పథకాన్ని అమలు చేస్తున్నాం. ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. పథకం వల్ల ఏడాదిలో కోటికి పైగా కుటుంబాలు ప్రయోజనం పొందాయి. 2.66 కోట్ల సిలిండర్లు సబ్సిడీపై అందించాం. దీనికి రూ.1,718 కోట్లు ఖర్చు పెట్టాం. స్త్రీ శక్తి పథకాన్ని ఆగస్ట్ 15న ప్రారంభిస్తే 45 రోజుల్లోనే దగ్గర దగ్గరగా మహిళలు10 కోట్ల ప్రయాణాలు చేయడం నాకు ఆనందంగా ఉంది. ఈ పండుగ సీజన్ లో అన్ని దేవాలయాల్లో మహిళా భక్తుల సంఖ్య భారీగా పెరిగింది. పథకం అమల్లో భాగంగా నెలకు రూ.247 కోట్లు, ఏడాదికి రూ.2,963 కోట్లు స్త్రీ శక్తి కోసం ఖర్చు చేస్తున్నాం అని ముఖ్యమంత్రి తెలిపారు.

**ఈనెల 4న 'ఆటో డ్రైవర్ సేవలో' పథకం**

డ్రైవర్ల కష్టాలు నాకు తెలుసు కాబట్టే వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు పథకం తెస్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు. ఉచిత బస్సు పథకం వల్ల ఆటో డ్రైవర్లు, క్యాబ్ డ్రైవర్లు ఆదాయం తగ్గకుండా ఉండేందుకు ఈ నెల 4న ఆటో డ్రైవర్ సేవలో పథకానికి శ్రీకారం చుడుతున్నాం. ఒక్కో ఆటో డ్రైవర్‌కు ఏడాదికి రూ.15,000 ఆర్థిక సాయం ఇస్తాం. దాదాపు 2.90 లక్షల మంది ఆటోడ్రైవర్లు ఈ పథకానికి అర్హులుగా గుర్తించాం. ఈ పథకం అమలుకు ఏడాదికి రూ.435 కోట్లు ఖర్చు చేస్తున్నాం. పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ కింద ఏడాదికి ఒక్కో రైతుకూ రూ.20,000 ఇస్తున్నాం. సూపర్ సిక్స్ లో మొదటి హామీ మెగా డీఎస్సీ. ఎన్నికల ప్రచారంలో చెప్పినట్టే అధికారంలోకి రాగానే మొదటి సంతకం పెట్టి ఏడాదికే టీచరు పోస్టులు ఇచ్చాం. 20 లక్షల ఉద్యోగాలు భర్తీ చేసి యువతకు నేను అండగా ఉంటాను. వివిధ ప్రభుత్వ విభాగాల్లో 9,093, పోలీస్ శాఖలో 6,100 ఉద్యోగాలు భర్తీ చేశాం. వర్క్ ఫ్రమ్ హోమ్ కింద ఇప్పటికే 5,500 మందికి ఉపాధి కలుగుతోంది. ఈ 15 నెలల్లో 4,71,574 మందికి ఉద్యోగాలు దక్కేలా చేశాం అని ముఖ్యమంత్రి తెలిపారు.

**2029 నాటికి రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ ఇల్లు** 2029 నాటికల్లా రాష్ట్రంలో ప్రతీ ఒక్కరికీ ఇల్లు కట్టించే బాధ్యత తనదని ముఖ్యమంత్రి అన్నారు. ఇప్పటికే 3 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేశామని, వచ్చే ఏడాది జూన్ కల్లా మరో 6 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. 'రాష్ట్రంలో అందరి ఆకలి తీర్చేలా 204 అన్న క్యాంటీన్లు పనిచేస్తున్నాయి. యూనివర్సల్ హెల్త్ పాలసీ త్వరలో తీసుకువస్తున్నాం. అందరికీ రూ.2.5 లక్షలు మేర ఆరోగ్య బీమా అందిస్తాం. దీంతో రాష్ట్రంలోని 1.63 కుటుంబాలకు ఆరోగ్య భద్రత లభిస్తుంది. పేదలకు రూ.25 లక్షల వరకూ ఉచితంగానే వైద్యం అందిస్తాం. జీఎస్టీ సంస్కరణల వల్ల పేద, మధ్య తరగతి వర్గాలకు ఉపయోగపడేలా ధరలు తగ్గి కొనుగోలు శక్తి పెరిగింది.




# విజయదశమి... కేవలం ఒక పండుగ కాదు



విజయదశమి... కేవలం ఒక పండుగ కాదు, అన్యాయంపై ధర్మం, చీకటిపై వెలుగు, చెడుపై మంచి సాధించిన మహోజ్వల విజయాన్ని గుర్తుచేసే మహా పర్వం. శరద ృతువులో వచ్చే ఈ పండుగను మనం 'దసరా' అని పిలుచుకుంటాం. దీని వెనుక రెండు ప్రధానమైన, పవిత్రమైన కథలు ఉన్నాయి. ఈ పండుగ పది రోజుల పాటు కొనసాగుతుంది %--% ఇందులో మొదటి తొమ్మిది రోజులు శరన్నవరాత్రులుగా దుర్గాదేవిని పూజించడం, పదవ రోజు విజయదశమిగా పండుగను ముగించడం ఆనవాయితీ.

**మొదటి కథ:** దుర్గా దేవి మహిషాసుర మర్దని దసరా పండుగ రావడానికి గల ముఖ్య కారణం దుర్గా దేవికి సంబంధించినది. ఈ పండుగలో తొమ్మిది రోజుల పాటు శక్తి స్వరూపిణి అయిన జగన్మాతను కొలుస్తాం.

**కథా నేపథ్యం:** పూర్వకాలంలో మహిషాసురుడు అనే శక్తివంతమైన రాక్షసుడు ఉండేవాడు. అతను బ్రహ్మదేవుని నుండి 'ఏ మగవాడి చేతిలోనూ మరణం ఉండకూడదు' అనే వరాన్ని పొందాడు. ఆ వర గర్వంతో మహిషాసురుడు లోకాలను పీడించడం, దేవతలను ఓడించి స్వర్గం నుండి తరిమివేయడం చేశాడు. రాక్షసుడి అకృత్యాలకు అడ్డుకట్ట వేయలేక, దేవతలంతా త్రిమూర్తులైన బ్రహ్మ, విష?, మహేశ్వరుల వద్దకు మొర పెట్టుకున్నారు. అప్పుడు త్రిమూర్తులు, ఇతర దేవతలు తమతమ శక్తులన్నింటినీ ఒకే చోట కేంద్రీకరించారు. ఆ మహా తేజస్సు నుండి ఉదవించిన అదుతే శక్తి స్వరూపమే దుర్గా దేవి. దేవతలందరూ తమ ఆయుధాలను, శక్తులను అమ్మవారికి సమర్పించారు. శివుడు శూలం, విష?వు చక్రం, ఇంద్రుడు వజ్రాయుధం... ఇలా ప్రతి ఒక్కరూ ఆయుధాలను ఇవ్వగా, ఆమె పది చేతులతో భయంకరమైన మహిషాసుర మర్దని రూపంలో సింహాన్ని అధిరోహించి రాక్షసుడితో యుద్ధానికి దిగింది. మహిషాసురుడు తన మాయాశక్తితో ఎన్నో రూపాలు మారుస్తూ, దేవిని ఓడించాలని ప్రయత్నించాడు. తొమ్మిది రాత్రులు (నవరాత్రులు) భీకరంగా యుద్ధం జరిగింది. చివరికి పదవ రోజున, విజయదశమి రోజున, దుర్గా దేవి రాక్షసుడిని అంతమొందించింది. దుర్గా దేవి ఆ విజయాన్ని సాధించిన రోజు కాబట్టి దీనిని విజయదశమి అని పిలుస్తారు. ఈ తొమ్మిది రోజులు దుర్గా దేవి వివిధ రూపాల్లో (నవదుర్గలు) పూజలందుకుంటుంది.

**రెండవ కథ:** శ్రీరాముడి విజయం (రామాయణం) దసరా పండుగను ఉత్తర భారత దేశంలో, తెలుగు రాష్ట్రాలలో కూడా, శ్రీరాముడి విజయానికి ప్రతీకగా జరుపుకుంటారు.

**కథా నేపథ్యం:**రావణాసురుడు సీతమ్మను అపహరించిన తర్వాత, శ్రీరాముడు రావణుడితో యుద్ధం చేయవలసి వచ్చింది. రావణుడితో యుద్ధానికి ముందు, శ్రీరాముడు అమ్మవారి అనుగ్రహం కోసం తొమ్మిది రోజులు శక్తి ఆరాధన (నవరాత్రి వ్రతం) చేశాడు. అమ్మవారి అనుగ్రహంతో అపారమైన శక్తిని పొందిన శ్రీరాముడు పదవ రోజున రావణుడిని సంహరించి, ఆ యుద్ధంలో విజయాన్ని సాధించాడు. అందుకే దసరా పండుగను రావణ సంహారానికి ప్రతీకగా భావిస్తారు. ఈ రోజున రావణ, మేఘనాథ, కుంభకరు?డి దిష్టిబొమ్మలను దహనం చేస్తారు.

**విజయదశమి ప్రాముఖ్యత** దసరా పండుగ కేవలం ఈ రెండు కథలకే పరిమితం కాదు, ఈ రోజుకు చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాధాన్యతలు ఎన్నో ఉన్నాయి:

**శక్తి ఆరాధన:** ఇది శక్తికి, ఉత్సాహానికి, పరాక్రమానికి ప్రతీక. మనలోని చెడు ఆలోచనలు, కోపం, అహంకారం, అసూయ వంటి రాక్షస స్వభావాలను జయించాలని ఈ పండుగ సందేశాన్నిస్తుంది.

**ఆయుధ పూజ/శమీ పూజ:** రాజులు, యోధులు ఈ రోజున తమ ఆయుధాలను శుభ్రం చేసి, పూజించేవారు. నేటి కాలంలో వ ృత్తి నిపుణులు తమ పనిముట్లు, యంత్రాలు, వాహనాలను పూజించడం ఆనవాయితీగా మారింది.

**పాండవుల అజ్ఞాతవాసం:** మహాభారతంలో పాండవులు తమ అజ్ఞాతవాసం ముగిసే రోజున, తాము దాచిన ఆయుధాలను జమ్మి చెట్టు నుండి తిరిగి తీసుకున్నారు. అందుకే విజయదశమి రోజున జమ్మి ఆకులను పంచుకోవడం, శమీ వృక్షానికి పూజ చేయడం శుభప్రదంగా భావిస్తారు.

**కొత్త ప్రారంభాలకు శుభం:** విజయానికి ప్రతీక కాబట్టి, ఈ రోజున ఏ కొత్త పనిని ప్రారంభించినా విజయం సిద్ధిస్తుందని ప్రగాఢ నమ్మకం. అక్షరాభ్యాసాలు, గ ృహ ప్రవేశాలు, వ్యాపార ప్రారంభాలు వంటి శుభకార్యాలకు ఇది అత్యంత పవిత్రమైన రోజు.

**ముగింపు:**

దసరా పండుగ కేవలం పూజలు, ఉత్సవాలు మాత్రమే కాదు, మనం జీవితంలో ఎదుర్కొనే ప్రతి సవాలులోనూ ధైర్యం అనే దుర్గా దేవిని, వివేకం అనే సరస్వతి దేవిని, సంపద అనే లక్ష్మీ దేవిని పూజించి, అంతిమంగా జీవితంలో విజయాన్ని సాధించాలనే సందేశాన్ని మనకు అందిస్తుంది. అందుకే ఈ పండుగ ప్రతి ఏటా కొత్త ఉత్తేజాన్ని, విజయకాంక్షను అందిస్తుంది.



కర్నూలు బ్యూరో
నాగేంద్ర
పల్లెవెలుగు




# ఢిల్లీ ఫేక్ బాబా గదిలో అశ్లీల చిత్రాల సీడీలు, శృంగార బొమ్మలు

**ఢిల్లీ బాబా కేసు దర్యాప్తులో సంచలన విషయాలు వెల్లడి**

**మోదీ, ఒబామా, బ్రిటన్ నేతలతో దిగినట్లు నకిలీ ఫొటోలు లభ్యం**

**లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న నకిలీ బాబా**




లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న ఢిల్లీకి చెందిన ఫేక్ బాబా అలియాస్ స్వామి చైతన్యానంద సరస్వతి కేసు దర్యాప్తులో సంచలన విషయాలు వెల్లడవుతున్నాయి. అధికారులు అతడి ఆశ్రమంలో తనిఖీలు నిర్వహించగా శ ృంగార బొమ్మతో పాటు అశ్లీల చిత్రాలకు సంబంధించిన సీడీలు లభ్యమైనట్లు సమాచారం. వీటితో పాటు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా, బ్రిటన్ నేతలతో దిగినట్లుగా ఉన్న నకిలీ ఫొటోలు లభ్యమయ్యాయి. ఢిల్లీలోని ఒక కళాశాల నిర్వహణ కమిటీలో సభ్యుడిగా ఉన్న ఢిల్లీ బాబా అక్కడి విద్యార్థుల నుండి లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు. అతనిపై పోలీసులు కేసు నమోదు చేశారు. కొన్ని రోజులు తప్పించుకుని తిరిగిన అతనిని పోలీసులు ఆగ్రాలో అరెస్టు చేశారు. అతని ఫోన్ డేటాను విశ్లేషిస్తున్నారు. మహిళా సిబ్బంది ఫొటోలు తీయడం, విద్యార్థినులతో అసభ్యంగా చాటింగ్ చేయడం, వారి కదలికలను సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షించడం వంటి చర్యలకు పాల్పడినట్లు గుర్తించారు.

# పూర్తికాలం నేనే ముఖ్యమంత్రిగా కొనసాగుతా: సిద్ధరామయ్య




ముఖ్యమంత్రిగా తమ గురువు డీకే శివకుమార్‌ను చూడాలని కుణిగల్ ఎమ్మెల్యే సహా పలువురు పార్టీ నేతలు డిమాండ్ చేయడంపై ముఖ్యమంత్రి సిద్ధరామయ్య స్పందించారు. ఐదేళ్ల పాటు తానే ముఖ్యమంత్రిగా కొనసాగుతానని ఆయన స్పష్టం చేశారు. "నేను పూర్తి కాలం ముఖ్యమంత్రిగా కొనసాగుతాను. వచ్చే ఏడాది మైసూరు దసరా ఉత్సవాల్లో పుష్పార్చన చేస్తాననే నమ్మకం కూడా ఉంది. అయితే, పార్టీ అధిషా'నం నిర?యానికి కట్టుబడి ఉంటాను" అని సిద్ధరామయ్య పేర్కొన్నారు. అంతకుముందు కుణిగల్ ఎమ్మెల్యే రంగనాథ్ మాట్లాడుతూ, గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి డీకే శివకుమార్ చేసిన కృషిని పార్టీ అధిషా'నం గుర్తించాలని కోరారు. డీకే శివకుమార్ తన రాజకీయ గురువు అని, ఆయన సామాజిక సేవతో పాటు పాలనలోనూ తనదైన ముద్ర వేశారని అన్నారు. రాష్ట్ర పాలనా పగ్గాలను డీకేఎస్‌కు అప్పగించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ కార్యకర్తలు, ఓటర్లు కూడా ఇదే కోరుకుంటున్నారని ఆయన అన్నారు. ఈ దిశగా అధిషా'నం నిర?యం తీసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com